
శతారుణ గీతాంజలి
రూ॥180/-
పేజీలు:180



నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



ప్రపంచానిక ఆఖరు ఘడియలు
రూ॥140/- పేజీలు:154



నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.



సంపుటి 28, సంచిక: 235 | మంగళవారం | 17-02-2026 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | వెల రూ. 5.00


## చారిత్రక ఘట్టం ఆవిష్కృతం

### కొత్తగూడెం మేయర్ పీఠంపై సిపిఐ

02

సోమవారం చరిత్రలో నిలిచిపోయేవిధంగా ఒక చారిత్రిక ఘట్టం ఆవిష్కృతమైంది. ఎన్నో దశాబ్దాల కమ్యూనిస్టు కార్యకర్తల కల నిజమైంది. ఎన్నికల్లో గెలుపోటములను డబ్బు, అధికారం శాసిస్తున్న ఈ రోజుల్లో కమ్యూనిస్టు పార్టీ ఒక నగర పాలక సంస్థను చేజిక్కించుకోవడం అది ఒంటరిగా పోటీచేసి అధ్యక్ష పీఠాన్ని అధిష్టించడం సామాన్య విషయం కాదు. 1981లో ఆ తర్వాత 1995లో వామపక్షాలు ఉమ్మడిగా పోటీచేసి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో ఘన విజయం సాధించాయి. విజయవాడ తొలి మేయర్‌గా సిపిఐ నేత టి.వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఆ తర్వాత నగర పాలక సంస్థలు లేదా మున్సిపాలిటీలలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా కమ్యూనిస్టులు గెలుపొందడమే తప్ప అధ్యక్ష పీఠాన్ని అధిష్టించిన సందర్భం లేదని చెప్పవచ్చు. గతంలో కొత్తగూడెంతో పాటు మరికొన్ని చోట్ల మున్సిపాలిటీలలో వైస్ చైర్మన్ స్థానాన్ని గెలుచుకున్న ఘటనలు ఉన్నాయి కానీ మున్సిపల్ చైర్మెన్లుగా, మేయర్లుగా ఎన్నిక కావడం మాత్రం నాటి విజయవాడ తర్వాత ఇప్పుడు కొత్తగూడెంలోనే సాక్షాత్కరించింది.



# కొత్తగూడెంలో నవశకం

## కార్పొరేషన్‌కు సిపిఐ సారథి

## మేయర్‌గా మూడ్ గణేష్



## డిప్యూటీ మేయర్‌గా సిరిపురపు లలితాకుమారి

వందేళ్ల కమ్యూనిస్టు పార్టీకి కొత్తగూడెం అపూర్వకానుక అందించింది. ఖమ్మంలో శత వసంతాల ముగింపు సభ దిగ్విజయం చేసిన ఉత్సాహంతో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని సిపిఐ సాధించింది. శాసనసభలో బలమైన ప్రజా గొంతుక కూనంనేని సాంబశివరావును ఎమ్మెల్యేగా గెలిపించిన నల్ల బంగారు నేల.. తెలంగాణలో తొలి సిపిఐ మేయర్‌గా గిరిజన బిడ్డ మూడ్ గణేశ్‌కు పట్టం గట్టి కొత్తగూడెం నవశకానికి నాంది పలికింది. కొత్తగూడెం కార్పొరేషన్ తొలి పాలకవర్గం కొలువుతీరింది. మేయర్‌గా మూడ్ గణేష్ (20వ డివిజన్) డిప్యూటీ మేయర్‌గా సిరిపురపు లలితకు మారి (8వ డివిజన్)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తొలుత ఆయా డివిజన్ల నుండి గెలుపొందిన వారితో కార్పొరేటర్లుగా జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావు ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎంపిక జరిగింది.

03


మున్సిపల్ తీర్పులో విపక్షాల నోళ్లు మూత 04 — 'మున్సిపల్ పోరులో కాంగ్రెస్ క్లీన్ స్వీప్'

మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం 04 — 'నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి'


# 84 పురపీఠాలు హస్తగతం

## ఐదు కార్పొరేషన్లనూ కైవసం చేసుకున్న కాంగ్రెస్

- 17మున్సిపాలిటీలు దక్కించుకున్న బిఆర్ఎస్
- ఒక స్థానానికే పరిమితమైన బిజెపి
- మూడు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు చైర్మన్లుగా ఎన్నిక
- ఉద్రిక్తతల మధ్య మున్సిపల్ మేయర్, చైర్మన్‌ల ఎన్నిక
- 11 మున్సిపాలిటీల్లో చైర్మన్ ఎన్నికలు వాయిదా

### మేయర్, చైర్మన్‌ల ఎన్నిక

| మున్సిపల్ కార్పొరేషన్‌లు | |
|---|---|
| మొత్తం | 7 |
| కాంగ్రెస్ | 5 |
| సిపిఐ | 1 |
| బిజెపి | 1 |

| మున్సిపాలిటీలు | |
|---|---|
| మొత్తం | 116 |
| కాంగ్రెస్ | 84 |
| బిఆర్ఎస్ | 17 |
| బిజెపి | 1 |
| ఇతరులు | 3 |
| వాయిదా పడినవి | 11 |

పురపాలక ఎన్నికల ఫలితాల్లో మెజార్టీ వార్డులను కైవసం చేసుకుని సత్తా చాటిన కాంగ్రెస్ చైర్‌పర్సన్, డిప్యూటీ చైర్‌పర్సన్ ఎన్నికలోనూ హవా కొనసాగించింది. 116 మున్సిపాలిటీలకు గానూ 11 పురపాలికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు వాయిదా పడగా మిగిలిన వాటిలో 84 పీఠాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎంఐఎం, ఎక్స్‌అఫీషియో ఓటు సహా స్వతంత్రుల బలంతో పట్టణాలపై కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. ప్రతిపక్ష బిఆర్ఎస్ 17 మున్సిపాలిటీలను కైవసం చేసుకుని తన ఉనికిని చాటుకుంది. ఒక స్థానంలో బిజెపి పాగా వేసింది. ఏడు కార్పొరేషన్లకుగానూ ఐదింటిని కైవసం చేసుకుంది. కొత్తగూడెం కార్పొరేషన్‌లో సిపిఐ, కరీంనగర్ కార్పొరేషన్‌లో బిజెపి అభ్యర్థులు మేయర్‌గా ప్రమాణస్వీకారం చేశారు.




ప్రజాపక్షం
Telugu National Daily
హైదరాబాద్
మంగళవారం
17-02-2026
www.prajapaksham.in

# ఎడిట్
PEOPLE'S VIEWS

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం మన వ్యవసాయానికి చావుదెబ్బ

భారత్‌తో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తాత్కాలిక వాణిజ్య ఒప్పందం చట్రం పట్ల నరేంద్రమోదీ ప్రభుత్వం సంతృప్తి ప్రకటించి, రోజూ సమర్ధన ప్రకటనలు చేస్తున్నది. అయితే ఇప్పటివరకు అమెరికా వైపు నుంచి బహిర్గతమైన నియమాలను బట్టి అది పరస్పర ప్రయోజనకారిగా లేదు; ఒక సామ్రాజ్యవాద దేశం ఒక గ్లోబల్ సౌత్ దేశంపై తన అభిప్రాయాలను విధించిన నయా వలసవాద ఒప్పందంలాగా ఉంది. రెండు విషయాలు దీన్ని స్పష్టం చేస్తున్నాయి. రష్యా నుంచి క్రూడ్ ఆయిలు కొనుగోలును నిలుపు చేయటానికి భారత్ అంగీకరించింది. దాన్ని పాటించకపోతే ఇప్పుడు తొలగించిన 25 శాతం అదనపు సుంకాన్ని మళ్లీ విధిస్తామని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. ఆయిలు విషయంలో భారత్ 'వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి' కలిగి ఉందని మన విదేశాంగ, వాణిజ్య మంత్రిత్వశాఖలు చిలకపలుకులు పలుకుతున్నాయి. అమెరికాతో వాణిజ్యాన్ని ప్రస్తుత 40 బిలియన్ డాలర్లనుంచి ఏటా 100 బిలియన్ డాలర్లకు పెంచుతామని భారత్ అంగీకరించింది. రష్యా నుంచి క్రూడ్ దిగుమతి నిలుపుచేసి, ఖరీదు ఎక్కువైనా (సుమారు 8బిలియన్ డాలర్ల అదనపు భారం) అమెరికా ఆయిలు కొనుగోలు చేయటమే దీని వెనుకనున్న మతలబు. రెండు, మన దేశం నుండి రెడీమేడ్ దుస్తుల దిగుమతిపై అమెరికా సుంకం సున్న అయినందున, ఇది మన దేశ పత్తి రైతులకు, దుస్తుల వ్యాపారులకు ఎంతో మేలు చేస్తుందని వాణిజ్యమంత్రి పీయుష్ గోయల్ బుకాయిస్తున్నారు. కాని దీనివెనుకనున్న తిరకాసు దాచిపెడుతున్నారు. అమెరికానుంచి దిగుమతి చేసుకున్న పత్తిని శుద్ధిచేసి, దారంగా తయారుచేసి, దానితో తయారుచేసి అమెరికాకు ఎగుమతి చేసే దుస్తులపైనే పన్ను మినహాయింపు ఉంటుంది. ఈ క్లాజు బంగ్లాదేశ్ – అమెరికా వాణిజ్యంలో ఉందనీ, మన ఎగుమతులపై 18–20 శాతం సుంకం ఉంటుందా అని ఒత్తిడి పెరిగినాక, బంగ్లాదేశ్ ఒప్పందంలో ఉన్న నియమమే మన ఒప్పందంలో ఉంటుందని మంత్రిగారు నీళ్లు నములుతున్నారు. మన దేశ సార్వభౌమత్వ నిర్ణయాధికారాన్ని ట్రంప్ తన చేతుల్లోకి తీసుకోవటాన్ని మోదీ ప్రభుత్వం అనుమతించిందనటానికి ఈ రెండూ మచ్చుతునకలు.

ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు ఏ భారాన్ని ఎదుర్కొన్నా దాన్ని మోసేది వ్యవసాయరంగమే గనుక అది నానాటికీ కునారిల్లుతున్నది.

అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పంద చట్రంలో వ్యవసాయోత్పత్తులు ఒక ప్రధానాంశం, మొన్నటివరకు వివాదాంశం. చివరకు మోదీ ప్రభుత్వం తెర మాటు చర్చల్లో తలవంచింది. కొన్ని సర్దుబాట్లు, మార్పులు–చేర్పులతో ట్రంప్ ప్రభుత్వం తన విధానాలను మన దేశంపై విధించింది. బియ్యం, గోధుమల వంటి ముఖ్యమైన ధాన్యాలను ఒప్పందం వెలుపల ఉంచి రైతులకు మేలు చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం, అనేక ముఖ్యమైన విభాగాలు దారుణమైన పోటీకి గురికానున్నాయనే అంశాన్ని దాచిపెడుతున్నది. ఉదాహరణకు యాపిల్, పత్తి, చెట్టు బెరడు గింజకాయలు, తాజా–ప్రాసెస్ చేసిన పండ్లు, సోయాబీన్ ఆయిలు, వైన్, స్పిరిట్‌లు. అంతేగాక పశువుల దాణాగా ఉపయోగించే డిడిజిలు, ఎర్రజొన్నలు మార్కెట్ పూర్తిగా అమెరికా కంపెనీలకు తెరువబడింది. దీనివల్ల మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, జమ్మూ–కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

ఇక్కడ ఒక వాస్తవం విస్మరించరాదు. అమెరికా వ్యవసాయం ఒడిదొడుకులను తట్టుకునే విధంగా ద్రవ్య, వ్యవస్థాగత పర్యావరణంలో పనిచేస్తుంది. ఫెడరల్ ప్రభుత్వం సాలీనా 42 బిలియన్ డాలర్లకుపైగా సబ్సిడీ ఇస్తుంది. పంటల బీమా సబ్సిడీలు, అత్యవసర ఉపశమనం అదనం. వ్యవసాయ క్షేత్రాలు 20లక్షల లోపు ఉంటాయి.

దానివల్ల ఒక్కో క్షేత్రానికి ప్రభుత్వ తోడ్పాటు 20 వేల డాలర్లకుపైగా ఉంటుంది. భారతదేశంలో వ్యవసాయ సబ్సిడీలు సుమారు 80బిలియన్ డాలర్లు. అయితే రైతులు 12కోట్లకు పైగా. అందువల్ల సగటున సహాయం చాలా తక్కువ. భారీ సబ్సిడీతో అమెరికా వ్యవసాయోత్పత్తులకు ద్వారాలు బార్లా తెరిస్తే మన రైతాంగం మరింత దుస్థితిలోకి నెట్టబడుతుంది.

మధ్యప్రదేశ్, మహారాష్ట్రల్లో దేశ సోయాచిక్కుడు ఉత్పత్తిలో 70 శాతం పండిస్తారు. కోటి ఎకరాలు పైగా సాగు చేస్తారు. కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వాణిజ్య పంటగా మక్కలు, పత్తి పండిస్తారు. అమెరికా ఒప్పందం ప్రకటన రాగానే సోయాబీన్ ధర 8–11శాతం, మక్కల ధర 5 శాతం తగ్గింది. తీరా అమెరికా సరుకు దిగుమతి అయితే ధర ఇంకెంత పడిపోతుందో. కనీస మద్దతు ధరకే గ్యారంటీ ఇవ్వని ప్రభుత్వం రైతుల్ని ఆదుకో గలుగుతుందా? పండ్ల పరిస్థితీ అంతే. పత్తి రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. 2025–26 లో దేశం లో పత్తి ఉత్పత్తి అంచనా 29.22 మిలియన్ బేళ్లు. 2024–25లో అమెరికా ఉత్పత్తి 14.41 మిలియన్ బేళ్లు. మన రైతులు ఎట్టి రక్షణలు లేకుండా అంతర్జాతీయ పోటీలో దిగితే ధరలు తీవ్రంగా నష్టపోతారు, ఆత్మహత్యలు పెరుగుతాయి. దీనికి వ్యతిరేకంగా రైతు సంఘాలు ఆందోళనకు సన్నద్ధమవుతున్నాయి. మోదీ ప్రభుత్వానికి ముఖ్యంగా వ్యవసాయరంగం నుంచి తీవ్ర ప్రతిఘటన అనివార్యం.



### అవకతవకలు జరిగాయి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయి. ఎస్‌పి ఎన్నికల కమిషన్ నుండి సమయం కోరుతుంది. ఏ నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలి. ఎవరైనా తప్పు చేసినట్లు తేలితే చర్యలు తీసుకోవాలి.పోల్ ప్యానెల్ ఇప్పటివరకు ఎందుకు చర్య తీసుకోలేదు. కమిషన్‌ను కలిసిన తర్వాత అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని తమ పార్టీ లేవనెత్తుతుంది. ఫారమ్ 7 ద్వారా పేర్లను తొలగించే ప్రక్రియను బూత్ స్థాయి అధికారి (బిఎల్‌ఒ) మాత్రమే ప్రారంభించాలి, మరే ఇతర రకంగా ప్రారంభించకూడదు. పార్టీ మద్దతుదారుల పేర్లను మోసపూరిత మార్గాల ద్వారా తొలగిస్తున్నారు. ఎన్నికల కమిషన్ వారికి చాలా తక్కువ సమాచారాన్ని అందించింది.

- సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్



## బ్రూనో బలిదానం...

మధ్యయుగంలో అనేకమంది శాస్త్రవేత్తలు మత గ్రంధాలలో ఉన్న విషయాలని పరిశీలించి అవి వాస్తవ విరుద్ధంగా ఉన్నాయని నిర్ధారించుకొని ఖగోళ రహస్యాలని కనిపెట్టారు. వారిలో గెలిలియో, కోపర్నికస్, బ్రూనో వంటి వారు ముఖ్యులు.

టోలమి ప్రతిపాదించిన భూకేంద్ర సిద్ధాంతాన్ని మత గ్రంధాలు సమర్ధించగా, కోపర్నికస్ సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. విశ్వానికి సూర్యుడే కేంద్రమని, సూర్యుడి చుట్టూ గ్రహాలు తిరుగుతాయని ఆయన తెలిపారు. అప్పటివరకు భూమి బల్లపరుపుగా ఉందని నమ్మేవారు. కానీ భూమి గుండ్రంగా ఉందని ఋజువైనది. సూర్యుడు కూడా నక్షత్రమని రుజువు చేశారు. దీని చుట్టూ గ్రహాలు తిరుగుతాయని నిరూపించారు. సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని బ్రూనో సమర్ధించాడు. ఆయన గొప్ప ఖగోళశాస్త్రవేత్త. 1548లో ఇటలీలో జన్మించిన గ్యియర్డెనో బ్రూనో కోపర్నికస్ సిద్ధాంతానికి ఆకర్షితుడైనాడు. 1572లో మతగురువుగా నియమింపబడినప్పటికీ, సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని ప్రచారం చేయడం మొదలు పెట్టాడు. దీనిపై మరింత పరిశీలనలను, పరిశోధనలను చేసి మరిన్ని అదనపు అంశాలను చేర్చి అనంత విశ్వ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. బ్రూనో ప్రతిపాదనలు మత విశ్వాసాలకు విరుద్ధంగా వున్నాయని అక్కడి మత పెద్దలు బ్రూనో పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై పలు ఆరోపణలు చేసి క్షమాపణ చెప్పాలని కోరారు. అందుకు బ్రూనో ఒప్పుకోలేదు.

చివరకు 1593లో బ్రూనోను గాలి, వెలుతురు చొరబడని ఒక కారా గృహంలో బంధించి ఎన్నో హింసలకు గురిచేశారు. ఈ కారాగారంలో బ్రూనో సుమారు ఏడు సంవత్సరాలకుపైగా నరకయాతన అనుభవించాడు. ప్రతిరోజూ మత గురువుల నుంచి బ్రూనోకు వర్తమానం వచ్చేది. దాని సారాంశం బ్రూనో తన ప్రతిపాదనలు తప్పని ఒప్పుకోవడం, సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని ఖండించడం, తాను ప్రచారం చేసిన అంశాలు తప్పని బహిరంగంగా ఒప్పుకోవడం. అయితే ప్రతి రోజూ బ్రూనో ఈ ప్రతిపాదనలు తిరస్కరించేవాడు. చివరకు బ్రూనోను మత పెద్దలు దారుణంగా చంపారు. ఫిబ్రవరి 17న ఆయన వర్ధంతిని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా సత్యాన్వేషణ దినోత్సవాన్ని సైన్స్ ప్రేమికులు జరుపుకుంటారు.

బ్రూనో మరణానంతరం ప్రపంచవ్యాప్తంగా విద్యావేత్తల ఆలోచనలలో పలు మార్పులు వచ్చాయి. భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు విలువ పెరిగింది. కొన్ని సవరణలతో సూర్య కేంద్ర సిద్ధాంతం ఆమోదించబడింది. సూర్యుడు సౌర కుటుంబానికి కేంద్రం అని తర్వాత నిర్ధారించారు.కాలక్రమంలో పరిశీలనల వల్ల, పరిశోధనల వల్ల ఆ నమ్మకాల, విశ్వాసాల డొల్లతనం బయటపడవచ్చు. రుజువైన విషయాన్ని మతం పేరుతో, సంప్రదాయం పేరుతో వ్యతిరేకించేశక్తులు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ ఉంటాయి. అదే విధంగా సైన్స్ ప్రేమికులపై ఏదో ఒక రూపంలో దాడులు జరుగుతూనే ఉంటాయి. వీరిని ఎదుర్కొని ఋజువైన విషయాన్ని ముందుకు తీసుకెళ్లినప్పుడే సమాజం అభివృద్ధివైపు ప్రయాణిస్తుంది. లేదంటే బ్రూనో,గెలిలీయో వంటి మహనీయులు చేసిన త్యాగాలు వృధాగా మిగిలిపోయే అవకాశం ఉంది.

*(ఫిబ్రవరి 17–బ్రూనో వర్ధంతి)*

ఎం.రాం ప్రదీప్, 9492712836

## బంగ్లాదేశ్ నూతన సారథి ముంగిట సవాళ్ళు

**టి.ఎన్.అశోక్**

గత గురువారం జరిగిన ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ నిర్ణయాత్మక విజయం సాధించిన నేపథ్యంలో పదిహేడు సంవత్సరాల లండన్ ప్రవాసం నుంచి వచ్చిన తారిఖ్ రెహమాన్ మంగళవారం బంగ్లాదేశ్ తదుపరి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఇది దాదాపు రెండు దశాబ్దాల రాజకీయ గందరగోళాన్ని ముగించింది. అలాగే ప్రపంచంలోని అత్యంత వ్యూహాత్మకంగా పోటీ పడుతున్న ప్రాంతాలలో ఒకదానిలో సంక్లిష్టమైన దౌత్య సమతుల్య చర్యకు వేదికను ఏర్పాటు చేసిన ఒక కీలకమైన క్షణం.

1981లో హత్యకు గురైన బిఎన్‌పి వ్యవస్థాపకుడు, బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహమాన్, ఇటీవల మరణించిన మాజీ ప్రధాన మంత్రి ఖలీదా జియాలకు పెద్ద కుమారుడైన 60 ఏళ్ల రెహమాన్‌కు తాజా ఎన్నికల ఫలితం అధికారాన్ని అందించింది.

కానీ, ఇది ఆయనకు కొద్దిమంది మాత్రమే అసూయపడే విధంగా ఆయనకు వారసత్వాన్ని అందించింది. దీంతో పాటుగా ద్రవ్యోల్బణంతో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థ, నిరర్థక రుణాలతో నిండిన బ్యాంకింగ్ రంగం, ప్రపంచవ్యాప్తంగా ఘోరమైన అవినీతి దేశాలలో స్థానం, న్యూఢిల్లీ, బీజింగ్, వాషింగ్టన్ మధ్య విస్తరించి ఉన్న కఠినమైన భౌగోళిక రాజకీయ మార్గాన్ని కూడా అందించింది.

### రెహమాన్ ఎదుట ముఖ్య సవాళ్ళు

ఆర్థిక పునరుద్ధరణ, సంస్థాగత సంస్కరణలను అందించేటప్పుడు బంగ్లాదేశ్ యువత విప్లవాత్మక ఉత్సాహాన్ని, తన పార్టీని నిర్వచించే ఆచరణాత్మక సంప్రదాయవాదంతో సమన్వయం చేయడం రెహమాన్ సవాలు. బంగ్లాదేశ్ తో భారత్ సంబంధాల కంటే బహుశా ఏ సంబంధం కూడా క్లిష్టమైనది లేదా మరింత కష్టతరమైనది కాకపోవచ్చు. హసీనా బహిష్కరణ తర్వాత ఆమెకు ఆశ్రయం కల్పించాలని న్యూఢిల్లీ తీసుకున్న నిర్ణయం, మానవాళిపై నేరాలకు 2024 నవంబర్ లో మరణశిక్ష విధించినప్పటికీ ఆమెను అప్పగించడాన్ని పరిగణనలోకి తీసుకోవడానికి నిరాకరించడం ద్వైపాక్షిక సంబంధాలను విషపూరితం చేసింది.

దశాబ్దాలుగా, ఇస్లామిక్ తీవ్రవాదాన్ని ఎదుర్కోవడానికి, ఉగ్రవాద నిరోధక సహకారాన్ని సులభతరం చేయడానికి , చైనా ప్రభావాన్ని నిరోధించడానికి హసీనా అవామీ లీగ్‌ను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా భారతదేశం భావించింది. దీనికి విరుద్ధంగా, బిఎన్‌పి చారిత్రాత్మకంగా పాకిస్తాన్, మధ్యప్రాచ్య దేశాల వైపు మొగ్గు చూపింది. రెహమాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ భౌగోళిక రాజకీయ వైఖరి గురించి భారత ఆందోళనలను లేవనెత్తింది. రెహమాన్‌ను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెంటనే అభినందించారు. 'భారతదేశం ప్రజాస్వామ్య, సమగ్ర బంగ్లాదేశ్‌కు మద్దతుగా నిలుస్తూనే ఉంటుంది' అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ ప్రకటన దౌత్యపరమైన అవసరాన్ని, అంతర్లీన ఆందోళనను ప్రతిబింబిస్తుంది. రెహమాన్ ప్రభుత్వం ఇప్పటికే బంగ్లాదేశ్ అగ్ర వాణిజ్య భాగస్వామి చైనాతో లేదా పాకిస్తాన్‌తో సన్నిహిత సంబంధాలను కొనసాగించవచ్చని న్యూఢిల్లీ భయపడుతోంది. ఈ రెండూ బంగాళాఖాతం వెంబడి భారత వ్యూహాత్మక ప్రయోజనాలను దెబ్బతీస్తాయి.

బంగ్లాదేశ్ ఇటీవల భారత వాణిజ్యం నుండి చైనా, పాకిస్తాన్,టర్కీలతో పొత్తు వైపు మొగ్గు చూపడం రెహమాన్ ఎన్నికకు ముందు వ్యూహాత్మక మార్పును సూచిస్తుంది. ఆయన నేతృత్వంలో ఇది వేగవంతం కావచ్చు. హసీనా అంశం ప్రతిదీ క్లిష్టతరం చేస్తుంది. ఆమెను అప్పగింత, విచారణ కోసం రెహమాన్ దేశీయ ఒత్తిడిని ఎదుర్కొంటారు. కానీ బంగ్లాదేశ్‌కు ప్రాంతీయ సహకారం అత్యంత అవసరమైన తరుణంలో భారతదేశాన్ని ఎక్కువగా ఒత్తిడి చేయడం ద్వారా వ్యతిరేకత తెచ్చుకునే ప్రమాదం ఉంది. ఈ సమతుల్య చర్య ప్రకారం, రెహమాన్ న్యూఢిల్లీని రెచ్చగొట్టకుండా స్వేచ్ఛను ప్రదర్శించాలి. దౌత్యపరమైన చీలికను సృష్టించకుండా న్యాయం చేయాలి.

భారతదేశం దాటి దక్షిణాసియాలో ప్రభావం కోసం చైనా, యునైటెడ్ స్టేట్స్ మధ్య విస్తృత పోటీ తలెత్తుతోంది. చైనా బెల్ట్ అండ్ రోడ్ విస్తరణను ఎదుర్కోవడంలో బంగ్లాదేశ్‌ను సంభావ్య భాగస్వామిగా చూస్తూ వాషింగ్టన్ తన ప్రాంతీయ వ్యూహాన్ని పునః పరిశీలిస్తోంది. బైడెన్ పరిపాలన ప్రజాస్వామ్య పరివర్తనకు మద్దతు ఇచ్చింది. స్థిరత్వాన్ని కొనసా



గిస్తూ రెహమాన్ సంస్థాగత సంస్కరణలను అందించగలదా అని అమెరికా ఇప్పుడు నిశితంగా పరిశీలిస్తుంది.

బంగ్లాదేశ్‌లో చైనా ఆర్థిక అడుగుజాడలు గణనీయంగాపెరుగుతున్నాయి. వాణిజ్యానికి మించి, బీజింగ్ మౌలిక సదుపాయాలు, ఇందన, టెలికమ్యూనికేషన్లలో భారీగా పెట్టుబడులు పెట్టింది. రెహమాన్ ప్రభుత్వానికి అభివృద్ధి కోసం చైనా మూలధనం అవసరం అవుతుంది కానీ బీజింగ్ వ్యూహాత్మక ఆకాంక్షల పట్ల అప్రమత్తంగా ఉన్న వాషింగ్టన్ లేదా ప్రాంతీయ భాగస్వాములను దూరం చేసుకోలేవు.

యూరోపియన్ యూనియన్, యునైటెడ్ కింగ్‌డం, ఫ్రాన్స్ బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమకు ముఖ్యమైన వాణిజ్య భాగస్వాములు, ఇది అత్యధిక ఎగుమతులకు కారణమవుతుంది. కార్మిక హక్కులు, ప్రజాస్వామ్య పాలన,మానవ హక్కులపై రెహమాన్‌పై ఒత్తిడి తెస్తాయి. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అవినీతి అవగాహన సూచికలో 180 దేశాలలో బంగ్లాదేశ్ 151వ ర్యాంకింగ్ పాలన సవాళ్లను నొక్కి చెబుతుంది.

మధ్యప్రాచ్యం, విస్తృత ముస్లిం ప్రపంచం అవకాశం, సంక్లిష్టత రెండింటినీ సూచిస్తాయి. రెహమాన్ పార్టీ తనను తాను కేంద్రంగా ఉంచుకుంటూ ఇస్లామిక్ విలువలను సమర్థిస్తుంది.ఇది లౌకిక జాతీయవాదం చారిత్రాత్మకంగా ఆధిపత్యం చెలాయించిన ప్రాంతంలో సున్నితమైన సమతుల్య చర్య. గల్ఫ్ దేశాలు బంగ్లాదేశ్ కార్మికులకు సంభావ్య పెట్టుబడి, ఉపాధిని అందిస్తాయి. కానీ అధికార పాలనలతో సంబంధాలు మరింతగా పెరగడం రెహమాన్ ప్రజాస్వామ్య మూలాలను దెబ్బతీస్తుంది.

అంతిమంగా, రెహమాన్ రాజకీయ మనుగడ ఆర్థిక పనితీరు కంటే దౌత్యపరమైన యుక్తిపై తక్కువగా ఆధారపడి ఉండవచ్చు. 'బంగ్లాదేశ్ ప్రభుత్వాలు తమ చట్టబద్ధత కోసం ఆర్థిక అభివృద్ధి పనితీరుపై నిజంగా ఆధారపడి ఉంటాయి' అని హొస్సేన్ అభిప్రాయపడ్డారు. 'ఈ కొత్త ప్రభుత్వానికి పేదలకు సహాయం చేయడానికి, ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి చాలా తక్కువ ఆర్థిక స్థలం ఉంటుంది.'

రెండు దశాబ్దాలుగా పెరిగిన జిడిపి వృద్ధి, కొవిడ్ మహమ్మారి తర్వాత మందగించింది. దేశం తన ఇందనాన్ని అంతా దిగుమతి చేసుకుంటుంది, ఇది ప్రపంచ వస్తువుల కుదుపులకు గురవుతుంది. బ్యాంకింగ్ రంగం, నిరర్థక రుణాలు ఆర్థిక స్థిరత్వాన్ని హెచ్చరిస్తుంటాయి. హసీనాను ఆర్థికంగా విడిచిపెట్టినట్లు భావించిన ఓటర్లకు స్పష్టమైన మెరుగుదలలను అందిస్తూనే, రెహమాన్ 5.5 బిలియన్ల డాలర్ల ఐఎంఎఫ్ రుణ కార్యక్రమాన్ని ముందుకుసాగించాలి.

ఆసియా ఫ్రాంటియర్ క్యాపిటల్ ఫండ్ మేనేజర్ రుచిర్ దేశాయ్, బిఎన్‌పి విజయం పెట్టుబడిదారుల మనోభావాలకు సానుకూలంగా ఉందని అభివర్ణించారు. ఓటింగ్‌కు కొన్ని వారాల ముందు బంగ్లాదేశ్ స్టాక్‌లు ర్యాలీ చేశాయని పేర్కొన్నారు. 'ఈ మెజారిటీ విజయం ఆర్థిక వ్యవస్థ, స్టాక్ మార్కెట్‌ను పునరుద్ధరించడానికి బలమైన ఉత్ప్రేరకంగా అవసరం' అని ఆయన అన్నారు, మరిన్ని లాభాలను అంచనా వేశారు. కానీ పెట్టుబడిదారుల ఆశావాదం రెహమాన్‌కు కష్టతరమైన సంస్కరణలను అమలు చేయవలసి ఉంటుంది: అవినీతిని ఎదుర్కోవడం, సంస్థాగత స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరించడం, పౌర సేవను వృత్తిపరంగా మార్చడం మరియు ప్రతిపక్ష స్వరాలకు స్థలాన్ని సృష్టించడం నిషేధించబడిన అవామీ లీగ్ యొక్క సంస్కరించబడిన అంశాలు సహా.

బంగ్లాదేశ్ ప్రజాస్వామ్య పునరుద్ధరణకు అతిపెద్ద ముప్పు 'ప్రతీకార రాజకీయాలు' అని పిలిచే చక్రం కావచ్చు అని చాథమ్ హౌస్‌లో సీనియర్ రీసెర్చ్ ఫెలో అయిన చిటిగ్జ్ బాజ్‌పేయి అన్నారు. హసీనా పాలనలో బిఎన్‌పి, జమాత్ సభ్యులు హింస, జైలు శిక్ష తీవ్రంగా ఎదుర్కొన్నారు. ఇప్పుడు, అవామీ లీగ్ మద్దతుదారులు తమను తాము మార్చుకొని, అణగదొక్కబడ్డారని భావిస్తున్నారు.

రెహమాన్ బంగ్లాదేశ్ తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విప్లవం ద్వారా రూపాంతరం చెందిన, కానీ దశాబ్దాల నిరంకుశ పాలనతో మచ్చలు ఉన్న దేశాన్ని ఆయన వారసత్వంగా పొందుతాడు. ఆయన అధికారంలోకి తెచ్చిన ఎన్నికలు పోటీతత్వంగా, సాపేక్షంగా శాంతియుతంగా ఉన్నాయి. దానికదే విజయం. కానీ పోటీ ప్రాంతంలో విచ్ఛిన్నమైన సమాజాన్ని పరిపాలించే కృషి ఇప్పుడే ప్రారంభమైంది. రెహమాన్ ఎదుట దౌత్యపరమైన సవాళ్లు బలీయమైనవి. తనకు ముందున్న నాయకురాలికి ఆశ్రయమిస్తున్న బాధిత భారతదేశంతో సంబంధాలను నిర్వహించడం, అమెరికన్ వ్యూహాత్మక ఆందోళనలకు వ్యతిరేకంగా చైనా ఆర్థిక ఆచరణాత్మకతను సమతుల్యం చేయడం, గొప్ప శక్తి పోటీని ముందుకు తీసుకెళ్తూ ముస్లిం ప్రపంచంతో సంబంధాలను కొనసాగించడం, పెళుసైన సంస్థలను అస్థిరపరచకుండా సంస్కరణలను అందించడం. ఆయన దేశీయ అవసరాలు అత్యవసరం. ఆర్థిక వృద్ధిని పునరుద్ధరించడం, అవినీతిని ఎదుర్కోవడం, ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడం, పోరాడుతున్న వర్గాలను సమన్వయం చేయడం, విప్లవాన్ని ప్రేరేపించిన నిరంకుశత్వంలోకి తిరిగి జారిపోకుండా బంగ్లాదేశ్ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టగలదని నిరూపించడం.

హసీనాను పడగొట్టిన విద్యార్థులు పాలన మార్పు కంటే మందిత ఎక్కువ డిమాండ్ చేశారు. వారు పరివర్తనను డిమాండ్ చేశారు. 17 సంవత్సరాలు ప్రవాసంలో గడిపిన, తన సొంత నిరంకుశ చరిత్ర కలిగిన, లోతుగా విభజింపబడిన దేశంలో విచ్ఛిన్నమైన సంకీర్ణానికి నాయకత్వం వహించే వ్యక్తి తారిఖ్ రెహమాన్ బంగ్లాదేశ్ ,విస్తృత ప్రాంతం ఎదుర్కొంటున్న ప్రధాన ప్రశ్నను పరిష్కరిస్తారా? అని ప్రశ్న మిగిలిపోయింది.

దీనికి సమాధానం కేవలం బంగ్లాదేశ్ భవిష్యత్తును మాత్రమే కాకుండా, దక్షిణాసియా అంతటా ఒక తరం పాటు ప్రజాస్వామ్య పాలన కోసం అవకాశాలను కూడా రూపొందిస్తుంది. *(ఐపిఎ సర్వీస్)*

## ఆవిష్కృతమైన చారిత్రక ఘట్టం
# కొత్తగూడెం మేయర్ పీఠంపై సిపిఐ

సోమవారం చరిత్రలో నిలిచిపోయేవిధంగా ఒక చారిత్రిక ఘట్టం ఆవిష్కృతమైంది. ఎన్నో దశాబ్దాల కమ్యూనిస్టు కార్యకర్తల కల నిజమైంది. నెరవేరింది. ఎన్నికల్లో గెలుపోటములను డబ్బు, అధికారం శాసిస్తున్న ఈ రోజుల్లో కమ్యూనిస్టు పార్టీ ఒక నగర పాలక సంస్థను చేజిక్కించుకోవడం అది ఒంటరిగా పోటీచేసి అధ్యక్ష పీఠాన్ని అధిష్టించడం సామాన్య విషయం కాదు. 1981లో ఆ తర్వాత 1995లో వామపక్షాలు ఉమ్మడిగా పోటీచేసి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో ఘన విజయం సాధించాయి. విజయవాడ తొలి మేయర్‌గా సిపిఐ నేత టి. వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఆ తర్వాత నగర పాలక సంస్థలు లేదా మున్సిపాలిటీలలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా కమ్యూనిస్టులు గెలుపొందడమే తప్ప అధ్యక్ష పీఠాన్ని అధిష్టించిన సందర్భం లేదని చెప్పవచ్చు. గతంలో కొత్తగూడెంతో పాటు మరికొన్ని చోట్ల మున్సిపాలిటీలలో వైస్ ఛైర్మన్ స్థానాన్ని గెలుచుకున్న ఘటనలు ఉన్నాయి కానీ మున్సిపల్ చైర్మెన్లుగా, మేయర్లుగా ఎన్నిక కావడం మాత్రం నాటి విజయవాడ తర్వాత ఇప్పుడు కొత్తగూడెంలోనే సాక్ష్యాత్కరించింది. కొత్తగూడెం గతంలో మున్సిపాలిటీగా ఉండేది.

కూనంనేని సాంబశివరావు (సిపిఐ రాష్ట్ర కార్యదర్శి) కొత్తగూడెం నుంచి శాసన సభ్యునిగా ఎన్నికైన తర్వాత అనేక దశాబ్దాలుగా వివిధ కారణాలతో ఎన్నికలు నిర్వహించని పాల్వంచ మున్సిపాలిటీ కి ఎన్నికలు జరపాలంటే కార్పోరేషన్ ఏర్పాటు ఒక్కటే ప్రత్యామ్నాయమని భావించి కార్పోరేషన్ ఏర్పాటు దిశగా చకచకా పావులు కదిపారు. పాల్వంచ, కొత్తగూడెంతో పాటు సుజాతనగర్‌లోని కొన్ని ప్రాంతాలను కలుపుతూ స్థానికులను ఒప్పించి మెప్పించి ఏజెన్సీ చట్టాలు అడ్డు తొలగించుకుంటూ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయడంలో ఆయన సఫలీకృతమయ్యారు. కార్పొరేషన్ ఏర్పాటైన తర్వాత ఎన్నికల నిర్వహణ అనివార్యమైంది. కమ్యూనిస్టు పార్టీకి కొత్తగూడెం ప్రాంతంలో ఆది నుంచి పట్టుంది. పాలకులుగా ఎవరున్నా బలమైన ప్రతిపక్షం గా కొత్తగూడెం మున్సిపాలిటీలో సిపిఐ తన పాత్రను పోషించింది. దివంగత సిపిఐ నాయకులు బరిగల సొయిలు, ప్రస్తుత సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషాలు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మెన్లుగా పనిచేశారు. క్షేత్ర స్థాయిలో బలమైన పునాదులు ఉన్న కొత్తగూడెంతో పాటు కూనంనేని సాంబశివరావు శాసన సభ్యునిగా ఎన్నికైన తర్వాత పాల్వంచలో పార్టీ త్వరితగతిన విస్తృతమైంది. గతేడాది చివరిలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పాల్వంచ మండలంలో ఎవరూ ఊహించని రీతిలో గ్రామ పంచాయతీలను సిపిఐ గెలుపొందింది. పాల్వంచ పట్టణం ఒక విలక్షణమైంది. పారిశ్రామిక పట్టణంతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు జీవించే ఇక్కడ పార్టీని బలోపేతం చేయడం అంత తేలిక కాదు. కొంత క్లాసు కొంత మాసు



కలగలిసి ఈ ప్రాంతంలో సిపిఐ కొత్తగూడెం జిల్లా సమితి శాసన సభ్యునిగా కూనంనేని ప్రత్యేక దృష్టిసారించి బలమైన పార్టీగా తీర్చిదిద్దారు. సుజాతనగర్‌లో ఆది నుంచి కమ్యూనిస్టు పార్టీకి పట్టుంది. ఈ నేపథ్యంలో కార్పోరేషన్ ఎన్నికలు రావడంతో సహజంగానే సిపిఐ బలమైన రాజకీయ పార్టీగా బరిలోకి దిగింది. మిత్రపక్షమైన కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరిపినప్పటికీ ఉమ్మడి పోటీపై కొన్ని సమస్యలు తలెత్తాయి. ఈ పరిస్థితుల్లో సిపిఐ ఎక్కడ మిత్ర బేధానికి తావివ్వకుండా భారత రాష్ట్ర సమితి మిత్రుత్వానికి చేయిచాపి కలిసి పోటీ చేద్దామని పలుమార్లు ఆహ్వానించి న కలిస్తే మిత్రపక్షమైన కాంగ్రెస్‌తో లేదంటే ఒంటరిగానే బరిలోకి అని సిపిఐ తేల్చి చెప్పింది. చెప్పినవిధంగానే తెలుగుదేశంతో కలిసి కార్పోరేషన్ ఎన్నికల బరిలోకి దిగింది. అధికార పక్షంగా పోటీలో ఉన్న కాంగ్రెస్‌తోనూ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్‌ను తట్టుకుని 22 స్థానాల్లో విజయం సాధించడంతో పాటు మరో స్థానంలో స్వతంత్ర అభ్యర్థిని గెలిపించుకున్నది. రాష్ట్రంలో, దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో లౌకిక శక్తుల ఐక్యత రాజ్యాంగ పరిరక్షణతో పాటు మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన నేపథ్యంలో కాంగ్రెస్‌తో పనిచేయాల్సి ఉన్నందున సిపిఐ కార్పోరేషన్ మేయర్ ఎన్నిక విషయంలో తిరిగి కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తోనూ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ తోనూ, సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటి నర్సింహా, ఇటు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతోనూ చర్చలు జరిపారు. ఇరు పక్షాలు చర్చల అనంతరం ఏకాభిప్రాయానికి వచ్చారు. కాంగ్రెస్ 22 స్థానాల్లో గెలువగా సిపిఐ కూడా 22 స్థానాల్లో గెలుపొందింది. చెరి రెండున్నర ఏళ్లు మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను స్వీకరించేవిధం గా ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం నేపథ్యంలో సోమవారం జరిగిన మేయర్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి రఘురాంరెడ్డితో పాటు ఆ పార్టీకి చెందిన 22 మంది కార్పొరేటర్లు, శాసనసభ్యులు కూనంనేనితో పాటు సిపిఐ నుంచి గెలుపొంది న 22 మంది సభ్యులు మేయర్ ఎన్నికలో పాల్గొన్నారు. 20వ వార్డు నుంచి సిపిఐ కార్పోరేటర్‌గా గెలుపొందిన మూడ్ గణేష్‌ను మేయర్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన సిరిపురపు లలితకుమారిని డిప్యూటీ మేయర్‌గా ఎన్నుకున్నారు.

కమ్యూనిస్టు పార్టీ మేయర్ స్థానాన్ని అధిష్టించింది. ఇది కమ్యూనిస్టు శ్రేణులకు ఒక సరికొత్త ఊపునిచ్చింది. ధన ప్రభావం పెరిగి ఎన్నిక ల్లో కమ్యూనిస్టులు ప్రభావం చూపలేకపోతున్న దశలో ఈ గెలుపు భవిష్యత్తుకు ఒక స్ఫూర్తిదాయకంగా నిలవనుంది. ఒక పక్క లౌకిక, రాజ్యాంగ, ప్రజల హక్కుల పరిరక్షణకు పరిశ్రమిస్తూనే మరొక పక్క ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం నిర్వహిస్తున్న సిపిఐ మేయర్ పదవిని అధిష్టించడం ద్వారా కమ్యూనిస్టు శ్రేణులకు ఒక నూతన శక్తిని ఇచ్చింది.

ముమ్మందు ఈ గెలుపు మరెన్నో విజయాలకు నాంది పలకనుంది. ఒంటరిగా పోటీ చేయడం తర్వాత ఒక అద్భుత విజయాన్ని సాధించడం ఆ విజయాన్ని మేయర్ పదవిని అధిష్టించడం ద్వారా సంపూర్ణం చేయడం అనేది ఒక చారిత్రిక ఘటన. ఈ ఘటనకు కారకులైన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా విప్లవాభివందనలు. అధికారంకోసం అడ్డదారులు తొక్కకుండా తమ పంథానే కొనసాగిస్తూ ముందు కు సాగిన సిపిఐ బాట ఇప్పుడు ఎందరికో మార్గదర్శకంగా నిలిచింది. ముమ్మందు ఇదే రీతిగా నిలవాలని చారిత్రిక విజయాలను సొంతం చేసుకోవాలని ఆశీస్తూ, ఆకాంక్షిస్తూ ..

ఏనుగు వెంకటేశ్వరరావు
ప్రజాపక్షం, ఖమ్మం

శతారుణ గీతాంజలి
రూ॥180/-
పేజీలు:180
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

తక్కువ ఖర్చుతో
డేటా కోసం భారత్‌కు రండి
ఎఐ సదస్సులో ప్రపంచదేశాలకు ప్రధాని మోదీ ఆహ్వానం
05

ట్రంప్ ఎదుట
మోదీ సరెండర్ : కాంగ్రెస్

సంపుటి 28, సంచిక: 235 | మంగళవారం | 17-02-2026 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | వెల రూ. 5.00



## కొత్తగూడెంలో నవశకం

**కార్పొరేషన్‌కు సిపిఐ సారథి**

**మేయర్‌గా మూడ్ గణేష్**

- డిప్యూటీ మేయర్‌గా సిరిపురపు లలితాకుమారి





**వందేళ్ల కమ్యూనిస్టు పార్టీకి కొత్తగూడెం అపూర్వకానుక అందించింది. ఖమ్మంలో శత వసంతాల ముగింపు సభ దిగ్విజయం చేసిన ఉత్సాహంతో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని సిపిఐ సాధించింది. శాసనసభలో బలమైన ప్రజా గొంతుక కూనంనేని సాంబశివరావును ఎమ్మెల్యేగా గెలిపించిన నల్ల బంగారు నేల.. తెలంగాణలో తొలి సిపిఐ మేయర్‌గా గిరిజన బిడ్డ మూడ్ గణేశ్‌కు పట్టం గట్టి కొత్తగూడెం నవశకానికి నాంది పలికింది.**

- చేరో రెండున్నరేళ్ల పాలన
- కలిసి కట్టుగా ముందుకుసాగుతాం : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని
- మేయర్ ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్‌కు ధన్యవాదాలు

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ తొలి పాలక వర్గం కొలువుతీరింది. మేయర్‌గా మూడ్ గణేష్ (20వ డివిజన్) డిప్యూటీ మేయర్‌గా సిరిపురపు లలితకుమారి (8వ డివిజన్)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తొలుత ఆయా డివిజన్ల నుండి గెలుపొందిన వారితో కార్పొరేటర్లుగా జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావు ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎంపిక జరిగింది. సిపిఐ కార్పొరేటర్ అడుసుమిల్లి సాయిబాబా మేయర్‌గా మూడ్ గణేష్‌ను ప్రతిపాదించగా, స్వతంత్ర కార్పొరేటర్ కంభంపాటి దుర్గాప్రసాద్ బలపరిచారు. డిప్యూటీ మేయర్‌గా సిరిపుర పులలిత కుమారిని, కనుకుంట్ల శ్రీనివాస్ ప్రతిపాదించగా బోయిన విజయ్ కుమార్ బలపరిచారు. దీంతో మూడు రోజుల ఉత్కంఠతకు తెరపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాణ స్వీకార వేడుకలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, ఎంఎల్‌ఎ కూనంనేని తరువాయి 12లో

# 84 స్థానాలు హస్తగతం

## ఐదు కార్పొరేషన్లనూ కైవసం చేసుకున్న కాంగ్రెస్

- 17మున్సిపాలిటీలు దక్కించుకున్న బిఆర్‌ఎస్
- ఒక స్థానానికే పరిమితమైన బిజెపి
- మూడు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు చైర్మన్లుగా ఎన్నిక
- ఉద్రిక్తతల మధ్య మున్సిపల్ మేయర్, చైర్మన్‌ల ఎన్నిక
- 11 మున్సిపాలిటీల్లో చైర్మన్ ఎన్నికలు వాయిదా

### మేయర్, చైర్మన్‌ల ఎన్నిక

| మున్సిపల్ కార్పొరేషన్‌లు | |
|---|---|
| మొత్తం | 7 |
| కాంగ్రెస్ | 5 |
| సిపిఐ | 1 |
| బిజెపి | 1 |

| మున్సిపాలిటీలు | |
|---|---|
| మొత్తం | 116 |
| కాంగ్రెస్ | 84 |
| బిఆర్‌ఎస్ | 17 |
| బిజెపి | 1 |
| ఇతరులు | 3 |
| వాయిదా పడినవి | 11 |


### కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్‌లు

- **నిజామాబాద్ మేయర్:** ఉమారాణి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్, సల్మా తహసీన్ (ఎంఐఎం మద్దతు)
- **మంచిర్యాల మేయర్:** ధర్ని మధు, డిప్యూటీ మేయర్: రమ్య
- **మహబూబ్ నగర్ మేయర్:** గుముల మమత, డిప్యూటీ మేయర్: మారేపల్లి సురేందర్ రెడ్డి
- **రామగుండం మేయర్:** మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్: పాతిపల్లి ఎల్లయ్య
- **నల్లగొండ మేయర్:** బుర్రి చైతన్య, డిప్యూటీ మేయర్: మహ్మద్ అశ్రఫ్ అలీ
- **కొత్తగూడెం మేయర్:** మూడ్ గణేశ్ (సిపిఐ), డిప్యూటీ మేయర్: లలితకుమారి (కాంగ్రెస్)
- **కరీంనగర్ మేయర్:** కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్: సునీల్ రావు.

### వాయిదా పడిన 11 మున్సిపాలిటీలు

పలు కారణాల వల్ల సోమవారం 11 మున్సిపాలిటీల్లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక వాయిదా పడింది. ఇందులో ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్, జనగామ, తొర్రూరు పట్టణాలు ఉన్నాయి.

ప్రజాపక్షం/హైదరాబాద్



రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్‌లలో చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నిక తీవ్ర ఉద్రిక్తతల మధ్య జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా పురపాలిక సంఘాల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా పలు చోట్ల ఉద్రిక్తతలు నెలకొన్నాయి. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ శ్రేణుల మధ్య తోపులాటలు, ఆందోళనలు చోటు చేసుకున్నాయి. కోరం లేక పోవడం, రాజకీయ వివాదాల కారణంగా 11 మున్సిపాలిటీల్లో ఎన్నికలను వాయిదా వేశారు. పురపీఠాలపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. 84 చోట్ల పీఠాల్ని కైవసం చేసుకుంది. పూర్తి ఆధిక్యం ఉన్న పట్టణాల్లో ఏకపక్షంగా పురపాలికల్ని చేజిక్కించుకోగా బలం లేనిచోట ఎంఐఎం, ఇండిపెండెంట్లు, ఎక్స్‌అఫిషియో అస్త్రంతో మున్సిపాలిటీలను తమ ఖాతాలో వేసుకుంది. బిఆర్‌ఎస్ 17 పురపాలికల్ని దక్కించుకోగా జెజెపి నారాయణపేట మున్సిపాలిటీతో సరిపెట్టుకుంది. భైంసా, ఆదిలాబాద్, మరో మునిపల్‌ను ఇండిపెండెంట్లు కైవసం చేసుకున్నారు. ఏడు మున్సిపల్ కార్పొరేషన్‌లలో మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నికలు సోమవారం పూర్తయ్యాయి. మొత్తం 7 కార్పొరేషన్‌లలో అధికార కాంగ్రెస్ ఏడు కార్పొరేషన్‌లలో ఐదింటిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కొత్తగూడెంలో సిపిఐ జెండా ఎగిరింది. మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ అయిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో సిపిఐ విజయం సాధించింది. నిజామాబాద్‌లో కాంగ్రెస్ ఎంఐఎం మద్దతుతో మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవి ఎట్టకేలకు బిజెపికే దక్కింది. ఇక్కడ ఎక్స్ అఫీషియో సభ్యుడిగా, స్థానిక ఎంపి, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ప్రతిపక్ష బిఆర్‌ఎస్ ఏ కార్పొరేషన్‌లోనూ ఖాతా తెరవలేదు. కొన్ని పట్టణాలు, నగరాల్లో అంచనాలు తారుమరయ్యాయి. ఇబ్రహీంపట్నం, తొర్రూరు, క్యాతనపల్లి, తరువాయి 6లో



## జెఇఇ మెయిన్స్ ఫలితాలొచ్చాయ్

- తెలంగాణ వాసి వివన్ శదర్ మహీశ్వరికి 100 పర్సంటైల్
- ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నరేంద్రబాబు పసల మోహిత్‌కు కూడా
- దేశవ్యాప్తంగా 12మంది విద్యార్థులు 100 పర్సంటైల్

ప్రజాపక్షం /హైదరాబాద్

దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ ప్రవేశాలకు గాను నిర్వహించిన జెఇఇ 2026 (మెయిన్) పేపర్1 ఫలితాలను సోమవారం సాయంత్రం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) విడుదల చేసింది. ఉదయం కీ విడుదల చేసిన ఎన్‌టిఏ సాయంత్రం తుది ఫలితాలను ప్రకటించింది. ఈ జెఇఇ ఫలితాల్లో ముగ్గురు తెలుగు విద్యార్థులు తమ ప్రతిభాను చాటారు. ఇందులో ఒక్కరూ వివన్ శదర్ మహీశ్వరి (తెలంగాణ) కాగా, నరేంద్ర బాబు, పసల మోహిత్, (ఆంధ్రప్రదేశ్ ) వారు ఉన్నారు. దేశ వ్యాప్తంగా 12మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించగా ఇందులో ముగ్గురు తెలుగువారే కావడం గమనార్హం. రాష్ట్రాల వారీగా టాపర్ల వివరాలను పరిశీలిస్తే.. శ్రేయస్ మిశ్రా (ఢిల్లీ), నరేంద్రబాబు గారి తరువాయి 6లో

# ఆ ఐదు పంచాయతీలు తిరిగివ్వండి



- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణలో ఎపిలో విలీనమైన గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేసేందుకు సహకరించండి
- పెద్దవాగు మరమ్మతుల కోసం అయ్యే ఖర్చులో 85 శాతం నిధులను విడుదల చేయండి
- ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఎపి రాష్ట్రంలో విలీనమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం మండలానికి అనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో విలీనం చేసేందుకు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. ఖమ్మంజిల్లా పెద్దవాగు మరమ్మతుల కోసం అయ్యే ఖర్చులో 85 శాతం నిధులను విడుదల చేయాలని,తిరుమలలో తెలంగాణ రాష్ట్రానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎపి చంద్రబాబును మంత్రి తుమ్మల సోమవారం కలి సి పలు సమస్యలను వివరించారు. భద్రాచలం మండలానికి అనుకుని ఉన్న యేటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల తరువాయి 6లో

## బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం

**ఏడుగురు సజీవ దహనం**

శిథిలాల కింద మరో ఇద్దరు చిక్కుకున్నట్లు అధికారులు వెల్లడి

రాజస్థాన్‌లోని భివాడి పట్టణంలో ఘటన



05

**మోదీ ప్రభుత్వ నయా ఫాసిస్టు విధానాలు**

## దేశానికే నష్టదాయకం

- అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛా ఒప్పందం దేశ సమగ్రతకు ప్రమాదకరం
- కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మార్చి 24న దేశరాజధానిలో 'ఢిల్లీమార్చ్'
- సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ
- సిపిఐకి మంచి ఫలితాలు : జాన్‌వెస్లీ



ప్రజాపక్షం/హైదరాబాద్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్‌కోడ్, రైతు వ్యతిరేక విత్తన సవరణ, విద్యుత్ సవరణ బిల్లులు, ప్రజా వ్యతిరేక విధానాలను, చట్టాలను వ్యతిరేకిస్తూ మార్చి 24న ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో 'ఢిల్లీమార్చ్' (ధర్నా) నిర్వహించనున్నట్టు సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ వెల్లడించారు. హైదరాబాద్, ఎం.బి భవన్‌లోని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో కలిసి బేబీ సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ నయా ఫాసిస్టు విధానాలు తరువాయి 12లో



## సన్నొడ్లకు బోనస్

- రూ.514.36 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- రూ.500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 2.17 లక్షల మంది రైతులకు లబ్ధి

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలోని వరి రైతులకు రూ.514.36 కోట్ల బోనస్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. క్వింటాకు సన్న ధాన్యానికి రూ.500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 2.17 లక్షల మంది రైతులకు నిధులను విడుదల చేసినట్టు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. 2025–26 వానకాలం (ఖరీఫ్) సీజన్‌లో వరి పండించిన రైతులకు ఈ బోనస్ వర్తించ నుంది. ఇప్పటి వరకు పౌర తరువాయి 6లో



## టోకుధరల ద్రవ్యోల్బణం పైపైకి

- వరుసగా మూడోనెలలో పెంపు

**న్యూఢిల్లీ:** వరుసగా మూడో నెలలో కూడా టోకు ధరల ద్రవ్యోల్బణం (డబ్ల్యు పి ఐ) పెరిగింది. ఆహారం, ఆహారేతర వస్తువుల ధరలు ఊర్ధ్వదిశలో దూసుకుపోవడంతో గతనెల (జనవరి)లో 1.81 శాతం మేరకు టోకుధరల సూచి పెరిగింది. గత ఏడాది జనవరినెలలో టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం 2.51 శాతం మేరకు పెరిగింది. 2025 డిసెంబరులో కూడా 0.83 శాతం మేరకు పెరుగుదల కనిపించింది. "2026 జనవరిలో ద్రవ్యోల్బణం సానుకూల నిష్పత్తి ప్రధానంగా పెరగడానికి కారణం తయారీ రంగంలో ముడిసరుకు ధరల పెరుగుదలే. ఇతర ఆహారేతర వస్తువుల ధరలు, టెక్స్‌టైల్స్ ధరల తరువాయి 6లో

### దేశంలో లౌకికవాద బలోపేతానికి...

## కేరళదే సారథ్యం



**ప్రముఖ ఆర్థికవేత్త, నోబుల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ ఆశాభావం**

**తాను ఆశించినంతవరకూ బాగానే ఉందని 'విజన్ 2031' సభలో సంతృప్తి వ్యక్తం**

**తిరువనంతపురం :** మానవాభివృద్ధిలో గుర్తించదగిన ప్రగతిని కేరళ సాధించినప్పటికీ, అది భారతదేశంలో సెక్యులరిజాన్ని బలోపేతం చేయడానికి కూడా కచ్చితమైన సహకారాన్ని అందించాలని ప్రముఖ ఆర్థికవేత్త, నోబుల్ బహుమతి గ్రహీత అమర్త్య సేన్ ఆకాంక్షించారు. ఆయన ఆదివారం ఇక్కడ కేరళ ప్రభుత్వం నిర్వహించిన 'విజన్ 2031' మూడు రోజుల సమావేశంలో భాగంగా ఆన్‌లైన్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. తాను పెద్దయ్యాక ఒక యువకుడిగా తాను బలంగా నమ్మిన ఆలోచనలను నిలబెట్టుకోగలిగానా? అని తరచుగా తనను తాను ప్రశ్నించుకుంటానని అమర్త్యసేన్ చెప్పారు. తాను వారందరికీ భయపడబోనని, ఉదాహరణకు భారతదేశంలో లౌకికవాదం అభేద్యతపై తన విశ్వాసం బలహీన పడటాన్ని ముందుగా తానే అంగీకరించాలని, ఈ దేశంపై చిన్నతనాన్ని బాగా వ్యవస్థీకృతంగా రుద్దడాన్ని మనం నిరోధించగలమా లేదా అనే దానిపై సెక్యులరిజం భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. తన తొలినాటి నమ్మకాలలో కొన్ని నేటికీ ఎప్పటిలాగే బలంగా ఉన్నాయని సేన్ చెప్పారు. ఈ సందర్భంగా అమర్త్యసేన్ రాష్ట్ర చరిత్రను ప్రస్తావిస్తూ 14వ శతాబ్దం నాటికే సుదూర ఆఫ్రికాలో కూడా అంతర్జాతీయ పోలికలలో కేరళ చోటుచేసుకోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రఖ్యాత ప్రయాణికుడు ఇబున్ బట్టూటా ప్రస్తుత ఘనామాలి మధ్య ఉన్న వలాటా తరువాయి 12లో

### నేడు బంగ్లాదేశ్‌లో

## నూతన ప్రభుత్వం

- ప్రధానిగా ప్రమాణం చేయనున్న తారిఖ్ రెహమాన్
- భారత్ తరఫున హాజరుకానున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా





**ఢాకా :** భారీ అంచనాలు, ఊహలు, సవాళ్ళమధ్య బంగ్లాదేశ్‌లో కొత్తగా ఎన్నికైన అధికార–ప్రతిపక్ష ఎంపిలు 13వ పార్లమెంటులో మంగళవారం ప్రమాణస్వీకారాలు చేస్తారు. దీంతో బంగ్లాదేశ్‌లో నోబెల్ బహుమతి గ్రహీత మహ్మద్ యూనుస్ 18 నెలల తాత్కాలిక పరిపాలన ముగుస్తుంది.బంగ్లాదేశ్ నూతన ప్రధానికిగా తారిఖ్ రెహమాన్ ప్రమాణం చేయనుండగా భారత తరఫున లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా హాజరుకానున్నారు. ఈ సందర్భం గా ఢాకాలోని తేజ్‌గావ్ ప్రాంతంలో ఉన్న తన కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసి న వీడ్కోలు సభలో యూనుస్ ప్రసంగించారు. అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం మంత్రివర్గం ఏర్పడటంతో బంగ్లాదేశ్ చరిత్రాత్మకమైన సరికొత్త ప్రయాణం ప్రారంభిస్తుంది. కాగా, కొత్త తరువాయి 6లో

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

No. G2/39/2026 Dt: 17.01.2026
Gaz. No.20/2026

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6, ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల్ మండలములోని రాంపూర్ గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము రాంపూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ.8.23 గుంటలు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు, (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి. యూనిట్ -I, నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ.లు 8.23 గు.** భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: రాంపూర్ మండలం: లింగాల్ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నం./సబ్ డి. నం. | పట్టా/ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ తరి | సేకరించుటకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 119 | పట్టా | మెట్ట | 0.34 | కొట్టె రాములు తండ్రి నారయ్య (0.10) జబ్బు అంజనమ్మ భర్త రాములర్ కొట్టె మల్లయ్య తండ్రి నారయ్య (0.16) కొట్టె బాల్రాజు తండ్రి బాలస్వామి (0.08) కొట్టె శివశంకర్ తండ్రి అర్జునయ్య | 120 | 111 | X-1 | X-1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 111 | పట్టా | మెట్ట | 0.33 | చుక్కబోట్ల చిన్న నిరంజన్ తండ్రి ఈరయ్య (0.32) పెద్ద నిరంజన్ (0.01) యస్ ఖాసీం తండ్రి పెద్ద నిరంజన్ చుక్కబోట్ల లింగస్వామి తండ్రి నిరంజన్ | 119 | 110 | 112 | X-1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 112 | పట్టా | మెట్ట | 1.30 | ద్యారంగుల దేవేంద్రుడు తండ్రి ఆంజనేయులు (0.02) రాజు తండ్రి వెంకటయ్య (0.06) ద్యారంగుల పరమేష్ తండ్రి ఆంజనేయులు (0.08) ద్యారంగుల వెంకటయ్య తండ్రి అంతయ్య (0.01) నిరంజన్ తండ్రి అంతయ్య (0.06) ద్యారంగుల తిర్పతయ్య తండ్రి అంతయ్య (0.01) శ్రీను (0.08) తిర్పతయ్య తండ్రి అంతయ్య (0.04) యేగు (0.07) శ్రీను (0.16) మేరుగు చంద్రయ్య తండ్రి నాగయ్య (0.11) ద్యారంగుల వెంకటయ్య తండ్రి ఎల్లయ్య ద్యారంగుల చిన్నయ్య తండ్రి అంతయ్య మెర్గు ఐక్కయ్య తండ్రి నాగయ్య మెర్గు భూపతయ్య తండ్రి నాగయ్య డి రాములు తండ్రి అంతయ్య కుర్మయ్య తండ్రి నిరంజన్ భగవంతు తండ్రి రాములు సంగిశెట్టి చంద్రయ్య తండ్రి నర్సింహ్మా సంగిశెట్టి వెంకటయ్య తండ్రి నర్సింహ్మా పల్లపు ఆంజనేయులు తండ్రి లక్ష్మయ్య ద్యారంగుల బాలస్వామి తండ్రి ఆంజనేయులు ద్యారంగుల శ్రీను తండ్రి ఆంజనేయులు ద్యారంగుల రాజు తండ్రి ఆంజనేయులు మేరుగు మద్దుబాబు తండ్రి చంద్రయ్య మేరుగు కుర్మయ్య తండ్రి చంద్రయ్య పట్టాన్ ఇక్బాల్ తండ్రి రహ్మాంకా గజ్జెల చంద్రయ్య తండ్రి మల్లయ్య కొట్టముల లక్ష్మి భర్త శ్రీశైలం ద్యారంగుల బాలమ్మ భర్త వీరయ్య నందు తండ్రి దేవేందర్ యం ప్రేమందు తండ్రి కుర్మయ్య తలసాని శ్రీనివాస్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి మంకాంల రాంరెడ్డి తండ్రి యాదగిరి రెడ్డి | X-1 | 110 | 118 | 111 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 113 | పట్టా | మెట్ట | 0.27 | ద్యారంగుల దేవేంద్రుడు తండ్రి ఆంజనేయులు (0.01) రాజు తండ్రి వెంకటయ్య (0.15) ఇతరులు (0.11) ద్యారంగుల వెంకటయ్య తండ్రి ఎల్లయ్య ద్యారంగుల చిన్నయ్య తండ్రి అంతయ్య డి రాములు తండ్రి అంతయ్య డి నిరంజన్ తండ్రి అంతయ్య సంగిశెట్టి చంద్రయ్య తండ్రి నర్సింహ్మా ద్యారంగుల బాలస్వామి తండ్రి ఆంజనేయులు ద్యారంగుల పరమేష్ తండ్రి ఆంజనేయులు ద్యారంగుల శ్రీను తండ్రి ఆంజనేయులు పటాన్ ఇక్బాల్ తండ్రి రహ్మాంకా గజ్జెల చంద్రయ్య తండ్రి మల్లయ్య పంగ ఆంజనేయులు తండ్రి కృష్ణయ్య | 112 | 100 | X-1 | 110 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 100 | పట్టా | మెట్ట | 1.09 | బాలస్వామి తండ్రి ఆంజనేయులు (0.20) ఆకుల కుర్మయ్య (0.10) జంగయ్య (0.10) దేవేందర్ (0.09) ఎ కుర్మయ్య తండ్రి లక్ష్మయ్య బాలమ్మ భర్త నిరంజన్ యం బాలకిష్టమ్మ భర్త జంగయ్య కుర్మయ్య తండ్రి నిరంజన్ భగవంతు తండ్రి రాములు జల్లం శ్రీను తండ్రి నిరంజన్ ద్యారంగుల శ్రీను తండ్రి ఆంజనేయులు ద్యారంగుల జయమ్మ భర్త దేవేంద్రుడు ద్యారంగుల అనిత భర్త పరమేష్ ద్యారంగుల బాలమ్మ భర్త వీరయ్య దాసర్ల లావణ్య భర్త క్రిష్ణ కందాడి కల్పన భర్త నర్సింహ్మా కందాడి సత్యమ్మ భర్త శివయ్య నాప జ్యోతి భర్త చంద్రుడు నాప ఎల్లమ్మ భర్త నాగయ్య | 113 | 101 | 99 | 107 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 99 | పట్టా | మెట్ట | 0.22 | శైలగోని జంగయ్య (0.22) యం చిన్న జంగయ్య తండ్రి మాసయ్య నడిపి నిరంజన్ తండ్రి చిన్న బాలయ్య వెంకటయ్య తండ్రి మాసయ్య మైలగాని నీలమ్మ భర్త పెద్ద జంగయ్య మైలగాని రాములు తండ్రి పెద్ద జంగయ్య దౌడ ఎల్లేశ్వరి భర్త బాల్‌రాజు దౌడ లక్ష్మి భర్త మధు | X-1 | 98 | X-1 | 101 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 95 | పట్టా | మెట్ట | 0.27 | తిర్పతమ్మ భర్త చిన్న రాయుడు (0.23) తిర్పతమ్మ భర్త చిన్న రాయుడు కృష్ణయ్య తండ్రి నరేందర్ [illegible] | 91 | X-1 | 144 | X-1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 96 | పట్టా | మెట్ట | 1.10 | [illegible] | 94 | X-1 | 97 | 95 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 97 | పట్టా | మెట్ట | 0.31 | [illegible] మెర్గు పుష్ప భర్త శ్రీను ఎదుల అశోక్ కుమార్ తండ్రి బుగ్గన్న మెర్గు రమా భర్త మాసయ్య మెర్గు లోకేష్ తండ్రి సత్యం మద్దెల బాలమ్మ భర్త నర్సింహ్మా (0.10) గోకం చిన్న లక్ష్మయ్య తండ్రి పొట్టయ్య (0.10) గోకం గణేష్ తండ్రి పెద్ద లక్ష్మయ్య (0.11) గోకం చెన్నయ్య తండ్రి బాలస్వామి గోకారం శివ తండ్రి లక్ష్మయ్య గోకం ఈశ్వరయ్య తండ్రి బచ్చయ్య | 94 | X-1 | 160 | 96 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 8.23 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి **జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-I, నాగర్ కర్నూల్,** మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన ఆభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా **జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-I, నాగర్ కర్నూల్** గారి ఎదుట ఆభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో **భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్** నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 42, తేది.11.11.25 ద్వారా భూసేకరణ, నష్ట పరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-I,యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO. 1165/LA/PP/Advt/Pub/2025-26

# మున్సిపల్ తీర్పులో విపక్షాల నోళ్లు మూత

## మున్సిపల్ పోరులో కాంగ్రెస్ క్లీన్ స్వీప్
## విలేకరుల సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి వెల్లడి



**ప్రజాపక్షం/మధిర :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు ఉంచిన నమ్మకమే ఈ మున్సిపల్ ఎన్నికల విజయమని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మధిరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కేవలం గ్రామీణ పార్టీయేనని బురద చల్లిన వారికి ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం చారిత్రాత్మక విజయమని కొనియాడారు. అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓటర్లు భారీ మెజారిటీని కట్టబెట్టారని, విజయం అందించిన ప్రతి ఓటరుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర మంత్రి మండలి సమిష్టిగా పనిచేస్తూ అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సమతూకంతో ముందుకు తీసుకెళ్లి అర్బన్ సెంటర్లను అభివృద్ధి బాట పట్టించారని భట్టి పేర్కొన్నారు.

**2047 విజన్.. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ..**
తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సిఎం స్పష్టం చేశారు. మా పోటీ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతోనే 2047 విజన్ డ్యాకుమెంట్ ద్వారా తెలంగాణ గ్లోబల్ హబ్‌గా మారుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.

**ఉద్యోగాల కల్పన లక్ష్యం :**
పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక సదుపాయల కల్పతో పాటు పారిశ్రామికీకరణ ద్వారా భారీగా ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన వివరించారు. విస్తరిస్తున్న పట్టణాలను అభివృద్ధి చేయడానికి మున్సిపల్ శాఖ బాధ్యతలను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ప్యూర్ క్యూర్ రేర్ నినాదంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరారవు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన ధనికుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్తా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పరీక్ష ఫీజులు చెల్లించలేకపోయిన
# విద్యార్థులకు ఇంటర్ బోర్డు మరో ఛాన్స్


## ఎఐవైఎఫ్ డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పరీక్ష ఫీజులు చెల్లించని ఇంటర్ విద్యార్థులకు ఇంటర్ బోర్డ్ ఫీజులు చెల్లించే అవకాశం కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) డిమాండ్ చేసింది. ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నాంపల్లిలోని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో పరీక్ష విభాగ జాయింట్ కార్యదర్శి డి.మోహన్‌కు ఎఐవైఎఫ్ ప్రతినిధుల బృందం సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కాలేజీల యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా 300 మందికి పైగా ఇంటర్ స్టూడెంట్స్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ నెల 25 నుంచి థియరీ ఎగ్జామ్స్ ప్రారంభం కానున్నాయని, 300 మంది విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లు విద్యార్థుల తల్లిదండ్రుల వాట్సాప్ నంబర్లకు అందకపోవడంతో వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. సంబంధింత ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు సకాలంలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఎన్‌రోల్‌మెంట్‌ను సకాలంలో పూర్తి చేయకపోవడంతో విద్యార్థులకు హాల్ టికెట్లు అందని పరిస్థితి నెలకొందన్నారు. పరీక్షలు దగ్గర పడుతున్నా హాల్ టికెట్లు అందకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు కాలేజీలను నిలదీస్తే కాలేజీ యాజమాన్యాలు మాత్రం సాంకేతిక కారణాలు చూపి ఫీజులు ఇంటర్ బోర్డుకు చెల్లించలేకపోయామని చెబుతున్నాయన్నారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించే అవకాశం కల్పించడంతోపాటు ఇందుకు కారణమైన కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్ పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం

## నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** దేశానికి రోల్ మోడల్‌గా రాష్ట్రంలోని కార్పోరేషన్లు మున్సిపాలిటీలు మారనున్నాయి. సామాన్య కార్యకర్తలు మేయర్‌గా ఎదగడం సంతోషంగా ఉందని, ఇది కాంగ్రెస్‌కే సాధ్యమైందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. నగర మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు చెందిన సామాన్య కార్యకర్త కూరగాయల ఉమారాణి మేయర్‌గా గెలుపొందటం గొప్ప విషయమని ఈ సందర్భంగా మేయర్‌కు కార్పోరేటర్లకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. గెలుపొందిన మేయర్, కార్పోరేటర్లను ఘనంగా సన్మానించి మాట్లాడారు. బిజెపి మతం పేరిట మభ్యపెట్టి లబ్ధి పొందాలని చూస్తే బిజెపికి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతునిచ్చిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఓటర్లు దేవుళ్లని 17 సీట్లు గెలిపించిన పట్టణ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. ఎప్పుడు ఎవరికి అదృష్టం వరిస్తుందో తెలియదని, నా శిష్యుడు కరాటే రమేష్ పార్టీ కోసం ఎంతో సేవ చేశారని, కూరగాయల ఉమారాణి చిన్న స్థాయి నుంచి ఈ రోజు మేయర్ పదవి కైవసం చేసుకున్నారంటే ఇది కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఏ పార్టీ ఉంటే అభివృద్ధి అవుతుందని ఆలోచించి ఆ పార్టీకి పట్టం కట్టారన్నారు. గతంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి అయింది ఇప్పుడు కూడా అభివృద్ధి మాతోనే సాధ్యమన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ ఎంపీ నియోజకవర్గంలో ఏ ఒక్క మున్సిపాలిటీని కూడా బిజెపి గెలుచుకోలేదని, ప్రజలు కాంగ్రెస్‌ను విశ్వసిస్తున్నారన్నారు. నిజామాబాద్ అన్ని పట్టణాల కంటే ఎక్కువగా అభివృద్ధి చేస్తామని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో తాహెర్‌బిన్ హందాన్, నగేష్‌రెడ్డి, అరికెల నర్సారెడ్డి, రామకృష్ణ, వైసాక్షి సంతోష్, రమేష్ పాల్గొన్నారు.

## న్యాయవాది స్వప్న హత్య కేసులో..
## డిజిపి నివేదిక కోరిన హెచ్‌ఆర్‌సి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** న్యాయవాది జి.స్వప్న కుమారి హత్య కేసులో పోలీసుల నిర్లక్ష్యంపై డిజిపి బి.శివధర్‌రెడ్డిని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ నివేదిక కోరింది. ఈ నెల నాలుగవ తేదీన చేవెళ్ల పరిధిలో జరిగిన భూ వివాద ఘటనలో న్యాయవాది జి.స్వప్న కుమారి దారుణ హత్యను నివారించడంలో మొయినాబాద్ పోలీసులు తీవ్ర నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలపై 163 మంది న్యాయవాదులు దాఖలు చేసిన ఫిర్యాదు (ఎస్.ఆర్. నం. 515/2026)ను హెచ్‌ఆర్‌సి అధ్యక్షులు డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ పరిగణనలోకి తీసుకున్నారు. మృతురాలు తన సోదరుడిని నిందితుడిగా పేర్కొంటూ తన ప్రాణాలకు ముప్పు ఉందని ముందుగా పోలీసులకు హెచ్చరించినప్పటికీ, పోలీసులు సకాలంలో నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని, ఇది విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యంగా పరిగణించాల్సిన విషయమని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ డిజిపి నుండి సమగ్ర నివేదిక కోరుతూ, కేసును తదుపరి పరిశీలన కోసం మార్చి 6న వాయిదా వేశారు.

## ఐఎఎస్ అరవింద్ కుమార్‌కు
## త్వరలో ఎసిబి నోటీసులు?

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహణలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కుంభకోణం కేసు కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో ప్రధాన పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఉన్న ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు త్వరలో నోటీసులు జారీ చేసే అవకాశముందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఎసిబి అధికారులు ఇప్పటికే పలు కీలక పత్రాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు సేకరించినట్లు సమాచారం. రేస్ నిర్వహణకు సంబంధించిన ఒప్పందాలు, అనుమతులు, నిధుల వినియోగంపై సమగ్రంగా విచారణ కొనసాగుతోంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో దర్యాప్తు వేగం పెరిగింది. ఇందులో భాగంగా అరవింద్ కుమార్‌ను విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసే అవకాశముందని తెలుస్తోంది. ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహణలో ప్రభుత్వ నిధుల వినియోగంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్ణయ ప్రక్రియలో నిబంధనలు పాటించలేదన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అవసరమైతే మరికొంత మంది అధికారులు, సంబంధిత సంస్థల ప్రతినిధులను కూడా విచారణకు పిలిచే అవకాశముంది. ఈ కేసు ఇప్పటికే రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. నోటీసులు జారీ అయితే కేసు మరింత కీలక మలుపు తిరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## 18న జర్నలిస్టులకు తెలంగాణ
## మీడియా అకాడమీ శిక్షణా తరగతులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భూ హక్కులు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ అంశాలకు సంబంధించి రిపోర్టింగ్‌పై తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ నెల 18వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో ఈ శిక్షణా కార్యక్రమం జరగనుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భూ చట్టాలు భూ సమస్యల పరిష్కారం, వ్యవసాయం అనుబంధ రంగాలలో ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు, పర్యావరణ భద్రత, చెరువులను కాపాడుకోవడం, జర్నలిస్టుల నైతిక నియమావళి, మీడియా చట్టాలు, డిజిటల్ రిపోర్టింగ్, వ్యవసాయం, రైతు సమస్యలు, గ్రామీణ ప్రాంతాలు, రెవెన్యూ అంశాలపై జర్నలిస్టులకు అవగాహన కల్పించడంతోపాటు రిపోర్టింగ్‌లో పర్యావరణ, సాంకేతిక అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిపుణులు వివరించనున్నట్లు ఆయన తెలిపారు. మీడియా రంగం వేగంగా రూపాంతరం చెందుతున్న నేపథ్యంలో జర్నలిస్టులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకుని, సమాజానికి నిష్పక్షపాత, బాధ్యతాయుతమైన సమాచారం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని కార్యదర్శి పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా జర్నలిస్టులు తమ వృత్తిపరమైన ప్రతిభను మరింత పెంపొందించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

## కాళేశ్వరం అవినీతికి మౌన మద్దతుగా..
## కరీంనగర్ కార్పొరేషన్‌కు కెసిఆర్ బహుమానం

### టిపిసిసి జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కాళేశ్వరం అవినీతికి మౌన మద్దతుగా కరీంనగర్ కార్పొరేషన్‌కు కెసిఆర్ రాజకీయ బహుమానం అందించారని టిపిసిసి జనరల్ కార్యదర్శి చనగాని దయాకర్ ఆరోపించారు. గాంధీభవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసి గెలిచారని, కానీ, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు అభివృద్ధి పట్టం కట్టారని కొనియాడారు. ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసి, ప్రజాస్వామ్యానికి అండగా నిలిచారని వివరించారు. బండికి అండగా ఉండటం అంటే, కెసిఆర్ అవినీతికి బిజెపి పరోక్ష మద్దతు ఇచ్చిందని అర్థమవుతుందన్నారు. 90 శాతం పట్టణ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, పది ఏళ్లలో ఆగమైన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో పునర్నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. కెసిఆర్ అవినీతికి బిజెపి నేతలు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ఎద్దేవా చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీకి చెందకుండా కెసిఆర్ ఆడిన డ్రామాగా చూడాలన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి అయ్యాక తెలంగాణలో ఎక్కడైనా కేంద్ర నిధులతో శంకుస్థాపన కానీ, టెంకాయ అయినా కొట్టారా?, పార్లమెంట్ సమావేశాలకు హాజరుకాని, కేంద్రమంత్రితో కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధి అవుతుందా? అని చనగాని దయాకర్ ప్రశ్నించారు.

## రసాయనాలు ఎలా వస్తున్నాయి?

### రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశంలో నిషేధిత హెచ్‌టి కాటన్ విత్తనం, గ్లైఫోసేట్ రసాయనాలు మార్కెట్‌లోనికి ఎలా వస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయక రైతులను మోసం చేసి విత్తన కంపెనీలు, డీలర్లు నిషేధిత విత్తనాలను విక్రయిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, వీటిని ఎలా విక్రయిస్తారని ప్రశ్నించారు. వ్యవసాయ అధికారులతో హైదరాబాద్‌లోని బిఆర్‌కె భవన్‌లోని కమిషన్ కార్యాలయంలో సోమవారం కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు గోపాల్ రెడ్డి, కెవిఎన్ రెడ్డి, భవానీ రెడ్డి, భూమి సునీల్, కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. కాగా హెచ్‌టి కాటన్, గ్లైఫోసేట్ పురుగు మందు మహారాష్ట్ర నుండి తెలంగాణ రాష్ట్రానికి వస్తుందని వ్యవసాయ అధికారులు కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. సీజన్‌కు ముందే సమావేశాలను నిర్వహించి, రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు కమిషన్ స్పష్టం చేసింది.

# వ్యవసాయ కళాశాలలో
# ప్రశ్నాపత్రాల లీక్ కుంభకోణం

## సిఐడిలో కేసు నమోదు
## వరంగల్, హైదరాబాద్, జగిత్యాలలో సిఐడి దాడులు
## కీలక ఆధారాలు లభ్యం.. అదుపులో పలువురు నిందితులు




**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర వ్యవసాయ విద్యా వ్యవస్థను కుదిపేసేలా ప్రశ్నాపత్రాల లీక్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజెటిఎయు) పరిధిలోని పలు అగ్రికల్చర్ కళాశాలల్లో మూడవ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్ష ప్రశ్నాపత్రాలు ముందుగానే లీక్ అయ్యి, వాటిని డబ్బుల కోసం వాట్సాప్ ద్వారా పంపిణీ చేసినట్లు ప్రొఫెసర్ గొల్లపల్లి ఈశ్వర చంద్ర విద్యాసాగర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐడి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు సోమవారం సిఐడి చీఫ్ చారుసిన్హా ఆదేశాల మేరకు పోలీసులు వరంగల్, హైదరాబాద్, జగిత్యాలలో దాడులు నిర్వహించి కీలక ఆధారాలతో పాటు పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ గత ఏడాది డిసెంబర్ 24న జగిత్యాల వ్యవసాయ కళాశాలను తనిఖీ చేసినప్పుడు సిసిటివి ఫుటేజ్ పరిశీలనలో అనుమానాస్పద ఘటన బయటపడింది. గత ఏడాది నవంబర్ 17న నిర్వహించిన పాత్ 371 పరీక్షలో ఓ ఇన్‌సర్వీస్ విద్యార్థి అన్యాయ మార్గాలను అనుసరించినట్లు గుర్తించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయం ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసి పలు కళాశాలల్లో దర్యాప్తు చేపట్టింది. విచారణలో ప్రశ్నాపత్రాలు మొదటగా వరంగల్ అగ్రికల్చర్ కాలేజీ నుంచి లీక్ అయినట్లు గుర్తించారు. వాటిని ఇన్‌సర్వీస్ విద్యార్థులకు (ఎఇఒలు) వాట్సాప్ ద్వారా పంపిణీ మధ్యవర్తుల ద్వారా భారీగా డబ్బుల సేకరణ చేసినట్లు తేలింది.

**డబ్బుల లావాదేవీలు లక్షల్లో సేకరణ..**
అశ్వరావుపేట కళాశాలకు చెందిన ఓ విద్యార్థిని ఇతర విద్యార్థుల నుంచి సుమారు రూ.1.4 లక్షలు సేకరించినట్లు విచారణలో వెల్లడైంది. అందులో రూ.80,000ను వరంగల్‌కు చెందిన మరో విద్యార్థికి బదిలీ చేసినట్లు సమాచారం. ఆ విద్యార్థి ప్రశ్నాపత్రాలను కాలేజీ పరీక్ష విభాగంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ నుంచి పొందినట్లు అంగీకరించారు.

**ఉద్యోగి పాత్ర... ఫోటోలు తీసి పంపిణీ**
వరంగల్ అగ్రికల్చర్ కాలేజీ జూనియర్ అసిస్టెంట్ ప్రశ్నాపత్రాలను జిరాక్స్ చేసేముందే మొబైల్‌తో ఫోటోలు తీసి వాట్సాప్ ద్వారా పంపినట్లు విచారణలో ఒప్పుకున్నాడు. ఈ వ్యవహారంలో నగదు కూడా స్వీకరించినట్లు వెల్లడైంది. బ్యాంకు ఖాతా పరిశీలనలో అతని ఖాతాలో భారీ నగదు జమలు జరిగినట్లు గుర్తించారు.

**పలు కళాశాలల్లో అనుమానాలు**
దర్యాప్తు బృందం సిరిసిల్లలోని వ్యవసాయ కళాశాలను కూడా పరిశీలించింది. అక్కడ మిడ్ పరీక్ష పేపర్లు కూడా లీక్ అయ్యి ఉండొచ్చనే అనుమానం వ్యక్తమైంది. పరీక్ష విభాగంలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మొబైల్‌లో ప్రస్తుత, పాత సెమిస్టర్ ప్రశ్నాపత్రాలు ఉన్నట్లు గుర్తించారు.

**గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న పద్ధతి?**
ఈ వ్యవహారం ఒక్కసారిగా జరిగినది కాదని, గత కొన్ని సంవత్సరాలుగా ఇన్‌సర్వీస్ విద్యార్థుల మధ్య డబ్బుల కోసం ప్రశ్నాపత్రాల లీక్ వ్యవస్థ కొనసాగుతోందని విశ్వవిద్యాలయం అనుమానిస్తోంది. ఈ కేసు రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విద్యా వ్యవస్థ విశ్వసనీయతపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. దర్యాప్తు పూర్తయిన తరువాత మరిన్ని సంచలన వివరాలు బయటపడే అవకాశముందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

**డాక్యుమెంట్స్ పోయినవి**

నర్సంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి **డీకొండ తిరుమలరావు S/O వెంకటేశ్వర్లు** ఇంటి దస్తావేజు నం. **512/2007** ఖానాపురం మండల కేంద్రంలో దీచక్ర వాహనంలోని ట్యాంక్ కవర్ నుండి జారిపోయినవి. ఇట్టి దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈ నంబర్ 9440356593 తెలుపగలరని మనవి.

**డీకొండ తిరుమలరావు**
**S/o వెంకటేశ్వర్లు**
ఇంటి నం : 18-268/3, శాంతి నగర్,
గ్రామం : నర్సంపేట, జిల్లా : వరంగల్.

hmda
**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-82

పబ్లిక్ నోటీస్
ప్లానింగ్ డిపార్ట్‌మెంట్
**File No. 011527 /HMDA/03390/ SWDL/SHZ/2025.**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మంగళ్‌పల్లి గ్రామంలో సర్వే నెంబర్లు 72/P, 74/P, 75, 76,77, 78,79, 80, 81 & 82లలో 20740.4 చదరపు మీటర్లలో ఉన్న డ్రాఫ్ట్ లేఔట్ ఆమోదం కోసం శ్రీ బైతి శ్రీనివాస్, శ్రీ పడగంటి అండాలు, శ్రీ పడగంటి శ్రీశైలం, శ్రీ పడగంటి యాదగిరి, శ్రీ పడగంటి భాస్కర్, శ్రీ పడగంటి అచ్చయ్య, శ్రీ పడగంటి విష్ణు, శ్రీ పడగంటి ఈశ్వర్, శ్రీ గడుసు సత్తయ్య దరఖాస్తు చేసుకుని ఉన్నారని తెలియజేయుట కోసం ఈ పబ్లిక్ నోటీస్ ఉద్దేశించబడింది. ఈ ప్రతిపాదనను ఈ కార్యాలయం పరిశీలించింది. గూగుల్ ఇమేజ్ ప్రకారం 2019 సంవత్సరం నుండి అక్కడ ఈ లేఔట్ నమూనా కనిపిస్తున్నది.
అందువల్ల రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మంగళ్‌పల్లి గ్రామంలో ఉన్న సర్వే నెంబర్లు 72/P, 74/P, 75, 76, 77, 78, 79, 80, 81 & 82లలోని ప్లాట్ యజమానులు, కొనుగోలుదారులు, అగ్రిమెంట్ హోల్డర్లు, జనరల్ పబ్లిక్ లేఔట్ నోటీస్ ప్రచురించిన తేదీ నుండి 15 రోజుల లోపు ఈ కార్యాలయంలో వారి సూచనలు లేదా అభ్యంతరాలను లిఖితపూర్వకంగా దాఖలు చేయవచ్చు. ఒకవేళ పైన పేర్కొన్న వ్యవధిలోపు ఎటువంటి అభ్యంతరాలు/సూచనలు అందనిపక్షంలో లేఔట్ అనుమతి కోసం దరఖాస్తుదారుని అభ్యర్థనలను ఈ కార్యాలయంలో అందుబాటులో ఉన్న మెటీరియల్ పేపర్ల ఆధారంగా పరిగణనలోనికి తీసుకొనబడుతుంది.

Sd/- డైరెక్టర్ (ప్లానింగ్-II),
HMDA.

DIPR R.O. No. : 15375-PP/CL/ADVT/1/2025-26, Date: 16-02-2026

# తక్కువ ఖర్చుతో డేటా కోసం భారత్‌కు రండి

## ఎఐ సదస్సులో ప్రపంచదేశాలకు ప్రధాని మోదీ ఆహ్వానం




**న్యూఢిల్లీ:** భారతదేశం కేంద్రంగా ప్రపంచదేశాలు తమ డిజిటల్ డేటాను నిల్వ చేసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు ఇచ్చారు. ఢిల్లీలో ప్రారంభమైన ఎఐ గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన ప్రసంగించారు. ప్రపంచ అడ్వాన్స్‌డ్ డేటాను తక్కువ ఖర్చుతో సంరక్షిస్తామని, అందుకు భారతదేశం సిద్ధంగా ఉందని అన్నారు. కృత్రిమ మేధ నవీన ఆవిష్కరణలు,కొత్త తరం సాంకేతిక విప్లవ తరంగాన్ని ముందుకు తీసుకువెళ్ళే నాయకత్వ బాధ్యతలకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచం సాంకేతిక వ్యవస్థవైపు తరలివెళుతున్న ఈ ప్రముఖఘట్టంలో, డిజిటల్ వ్యవస్థను స్వీకరించడానికి మించిన స్థాయిలో డిజిటల్ నాయకత్వస్థానం దిశగా భారత్ ప్రయాణించాలన్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో భారతదేశ ప్రతిభాపాటవాలకు,నైపుణ్యానికి ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే గొప్ప గుర్తింపు వచ్చిందని, అదేస్థాయిలో భారత యువతకు డేటాసైన్స్ రంగంలో కూడా ప్రపంచ ఖ్యాతి ఉందన్నారు. ''భారతదేశంలో యావత్ డేటాను నిల్వచేసేందుకు ప్రపంచమంతా తరలి రండి'' అని 'కృత్రిమ మేధ అంతర్జాతీయ సదస్సు' ప్రారంభ సభలో సోమవారం ఉదయం నరేంద్రమోదీ ఆహ్వానం పలికారు. ''సర్వజన హితాయ,సర్వజన సుఖాయ'' అనే అంశం ఇతివృత్తంగా తీసుకుని నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. డేటా సెంటర్స్‌లో పెట్టుబడులకు చాలా ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే వ్యూహాత్మక ఉపకరణాలతో కూడిన ప్రోత్సాహకాలు ఇచ్చే బడ్జెట్ కేటాయింపు ద్వారా భారతదేశాన్ని ఒక ప్రపంచ డిజిటల్ మౌలిక ప్రాతిపదిక సదుపాయాలకేంద్రంగా, కృత్రిమ మేధ కీలక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని మోదీ పదే పదే నొక్కి చెప్పారు. గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న, అతి తక్కువగా అభివృద్ధి చెందిన దేశాలు) లో మొదటిసారి భారతదేశం ఆతిథ్యం ఇస్తున్న ఈ సదస్సులో ఫ్రాన్స్ ప్రధానమంత్రి ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లులా దసిల్వాతోపాటు మరో 60 దేశాలకు చెందిన పెట్టుబడిదారులు, ప్రతినిధులు పాల్గొంటున్నారు. అత్యంత కీలకమైన వందల సదస్సులు నిర్వహించే ఈ గ్లోబల్ సమ్మిట్‌లో భారతదేశ యువతరం నైపుణ్యాన్ని చాటి చెప్పాలనే లక్ష్య నిర్దేశంతో ఈనెల 20వ తేదీ వరకూ ఈ డిజిటల్ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. కృత్రిమ మేధ సద్వినియోగంలో ప్రపంచ నిబద్ధతను, ఐక్యతను భారత్‌కు ఉన్న అవకాశాలను, సామర్థ్యాన్ని చాటి చెప్పేందుకే ఈ వేదిక ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ''బడ్జెట్‌లో పన్నుల ప్రోత్సాహకాల ప్రకటనలు చేశాం, డేటా సంరక్షణ, ప్రపంచ డేటాను ఆహ్వానించి భద్రతపరచే డేటా కేంద్రాలను ప్రోత్సహించే ప్రక్రియను ఉద్ధృతంగా ముందుకు తీసుకు వెళ్ళడంకోసం పెట్టుబడుల వ్యూహం చేశాం, అందులో భాగంటా పన్నుల ప్రోత్సాహకాలు ,ప్రకటించాం, ఖర్చులు తగ్గించడానికి, కొత్త తరానికి రాబోయేకాలంలో చేసే నవీన ఆవిష్కరణలకు వీలుగా మౌలిక సదుపాయాలు విస్తరిస్తాం, భారత దేశాన్నిఈ రంగంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడే కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాలు సమకూరుస్తాం'' అని పిఐటి వార్తాసంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధానమంత్రి చెప్పారు. ''ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ఈ మధ్యనే ఆవిష్కరించాం,ప్రపంచ డిజిటల్ వ్యవస్థ, కృత్రిమ మేధను కొత్త దశకు తీసుకువెళ్లేందుకు వీలుగా ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ఈ బడ్జెట్‌లో అమెజాన్, గూగుల్,మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ సంస్థల కోసం 2047వ సంవత్సరం వరకూ పన్నులు చెల్లించాల్సిన వసరం లేకుండా టాక్స్‌హాలిడే ప్రకటన చేశారు, 15 శాతం మార్జిన్‌తో కృత్రిమ మేధలో పెట్టుబడులను ఆహ్వానించడానికి డేటా సెంటర్ల సర్వీస్లుకు వర్తింపజేసేవిధంగా సురక్షిత నిబంధనలు ఏర్పాటుచేశాం, భవిష్యత్ మార్గదర్శకానికి వీలైన అప్లికేషన్స్ ఏమిటి, సంబంధిత వేదికలు, సాంకేతిక పరికరాల ఆవిష్కరణపై కూడా మేం దృష్టి సారించే ఈ ఏర్పాట్లు చేశాం, కృత్రిమ మేధ రంగాన్ని చూసినప్పుడు కంప్యూటింగ్ శక్తి కావాలి, డేటా సెంటర్ మౌలిక సదుపాయాలు కావాలి, వాటిని అవసరాలకు అనుగుణంగా సామర్థ్యాన్ని విస్తరించాలి, భారత కృత్రిమ మేధ పర్యావరణాన్ని విస్తరించడం కోసం పునాదులు వేశాం, డేటా సంరక్షణ కోసం 2023లో డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టాన్ని తీసుకువచ్చాం'' అన్నారు. ప్రపంచంలో ఈనాటి అవసరాలకు అనుగుణమైన శక్తిమంతమైన ఈ రంగాన్ని భారతదేశం గుర్తించింది, దీని కోసం అంతర్జాతీయ, భారతదేశ కంపెనీలు సమీపగతంలో ఇప్పటికే పెట్టుబడుల ప్రకటనలు చేశాయి, ప్రభుత్వం రాబోయే 27 సంవత్సరాలపాటు పన్నుల ప్రోత్సాహకాలను డేటా సెంటర్లకు ప్రకటించడంద్వారా కృత్రిమ మేధ పర్యావరణాన్ని భారతదేశంలో ఏ స్థాయిలో విస్తరించాలనుకుంటున్నామో ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేశాం, దీనివల్ల నవీన ఆవిష్కరణలకు వీలైన అడ్వాన్స్‌డ్ సదుపాయాలను తక్కువ ఖర్చుతో నిర్మించగలుగుతాం, ప్రపంచంలోనే అతి తక్కువ ఖర్చుతో డేటాను సంరక్షించి నిల్వచేసుకునే కేంద్రంగా భారత్‌ను తీర్చిదిద్దుతున్నాం,ప్రపంచవ్యాప్తంగా పోటీపడే ప్రధానకేంద్రంగా భారత్ ముందుకు వచ్చింది, ఈ ఫలితాల ద్వారా కూడా సామూహికంగా యువకులకు ఉద్యోగాలు వస్తాయి'' అని మోదీ పిటిఐకి ఇచ్చిన లిఖిత పూర్వక ఇంటర్వ్యూలో చెప్పారు.

# ట్రంప్ ఎదుట మోదీ సరెండర్



- భారత్– అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం రైతుల జీవనోపాధిని ధ్వంసం చేస్తుంది : కాంగ్రెస్ విమర్శ
- దేశ సార్వభౌమత్వాన్ని త్యాగం చేసి బానిసత్వానికి మార్గంగా మారకూడదని హితవు

**న్యూఢిల్లీ:** భారత్–అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి సంబంధించి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ తన విమర్శల దాడి కొనసాగిస్తోంది. ప్రధాని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు లొంగిపోయారని ఆరోపించింది. ఇది రాష్ట్రాలలోని కోట్లాది మంది రైతుల జీవనోపాధిని ధ్వంసం చేస్తుందని పేర్కొంది. కేంద్రాన్ని విమర్శిస్తూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణదీప్ సుర్జేవాలా మాట్లాడుతూ వాణిజ్య ఒప్పందాలు దేశ సార్వభౌమత్వాన్ని త్యాగం చేయడం ద్వారా బానిసత్వానికి మార్గంగా మారకూడదన్నారు. 'వాణిజ్య ఒప్పందాలు ఆర్థిక పురోగతికి మార్గం. వాణిజ్య ఒప్పందాల పునాది పరస్పర ప్రజా ప్రయోజనం సమాన స్థాయిలో ఉంటుంది. వాణిజ్య ఒప్పందాలు ఒక దేశ సార్వభౌమత్వాన్ని త్యాగం చేయడం ద్వారా బానిసత్వానికి మార్గం కాకూడదు. వాణిజ్య ఒప్పందాల ముసుగులో జాతీయ, ప్రజా ప్రయోజనాలను త్యాగం చేయలేము' అని సుర్జేవాలా సోమవారం విలేకరుల సమావేశంలో అన్నారు. సుర్జేవాలా ప్రకటనను ట్యాగ్ చేస్తూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ ఈ వాణిజ్య ఒప్పందం రాష్ట్రాలలోని లక్షలాది మంది రైతుల జీవనోపాధిని ఎలా నాశనం చేస్తుందో రైతులు వివరిస్తున్నారన్నారు. మే 10, 2025న అకస్మాత్తుగా ఊహించని విధంగా ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేసినట్లే, మన దేశ ప్రధానమంత్రి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు పూర్తిగా లొంగిపోయారని రమేశ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. అమెరి–కాభారత వాణిజ్య ఒప్పందం ద్వారా, మోదీ ప్రభుత్వం భారతదేశ రైతులు, రైతు కుటుంబాల ప్రయోజనాలను త్యాగం చేసిందని సుర్జేవాలా మీడియా సమావేశంలో ఆరోపించారు. 'భారతదేశ ఇంధన భద్రత బహిరంగంగా రాజీ పడింది. భారతదేశ డిజిటల్ స్వయంప్రతిపత్తి, డేటా గోప్యత గురించి తీవ్రమైన ప్రశ్నలు తలెత్తాయి. భారతదేశ ప్రయోజనాలను కాపాడటానికి దృఢంగా నిలబడటానికి బదులుగా, ఒక నిస్సహాయ ప్రభుత్వం భారతదేశ సార్వభౌమాధికారం, స్వావలంబనపై రాజీ పడింది' అ'అమెరికా తన రైతులకు సంవత్సరానికి దాదాపు రూ.1.45 లక్షల కోట్ల సబ్సిడీని ఇస్తుంది. భారత్‌లో మాత్రం ప్రతి రైతు కుటుంబానికి రూ.6,000 సబ్సిడీ ఇస్తారు, కానీ రూ.25,000 ఖరీదైన డీజిల్, ఎరువులు, విద్యుత్, పురుగుమందుల ద్వారా తిరిగి తీసుకోబడుతుంది. ఇదిలా ఉంటే, రైతుల సబ్సిడీలను తగ్గించి, జన్యుమార్పిడి పంటలను ఆమోదిస్తామని నరేంద్ర మోదీ అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్నారు' అని సుర్జేవాలా అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో మోజీ ప్రభుత్వం భారతదేశ ప్రయోజనాలను పణంగా పెట్టిందని ఆయన ఆరోపించారు. ఈ (ఒప్పందం)లో మూడు అంశాలు అత్యంత కీలకమైనవని, వ్యవసాయం, ఇంధన భద్రత, వాణిజ్య నిబంధనలు అని ఆయన అన్నారు.

# బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం

### ఏడుగురు సజీవ దహనం

### శిథిలాల కింద మరో ఇద్దరు చిక్కుకున్నట్లు అధికారులు వెల్లడి

### రాజస్థాన్‌లోని భివాడి పట్టణంలో ఘటన



**జైపూర్:** రాజస్థాన్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఖైర్తాల్–తిజారా జిల్లాలోని భివాడి పట్టణంలో సోమవారం బాణసంచా తయారీ కర్మాగారంలో జరిగిన ఈ ప్రమాదంలో ఏడుగురు సజీవ దహనమైనట్లు అధికారులు తెలిపారు. అయితే వాస్తవానికి అది వస్త్ర కర్మాగార కానీ, అందులో అక్రమంగా బాణసంచా తయారు చేస్తున్నారని అదనపు జిల్లా మేజిస్ట్రేట్ సుమిత్రా పరీక్ తెలిపారు. కర్మాగారంలో చిక్కుకున్న ఇద్దరు వ్యక్తులను రక్షించిన ట్లు ఆమె చెప్పారు. వారిని ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో చేర్పించారు. భివాడిలోని ఖుష్ఖేరా–కరోలి పారిశ్రామిక ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. వస్త్ర కర్మాగారం పేరుతో ప్రాంగణాన్ని లీజుకు తీసుకని అక్రమంగా బాణసంచా తయారు చే స్తున్నట్లు ప్రాథమిక నివేదిక ద్వారా వెల్లడైందని ఆమె చెప్పారు. పోలీసులు సాధారణ గస్తీ సమయంలో ఈ ఘటన గురించి తెలుసుకున్నారని, ఆ తర్వాత వెంటనే సహాయక చర్యలు ప్రారంభించామని ఆమె చెప్పారు. వెంటనే సహాయ, రక్షణ చ ర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ జిల్లా యంత్రాంగాలను ఆదేశించారు. ఘటనాస్థలికి తక్షణమే వెళ్లాలని అటవీ మంత్రి సంజయ్ శర్మను అల్వార్‌కు సూచించారు. ఆ తరువాత సిఎం మధ్యాహ్నం ఘటనా స్థలానికి చేరుకుని ఫ్యాక్టరీ ని సందర్శించారు. భివాడి పారిశ్రామిక ప్రాంతంలోని అన్ని పారిశ్రామిక యూనిట్లలో తనిఖీలు నిర్వహించేందుకు వివరణాత్మక దర్యాప్తు నిర్వహించాలని, ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. భివాడి పారిశ్రామిక ప్రాంతంలోని అన్ని పారిశ్రామిక యూనిట్లను తనిఖీ చేసి నిబంధనల ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకుంటారన్నారు. ఇదిలా ఉండగా ప్రమాదం విషయం తెలిసిం వెంటనే కలెక్టర్ అర్తికా శుక్లా, ఇతర సీనియర్ జిల్లా పరిపాలన, పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రాథమిక నివేదిక ప్రకారం, ఫ్యా క్టరీ లోపల 20 మందికి పైగా ఉన్నారు. మంటలు చెలరేగిన వెంటనే, చాలా మంది కార్మికులు బయటకు రాగలిగారు, తొమ్మిది మంది చిక్కుకున్నారు. వారిలో ఏడుగురు సజీవ దహనమయ్యారు. ఒకటిన్నర గంటలకు పైగా తర్వాత మంటలను అదుపులోకి తెచ్చారు. కొన్ని అస్థిపంజరాలు కూడా బయటపడ్డాయి.



నాగర్ కర్నూల్ జిల్లా గజిట్
ఎక్స్ట్రాఆర్డినరి
పబ్లిషడ్ ఆథరిటి

Gaz. No.12/2026
సంఖ్య. G2/865/2025 తేది: 17.01.2026.

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం. VII (Declaration) రూఢీ ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని గంగారం గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 మార్కేండేయ లిఫ్ట్ యొక్క శాయినిపల్లి కెనాల్ మైనర్ 2L గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ. 6.15గుంటలు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా మార్కేండేయ లిఫ్ట్ యొక్క శాయినిపల్లికెనాల్ మైనర్ 2L నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ.లు 6.15 గు.** భూమి మార్కేండేయ లిఫ్ట్ యొక్క శాయినిపల్లికెనాల్ మైనర్ 2L నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము: గంగారం మండలం: బిజినపల్లి జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./సబ్ డి. నెం. | పట్టా/ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 480 | లావుణి పట్టా | మెట్ట | 0.39 | పానుగంటి మన్యం తండ్రి బలమాచారి (0.04)<br>పానుగంటి తిర్పతమ్మ భర్త రాములు (0.04)<br>ఎ రాజవర్ధన్రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి (0.04)<br>పానుగంటి కుర్మయ్య పానుగంటి బుచ్చయ్య మరియు ఇతరులు (0.08)<br>మిద్ద కాంతారెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి (0.05)<br>మిద్ద నర్సింహులు మిద్ద సత్తిరెడ్డి (0.07)<br>మిద్ద బుచ్చిరెడ్డి మిద్ద తిర్పతి రెడ్డి మిద్ద శ్రీనివాస్ రెడ్డి మిద్ద శేఖర్ రెడ్డి (0.07)<br>రాత్లావత్ లక్ష్మా తండ్రి నక్కు<br>మిద్ద బుచ్చిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి<br>కొండయ్య తండ్రి సాయన్న<br>ఇస్లావత్ లక్ష్మి భర్త రెడ్య<br>బీక్య తండ్రి లాలు<br>రాత్లావత్ భీమ్లా తండ్రి అమ్ము మరియు ఇతరులు | 480/44 | 480/30 | 480/32 | 480/48 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 347 | పట్టా | మెట్ట | 0.28 | లంబాడి బుచ్చి (0.04)<br>చిన్నమ్మ భర్త డాకయ్య (0.08)<br>బి రాంచంద్రారెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి (0.06)<br>చాకలి రాములు తండ్రి చిన్న బాలయ్య (0.03)<br>శ్రీను తండ్రి వెంకట్రామయ్య (0.07)<br>టి కృష్ణవేణి భర్త రవికుమార్ శర్మ<br>బొల్లెద్దుల శివప్రసాద్ తండ్రి రాంచంద్రారెడ్డి<br>మేడమోని చిన్నమ్మ భర్త శ్రీశైలం<br>రాత్లావత్ బుచ్చి తండ్రి గోగ్యా<br>ఏటావలి శివలీల భర్త బస్వరెడ్డి<br>చాకలి సురేష్ తండ్రి రాములు<br>దేదేకుల మహమూద్ తండ్రి ఇమాం అలి | 308 | 480/35 | 360/22 | 480/36 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 308 | పట్టా | మెట్ట | 0.08 | జాంగిర్ బ్రదర్స్ (0.03)<br>ఎ బస్వారెడ్డి తండ్రి రామిరెడ్డి (0.04)<br>లంబాడి బుచ్చి (0.01)<br>కె రాజప్రకాశం తండ్రి ప్రకాష్<br>కె రాజమనోహర్ తండ్రి ప్రకాష్ | 349 | 347/23 | 360/37 | 480 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 360 | లావుణి పట్టా | మెట్ట | 0.34 | చాకలి నీలమ్మ భర్త వెంకటస్వామి (0.10)<br>చాకలి శ్రీశైలం తండ్రి చంద్రయ్య (0.06)<br>దీప్లా తండ్రి బిక్య నాయక్ (0.06)<br>లాల్ సింగ్ తండ్రి ధన్ సింగ్ (0.00 1/2)<br>లింబ్య తండ్రి ధన్ సింగ్ (0.00 1/2)<br>నార్య తండ్రి ధన్ సింగ్ (0.01)<br>చంద్రు తండ్రి ధన్ సింగ్ (0.01)<br>జెత్య నాయక్ తండ్రి రాంసింగ్ (0.04)<br>రెడ్య నాయక్ తండ్రి కృష్ణ నాయక్ (0.04)<br>గొల్ల నాగయ్య తండ్రి (0.01)<br>రాత్లావత్ దాక్యా తండ్రి ధన్ సింగ్<br>రాత్లావత్ చంద్రు తండ్రి ధనాజ్<br>రాత్లావత్ నార్య తండ్రి ధన్సింగ్<br>రాత్లావత్ రాము తండ్రి ధన్సింగ్<br>రాత్లావత్ లాల్సింగ్ తండ్రి ధన్సింగ్<br>రాత్లావత్ లింబ్యా తండ్రి ధన్సింగ్<br>గుంటి శివరాములు తండ్రి పెద్ద మల్లయ్య<br>రాత్లావత్ లింబ్యా తండ్రి ధన్సింగ్<br>గుంటి వీరస్వామి తండ్రి పెద్ద మల్లయ్య<br>గుంటి మంజునాథ స్వామి తండ్రి పెద్ద మల్లయ్య మరియు ఇతరులు | 349 | 360/22 | 360/23 | 308 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 357 | పట్టా | మెట్ట | 0.18 | అంగోతు మత్రు తండ్రి ధన్ సింగ్ (0.03)<br>గొల్ల నాగన్న తండ్రి మీసయ్య (0.03)<br>రెడ్య తండ్రి కన్న (0.05)<br>శివయ్య తండ్రి మాసయ్య (0.03)<br>నార్య తండ్రి ధన్ సింగ్ (0.02)<br>కాలువ మరియు రోడ్ (0.02)<br>ఆర్. రాము తండ్రి ధన్ సింగ్<br>ఆర్. లింబ్య తండ్రి ధన్ సింగ్<br>ఆర్. దాక్య తండ్రి ధన్ సింగ్<br>బి. నాగయ్య తండ్రి మాసయ్య<br>బి. రాములు తండ్రి బాలయ్య<br>బి. మల్లమ్మ భర్త బాలయ్య<br>బి. బాల్ నాగయ్య తండ్రి మాసయ్య<br>బి. శామలమ్మ భర్త బాల్ నాగయ్య<br>బి. కాశీం తండ్రి బాలయ్య<br>బి. తిరుపతయ్య తండ్రి మాసయ్య<br>బి.మహేష్ తండ్రి బాలనాగయ్య<br>బి. శివయ్య తండ్రి మాసయ్య<br>బి. కాశీం తండ్రి బాలయ్య<br>బి. పార్వతి భర్త శివయ్య<br>బి. వంశీ తండ్రి నాగయ్య<br>బి. చిన్నయ్య తండ్రి పావయ్య<br>ఆర్. నార్య తండ్రి ధన్ సింగ్<br>ఆర్. చంద్రు తండ్రి ధన్ సింగ్<br>ఆర్. మత్రు తండ్రి వాచ్య<br>ఆర్. దాక్య తండ్రి ధన్ సింగ్<br>ఆర్. లాల్సింగ్ తండ్రి ధన్ సింగ్<br>ఆర్. మణెమ్మ భర్త మత్రు<br>నాగయ్య తండ్రి మాసయ్య<br>ఆర్. శాంతి భర్త మల్లేష్<br>ఆర్. ధర్మరాజు తండ్రి రెడ్య | 326 | 358 | 324 | 356 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 324 | పట్టా | మెట్ట | 0.18 | జి. కృష్ణారెడ్డి తండ్రి బాల్ రెడ్డి (0.02)<br>బస్వారెడ్డి తండ్రి మాసిరెడ్డి (0.16)<br>గుడిబండ బస్వారెడ్డి తండ్రి మాసిరెడ్డి<br>జి కృష్ణారెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>గుడిబండ లింగారెడ్డి తండ్రి మాసిరెడ్డి<br>గుడిబండ్ల రాజేంద్రరెడ్డి తండ్రి సాయిరెడ్డి<br>గుడిబండ్ల రామకృష్ణారెడ్డి తండ్రి సాయిరెడ్డి<br>మల్లెపల్లి రజిత భర్త శ్రీకాంత్రెడ్డి<br>గుడిబండ్ల గోపాల్రెడ్డి తండ్రి రామన్న<br>గుండిబండ లింగారెడ్డి తండ్రి మాసిరెడ్డి<br>గుడిబండ లీలావతమ్మ బర్త బస్వారెడ్డి<br>గుడిబండ బస్వారెడ్డి తండ్రి మాసిరెడ్డి<br>గుడిబండ్ల లక్ష్మి భర్త కృష్ణారెడ్డి<br>జి కృష్ణారెడ్డి తండ్రి బాల్రెడ్డి | 325 | 323 | 314 | 357 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 325 | పట్టా | తరి | 0.25 | కుమ్మరి సాగర్ తండ్రి ఐక్కయ్య<br>కుమ్మరి కిశోర్ తండ్రి యాదయ్య<br>కుమ్మరి పద్మమ్మ భర్త యాదయ్య (0.07)<br>జి.లీలావతి భర్త బస్వారెడ్డి (0.11)<br>జి. లింగారెడ్డి తండ్రి మాసిరెడ్డి<br>రేవయ్య తండ్రి రామశర్మ (0.07)<br>గుడిబండ్ల లక్ష్మి భర్త కృష్ణారెడ్డి<br>కుమ్మరి పద్మావతి భర్త యాదయ్య<br>వట్టిపాల సాగర్ తండ్రి ఐక్కయ్య<br>గుడిబండ్ల సుజాత భర్త మాసిరెడ్డి (0.07)<br>(0.11)<br>కుమ్మరి రుక్కమ్మ భర్త చిన్న బాల్రాం<br>మాగంటి వెంకటపవన్ కుమార్ తండ్రి వెంకటశివరామకృష్ణ<br>కుమ్మరి రామస్వామి తండ్రి రాములు<br>ఉప్పటూరి దుర్గ వెంకట పుల్లారావు తండ్రి సాంబశివరావు<br>కుమ్మరి బాలస్వామి తండ్రి రాములు<br>కుమ్మరి కొండయ్య తండ్రి రాములు<br>గుండిబండ లింగారెడ్డి తండ్రి మాసిరెడ్డి<br>జి కృష్ణారెడ్డి తండ్రి మాసిరెడ్డి<br>గుడిబండ్ల రాజేందర్ రెడ్డి తండ్రి సాయిరెడ్డి<br>గుడిబండ్ల రామకృష్ణారెడ్డి తండ్రి సాయిరెడ్డి<br>మల్లెపల్లి రజిత భర్త శ్రీకాంత్<br>గుడిబండ లీలావతమ్మ భర్త బస్వారెడ్డి<br>కుమ్మరి పెద్ద కృష్ణయ్య తండ్రి చిన్న రామయ్య | 275 | 324 | 299 | 326 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 276 | పట్టా | తరి | 0.06 | చాకలి రాములు తండ్రి చిన్న బాలయ్య<br>చాకలి మన్యం తండ్రి చిన్న బాలయ్య (0.06)<br>చాకలి అశోక్ తండ్రి పెద్ద<br>చాకలి నీలమ్మ భర్త వెంకటస్వామి<br>చాకలి సురేష్ తండ్రి రాములు<br>చాకలి రవికుమార్ తండ్రి మన్యం<br>వెంగల్ సంతోష్ కుమార్ తండ్రి కృష్ణ<br>ఆంజనేయులు సి తండ్రి చాములు<br>జి శ్రీశైలం తండ్రి చంద్రయ్య<br>జి రాజు తండ్రి కొండయ్య<br>గుడ్డనర్స శేఖర్ తండ్రి కొండయ్య<br>చాకలి చిన్న బాలయ్య తండ్రి బాలకిష్టయ్య<br>గుడ్డనర్స శంకరయ్య తండ్రి రాములు<br>పార్వతమ్మ భర్త ఊషన్న<br>ఆర్ సోని భర్త దీప్లా<br>గుడ్డనర్స పకీరయ్య తండ్రి పుల్లయ్య | 274 | 298 | 277 | 275 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 272 | పట్టా | తరి | 0.04 | ఎ. సుదర్శన్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>పి. నరెందర్ రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి<br>బి. తిరుపతిరెడ్డి తండ్రి వెంగల్ రెడ్డి<br>బాల్ రెడ్డి తండ్రి గాలెన్న<br>మిద్దె తిరుపతిరెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>మాదిరెడ్డి రాము తండ్రి శ్రీనివాస్ రెడ్డి (0.04)<br>బాలకిష్టయ్య తండ్రి లక్ష్మా రెడ్డి తండ్రి<br>శివరెడ్డి తండ్రి కొండయ్య<br>మాధవ రెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>పి. జయమ్మ భర్త కృష్ణా రెడ్డి<br>మాదిరెడ్డి రాఘవ రెడ్డి తండ్రి బాలకిష్టారెడ్డి<br>బీసం కృష్ణయ్య తండ్రి కొండయ్య<br>ఆల సుదర్శన్ రెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>ఆల బాల్రెడ్డి తండ్రి సాయిరెడ్డి<br>మాది రెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి బాలకిష్టారెడ్డి<br>పెద్దల మాదవ రెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>పుల్ల మణెమ్మ భర్త కొండారెడ్డి<br>బొల్లెద్దుల బాలకిష్టారెడ్డి తండ్రి వెంకటరామయ్య<br>బొల్లెద్దుల శేఖర్‌రెడ్డి తండ్రి పెద్ద వెంకటరామయ్య<br>బొల్లెద్దుల జయమ్మ భర్త లక్ష్మారెడ్డి<br>బొల్లెద్దుల హన్మాంతు తండ్రి నాగయ్య<br>బొల్లెద్దుల మాణిక్యమ్మ భర్త చిన్నయ్య<br>పోలాలు రామకృష్ణా రెడ్డి తండ్రి తీర్పతి రెడ్డి<br>పోలోలు అరుణమ్మ భర్త రామకృష్ణ<br>బొల్లెద్దుల కిష్టయ్య తండ్రి బాలయ్య<br>బొల్లెద్దుల బాల్ రెడ్డి తండ్రి కిష్టారెడ్డి | 271 | 273 | 179 | 326 | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 273 | పట్టా | తరి | 0.08 | ఎ. సుదర్శన్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>పి. నరెందర్ రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి<br>బి. తిరుపతిరెడ్డి తండ్రి వెంగల్ రెడ్డి<br>బాల్ రెడ్డి తండ్రి గాలెన్న<br>మిద్దె తిరుపతిరెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>మాదిరెడ్డి రాము తండ్రి శ్రీనివాస్ రెడ్డి (0.08)<br>బాలకిష్టయ్య తండ్రి లక్ష్మా రెడ్డి తండ్రి<br>శివరెడ్డి తండ్రి కొండయ్య<br>మాధవరెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>పి. జయమ్మ భర్త కృష్ణా రెడ్డి<br>మహేశ్వర్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి<br>మాది రెడ్డి రాఘవ రెడ్డి తండ్రి బాలకిష్టారెడ్డి<br>ఆల సుదర్శన్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>ఆల బాల్ రెడ్డి తండ్రి సాయి రెడ్డి<br>మాది రెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి బాలకిష్టారెడ్డి<br>బొల్లెద్దుల బాలకిష్టారెడ్డి తండ్రి వెంకట్రామయ్య<br>బొల్లెద్దుల శేఖర్ రెడ్డి తండ్రి పెద్ద వెంకట్రామయ్య<br>బొల్లెద్దుల పర్వత్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>బొల్లెద్దుల హన్మంతు తండ్రి నాగయ్య<br>పోలాలు రామకృష్ణారెడ్డి తండ్రి తిర్పతి రెడ్డి<br>పోలాలు అరుణమ్మ భర్త రామకృష్ణ<br>పుల్ల మణెమ్మ భర్త కొండా రెడ్డి<br>బొల్లెద్దుల కిష్టయ్య తండ్రి బాలయ్య<br>బొల్లెద్దుల బాల్ రెడ్డి తండ్రి కిష్టారెడ్డి | 272 | 274 | 277 | 326 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 274 | పట్టా | తరి | 0.06 | ఎ. సుదర్శన్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>పి. నరెందర్ రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి<br>బి. తిరుపతిరెడ్డి తండ్రి వెంగల్ రెడ్డి<br>బాల్ రెడ్డి తండ్రి గాలెన్న<br>మిద్దె తిరుపతిరెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>మాదిరెడ్డి రాము తండ్రి శ్రీనివాస్ రెడ్డి (0.06)<br>బాలకిష్టయ్య తండ్రి లక్ష్మా రెడ్డి తండ్రి<br>శివరెడ్డి తండ్రి కొండయ్య<br>మాధవరెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>పి. జయమ్మ భర్త కృష్ణారెడ్డి<br>మహేశ్వర్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి<br>ఆల సుదర్శన్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>ఆలా బాల్ రెడ్డి తండ్రి సాయిరెడ్డి<br>మాదిరెడ్డి రాఘవరెడ్డి తండ్రి బాలకిష్టారెడ్డి<br>మాదిరెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి తండ్రి బాలకిష్టా రెడ్డి<br>పుల్ల మణెమ్మ భర్త కొండారెడ్డి<br>బొల్లెద్దుల శేఖర్‌రెడ్డి తండ్రి పెద్ద వెంకటరామయ్య<br>బొల్లెద్దుల బాలకిష్టారెడ్డి తండ్రి వెంకట్రామయ్య<br>బొల్లెద్దుల పర్వత్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>బొల్లెద్దుల జయమ్మ భర్త లక్ష్మా రెడ్డి | 273 | 275 | 277 | 326 | లేవు | లేవు | లేవు | లేవు |
| 12 | 277 | పట్టా | తరి | 0.03 | ఎ. సుదర్శన్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>పి. నరెందర్ రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి<br>బి. తిరుపతిరెడ్డి తండ్రి వెంగల్ రెడ్డి<br>బాల్ రెడ్డి తండ్రి గాలెన్న<br>మిద్దె తిరుపతిరెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>మాదిరెడ్డి రాము తండ్రి శ్రీనివాస్ రెడ్డి<br>బాలకిష్టయ్య తండ్రి లక్ష్మారెడ్డి తండ్రి (0.03)<br>శివరెడ్డి తండ్రి కొండయ్య<br>మాధవరెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>పి. జయమ్మ భర్త కృష్ణారెడ్డి<br>మహేశ్వర్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి<br>ఆల సుదర్శన్రెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>ఆల బాల్రెడ్డి తండ్రి సాయిరెడ్డి<br>మాదిరెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి బాలకిష్టారెడ్డి<br>మాదిరెడ్డి రాఘవరెడ్డి తండ్రి బాలకిష్టారెడ్డి<br>బొల్లెద్దుల పర్వత్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>బొల్లెద్దుల శేఖర్ రెడ్డి తండ్రి పెద్ద వెంకట్రామయ్య<br>బొల్లెద్దుల జయమ్మ భర్త లక్ష్మా రెడ్డి<br>పెద్దాల మాదవరెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>పోలాలు రామకృష్ణారెడ్డి తండ్రి తిర్పతి రెడ్డి<br>పోలాలు అరుణమ్మ భర్త రామకృష్ణ<br>పుల్ల మణెమ్మ భర్త కొండారెడ్డి<br>బొల్లెద్దుల బాల్రెడ్డి తండ్రి కిష్టారెడ్డి | 272 | 298 | 278 | 273 | లేవు | లేవు | లేవు | లేవు |
| 13 | 270 | పట్టా | తరి | 0.02 | మాదిరెడ్డి లక్ష్మి భర్త శ్రీనివాస్ రెడ్డి (0.02)<br>పోతుల పర్వత్ రెడ్డి తండ్రి నాగి రెడ్డి<br>మాదిరెడ్డి రామకిష్టారెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి | 269 | 271 | 265 | 563/2 | లేవు | లేవు | లేవు | లేవు |
| 14 | 271 | పట్టా | తరి | 0.05 | మాది రెడ్డి రామకిష్టారెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి (0.02 1/2)<br>పోతుల పర్వత్ రెడ్డి తండ్రి నాగి రెడ్డి (0.02 1/2)<br>మాదిరెడ్డి లక్ష్మి భర్త శ్రీనివాస్ రెడ్డి | 270 | 272 | 280 | 563/2 | లేవు | లేవు | లేవు | లేవు |
| 15 | 265 | పట్టా | తరి | 0.09 | బి. రఘునాథ్ రెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి<br>ఆర్. రాజవర్ధన్ రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి<br>బి. పెద్ద శేఖర్ రెడ్డి తండ్రి వెంకటరమణ రెడ్డి<br>బి.చిన్న శేఖర్ రెడ్డి తండ్రి<br>బి. పర్వత్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>ఎ. సుదర్శన్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>పి. నరెందర్ రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి<br>బి. తిరుపతిరెడ్డి తండ్రి వెంగల్ రెడ్డి<br>బాల్ రెడ్డి తండ్రి గాలెన్న<br>మిద్దె తిరుపతిరెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>మాదిరెడ్డి రాము తండ్రి శ్రీనివాస్ రెడ్డి (0.09)<br>బాలకిష్టయ్య తండ్రి లక్ష్మా రెడ్డి తండ్రి<br>శివరెడ్డి తండ్రి కొండయ్య<br>మాధవరెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>బి. శేఖర్ రెడ్డి తండ్రి పెద్ద వెంకటరామయ్య<br>మహేశ్వర్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి<br>జి. బాల్ రెడ్డి తండ్రి గాల్ రెడ్డి<br>జి. ప్రభాకర్ రెడ్డి తండ్రి గాల్ రెడ్డి<br>ఆల సుదర్శన్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>ఆర్. శేఖర్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>యం. బాల్ రెడ్డి తండ్రి రామన్న<br>యం. వెంకటరెడ్డి తండ్రి బాలకిష్టారెడ్డి<br>యం. తిరుపతిరెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>యం. చంద్రశేఖర్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>యం. రాఘవరెడ్డి తండ్రి బాలకిష్టారెడ్డి<br>బి. సంతోష్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి<br>బి. తిరుపతిరెడ్డి తండ్రి ఎంగన్న<br>పి. రాంరెడ్డి తండ్రి పి. కృష్ణారెడ్డి<br>బి. యాదమ్మ భర్త వెంకట రెడ్డి<br>జి. రాంరెడ్డి తండ్రి సాయిరెడ్డి<br>బి. శేఖర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి<br>పి. పార్వతిరెడ్డి భర్త నాగి రెడ్డి<br>యం. రామకిష్టారెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి<br>పి. రామకృష్ణ రెడ్డి తండ్రి రామకృష్ణ<br>బి. రేవతి భర్త శివ రెడ్డి | 266 | 280 | 264 | 270 | లేవు | లేవు | లేవు | లేవు |
| 16 | 264 | పట్టా | తరి | 0.08 | మిద్దె తిర్పతిరెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>మాదిరెడ్డి రాము తండ్రి శ్రీనివాస్ రెడ్డి<br>బాలకిష్టయ్య తండ్రి లక్ష్మా రెడ్డి తండ్రి (0.08)<br>శివరెడ్డి తండ్రి కొండయ్య<br>మాధవ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>మహేశ్వర్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి<br>గద్దంపల్లి ప్రభాకర్ రెడ్డి తండ్రి గాల్రెడ్డి<br>మిద్ద చంద్రశేఖర్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>మాదిరెడ్డి రాఘవరెడ్డి తండ్రి బాలకిష్టారెడ్డి<br>బొల్లెద్దుల రఘునాథ్‌రెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి<br>బొల్లెద్దుల యాదమ్మభర్త వెంకట్ రెడ్డి<br>బొల్లెద్దుల సందీప్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి<br>మాదిరెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి బాలకిష్టారెడ్డి<br>బొల్లెద్దుల మణెమ్మ భర్త వెంకట్రెడ్డి<br>మాదిరెడ్డి రాంచంద్రమ్మ భర్త రాంరెడ్డి<br>బొల్లెద్దుల ప్రభాకర్ రెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి<br>బొల్లెద్దుల రేవతి భర్త శివ రెడ్డి<br>పోతుల రాంరెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి<br>రామన్నగారి మణెమ్మ భర్త గోపాల్రెడ్డి<br>రామన్నగారి శేఖర్ రెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>పోతుల పార్వతిరెడ్డి తండ్రి నాగిరెడ్డి<br>మాది రెడ్డి రామకృష్ణా రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి<br>బొల్లెద్దుల తీర్పతి రెడ్డి తండ్రి ఎంగన్న<br>పోలాలు రామకృష్ణారెడ్డి తండ్రి తిర్పతి రెడ్డి<br>పోలోలు అరుణమ్మ భర్త రామకృష్ణ | 266 | 280 | 263 | 265 | లేవు | లేవు | లేవు | లేవు |
| 17 | 263 | పట్టా | తరి | 0.05 | ఆల సుదర్శన్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>పి. నరెందర్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి<br>బి. తిరుపతి రెడ్డి తండ్రి వెంగల్ రెడ్డి (0.05)<br>బాల్ రెడ్డి తండ్రి గాలెన్న<br>మహేశ్వర్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి<br>గుండ్లపల్లి జగన్ రెడ్డి తండ్రి గాల్రెడ్డి<br>ఆల సుదర్శన్ రెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>మిద్ద తిర్పతి రెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>మాదిరెడ్డి రాఘవరెడ్డి తండ్రి బాలకిష్టారెడ్డి<br>బొల్లెద్దుల రఘునాథ్ రెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి<br>రాయన్నగారి శివ రెడ్డి తండ్రి పాపిరెడ్డి<br>మాదిరెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి బాలకిష్టారెడ్డి<br>మిద్దెచంద్రశేఖర్ రెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>బొల్లెద్దుల మణెమ్మ భర్త వెంకట్రెడ్డి<br>రాయన్నగారి శేఖర్రెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>గుండ్లపల్లి రాంరెడ్డి తండ్రి సాయిరెడ్డి<br>రామన్నగారి మణెమ్మ భర్త గోపాల్రెడ్డి<br>బొల్లెద్దుల రేవతి భర్త శివరెడ్డి<br>పి జయమ్మ భర్త కృష్ణా రెడ్డి<br>బొల్లెద్దుల యాదమ్మ భర్త వెంకట్ రెడ్డి<br>బొల్లెద్దుల తీర్పతి రెడ్డి తండ్రి ఎంగన్న<br>పోతుల పార్వతిరెడ్డి తండ్రి నాగిరెడ్డి<br>మాది రెడ్డి రామకృష్ణా రెడ్డి తండ్రి శ్రీనివాసరెడ్డి<br>మిద్దె శ్యాంసుందర్ రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి<br>పోలాలి రామకృష్ణారెడ్డి తండ్రి తీర్పతి రెడ్డి<br>పోలాలు అరుణమ్మ భర్త రామకృష్ణ | 266 | 281 | 262 | 264 | లేవు | లేవు | లేవు | లేవు |
| 18 | 259 | పట్టా | తరి | 0.08 | మిద్దె సుధాకర్ రెడ్డి తండ్రి బసిరెడ్డి చెన్నారెడ్డి తండ్రి బసిరెడ్డి (0.08) ఇతరులు<br>బి. నారాయణ రెడ్డి తండ్రి చెన్నయ్య<br>బి. రామేశ్వరమ్మ భర్త రాంరెడ్డి<br>బి. చెన్నారెడ్డి తండ్రి చెన్నారెడ్డి<br>బి. సుదర్శన్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి<br>బి. కృష్ణారెడ్డి తండ్రి భూరెడ్డి<br>బి. యం. శ్యాముల్ రెడ్డి తండ్రి సుధాకర్‌రెడ్డి<br>యం. శ్రీనివాస్ రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి<br>బి. వెంకటరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>బి. కొండారెడ్డి తండ్రి రాంచంద్రయ్య<br>బి. శివరెడ్డి తండ్రి సాయిరెడ్డి<br>బి. రవీల భర్త కృష్ణారెడ్డి<br>బి. సాయిరెడ్డి తండ్రి సంజన్న<br>జి. ప్రత్యూష భర్త బస్వారెడ్డి<br>బి. వసంత భర్త సుధర్శన్ రెడ్డి<br>బి. బాల్ రెడ్డి తండ్రి నారాయణ<br>బి. నారాయణమ్మ భర్త చెన్నరెడ్డి<br>బి. చెన్నారెడ్డి తండ్రి బాసి రెడ్డి<br>బి. మణెమ్మ భర్త వెంకట రెడ్డి<br>కె. యాదమ్మ భర్త జనార్ధన్ రెడ్డి<br>బి. లక్ష్మారెడ్డి తండ్రి ఐక్కయ్య<br>బి. వెంకటరెడ్డి తండ్రి రామచంద్రయ్య<br>బి. కొండారెడ్డి తండ్రి రామచంద్రయ్య<br>బి. సుమిత్ర భర్త శేఖర్ రెడ్డి<br>బి. జనార్ధన్ రెడ్డి తండ్రి సంజన్న<br>బి. వెంకట రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>బి. సుధర్శన్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>బి. తిరుపతిరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>బి. కాంతారెడ్డి తండ్రి కిష్టారెడ్డి<br>జి. బస్వారెడ్డి తండ్రి మాసిరెడ్డి<br>యం. తిరుపతిరెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>యం. చంద్రశేఖర్ రెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>యం. శ్యాంసుందర్ రెడ్డి తండ్రి సుధాకర్<br>యం. రాంరెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి<br>బి. రాములమ్మ భర్త జనార్ధన్ రెడ్డి | 266 | 281 | 262 | 264 | లేవు | లేవు | లేవు | లేవు |
| 19 | 262 | పట్టా | తరి | 0.06 | రఘునాథ్ రెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి<br>రాజవర్ధన్ రెడ్డి తండ్రి నర్సింహా రెడ్డి<br>శేఖర్ రెడ్డి తండ్రి<br>బి. పెద్ద శేఖర్ రెడ్డి తండ్రి పెద్ద వెంకటరామయ్య<br>బి. పర్వత్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.06)<br>ఆల సుదర్శన్ రెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>మహేశ్వర్ రెడ్డి తండ్రి శేఖర్రెడ్డి<br>రాయన్నగారి శివ రెడ్డి తండ్రి పాపిరెడ్డి<br>బొల్లెద్దుల రఘునాథరెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి<br>రాయన్నగారి సువర్ణ భర్త పాపిరెడ్డి<br>బొల్లెద్దుల శేఖరెడ్డి తండ్రి పెద్ద వెంకట్రామయ్య<br>మిద్దె తీర్పతిరెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>పి జయమ్మ భర్త కృష్ణా రెడ్డి<br>రాయన్నగారి శేఖర్ రెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>గుండ్లపల్లి రాంరెడ్డి తండ్రి సాయిరెడ్డి<br>పోతుల బాలకిష్టమ్మ భర్త రామన్న<br>రయన్నగారి గోపాల్ రెడ్డి తండ్రి రాంరెడ్డి<br>పి తీర్పతమ్మ భర్త లక్ష్మారెడ్డి<br>మిద్దె శ్యాంసుందర్ రెడ్డి తండ్రి సుదాకర్ రెడ్డి | 56/1 | 258 | 261 | 263 | లేవు | లేవు | లేవు | లేవు |
| 20 | 261 | పట్టా | తరి | 0.08 | మిద్దె సుధాకర్ రెడ్డి తండ్రి బసిరెడ్డి చెన్నారెడ్డి తండ్రి బసిరెడ్డి (0.08) ఇతరులు<br>బొల్లెద్దుల జనార్ధన్ రెడ్డి తండ్రి సంజన్న<br>బసిరెడ్డి నారాయణరెడ్డి తండ్రి చెన్నయ్య<br>బొల్లెద్దుల కృష్ణారెడ్డి తండ్రి భూరెడ్డి<br>బి రామేశ్వరమ్మ భర్త రాంరెడ్డి<br>మిద్దె శ్యాముల్ రెడ్డి తండ్రి సుదాకర్ రెడ్డి<br>బాలకిష్టమ్మ భర్త రాం రెడ్డి<br>కె యాదమ్మ భర్త కె జనార్ధన్ రెడ్డి<br>బొల్లెద్దుల కొండారెడ్డి తండ్రి రాంచంద్రయ్య<br>బొల్లెద్దుల సాయిరెడ్డి తండ్రి జంపన్న<br>బొల్లెద్దుల కలావతమ్మ భర్త సాయిరెడ్డి<br>బొల్లెద్దుల రావీలా భర్త కృష్ణారెడ్డి<br>బొల్లెద్దుల మణెమ్మ<br>బొల్లెద్దుల నారాయణ రెడ్డి తండ్రి చెన్నారెడ్డి<br>భర్త వెంకట్రెడ్డి<br>గుడిబండ ప్రత్యూష భర్త బస్వా రెడ్డి<br>బొల్లెద్దుల వసంత భర్త సుదర్శన్ రెడ్డి<br>బొల్లెద్దుల వెంకట్రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>బసిరెడ్డి చెన్నారెడ్డి తండ్రి బాసిరెడ్డి<br>బసిరెడ్డి నారాయణమ్మ భర్త చెన్నారెడ్డి<br>బొల్లెద్దుల లక్ష్మారెడ్డి తండ్రి ఐక్కయ్య<br>బొల్లెద్దుల చెన్నారెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి<br>బొల్లెద్దుల వెంకట్రెడ్డి తండ్రి రాంచంద్రయ్య<br>బొల్లెద్దుల సుదర్శన్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>బొల్లెద్దుల శేఖర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి<br>బొల్లెద్దుల తీర్పతి రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>బొల్లెద్దుల తీర్పతి రెడ్డి తండ్రి చిన్నారెడ్డి<br>బొల్లెద్దుల సుదర్శన్ రెడ్డి తండ్రి వెంకట్రెడ్డి<br>మిద్ద చంద్రశేఖర్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>మిద్ద తిర్పతి రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>మిద్ద శ్రీనివాస్ రెడ్డి తండ్రి సుదాకర్ రెడ్డి<br>గుడిబండ బస్వారెడ్డి తండ్రి మాసిరెడ్డి<br>బొల్లెద్దుల రాములమ్మ భర్త జనార్ధన్ రెడ్డి<br>మిద్ద రాంరెడ్డి తండ్రి సుదాకర్ రెడ్డి | 56/1 | 258 | 260 | 262 | లేవు | లేవు | లేవు | లేవు |
| 21 | 260 | పట్టా | తరి | 0.06 | మిద్దె సుధాకర్ రెడ్డి తండ్రి బసిరెడ్డి చెన్నారెడ్డి తండ్రి బసిరెడ్డి (0.06) ఇతరులు<br>మిద్దె శ్యాముల్ రెడ్డి తండ్రి సుదాకర్ రెడ్డి<br>బసిరెడ్డి నారాయణ రెడ్డి తండ్రి చెన్నయ్య<br>బొల్లెద్దుల వెంకట్రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>బి రామేశ్వరమ్మ భర్త రాంరెడ్డి<br>మిద్ద శ్రీనివాస్ రెడ్డి తండ్రి సుదాకర్ రెడ్డి<br>బి రామేశ్వరమ్మ భర్త రాంరెడ్డి<br>బొల్లెద్దుల కళావతమ్మ భర్త సాయిరెడ్డి<br>బొల్లెద్దుల కొండారెడ్డి తండ్రి రాంచంద్రయ్య<br>బొల్లెద్దుల మణెమ్మ భర్త వెంకట్ రెడ్డి<br>గుడిబండ బస్వారెడ్డి తండ్రి మాసిరెడ్డి<br>బొల్లెద్దుల రావీల భర్త కృష్ణారెడ్డి<br>గుడిబండ ప్రత్యూష భర్త బస్వారెడ్డి<br>బొల్లెద్దుల చెన్నారెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి<br>బొల్లెద్దుల వసంత భర్త సుదర్శన్ రెడ్డి<br>బసిరెడ్డి నారాయణమ్మ భర్త చెన్నారెడ్డి<br>బొల్లెద్దుల వెంకట్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>బొల్లెద్దుల సుదర్శన్ రెడ్డి తండ్రి వెంకట్రెడ్డి<br>బసిరెడ్డి చెన్నారెడ్డి తండ్రి బాసిరెడ్డి<br>బొల్లెద్దుల లక్ష్మారెడ్డి తండ్రి ఐక్కయ్య<br>కె యాదమ్మ భర్త జనార్ధన్ రెడ్డి<br>బొల్లెద్దుల వెంకట్రెడ్డి తండ్రి రాంచంద్రయ్య<br>బొల్లెద్దుల కృష్ణా రెడ్డి తండ్రి భూరెడ్డి<br>బొల్లెద్దుల సుమిత్ర భర్త శేఖర్ రెడ్డి<br>మిద్ద తీర్పతిరెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>మిద్దె శ్యాంసుందర్ రెడ్డి తండ్రి సుదాకర్ రెడ్డి<br>మిద్ద చంద్రశేఖర్ రెడ్డి తండ్రి బాల్రెడ్డి<br>బొల్లెద్దుల రాములమ్మ భర్త జనార్ధన్ రెడ్డి | 56/1 | 258 | 259 | 261 | లేవు | లేవు | లేవు | లేవు |
| 22 | 275 | పట్టా | తరి | 0.01 | చాకలి రాములు తండ్రి చిన్న బాలయ్య<br>చాకలి మన్యం తండ్రి చిన్న బాలయ్య<br>చాకలి అశోక్ తండ్రి పెద్ద బాలయ్య<br>ఇతరులు (0.01)<br>లింగాల నాగమ్మ బర్త నాగన్న<br>పోరంబోకు | 274 | 325 | 276 | 326 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తము | | 6.15 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూంలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూ లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-
స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్

సం/-
అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్

సం/-
జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO NO. 1153/LA/PP/Advt/Pub/2025-26




# బ్రిటన్ టీనేజర్లకు సోషల్ మీడియా బ్యాన్

## ఈ ఏడాది చివరిలో అమలు




**లండన్:** బ్రిటన్‌లో 16 ఏళ్ళ లోపు వయసుగల టీనేజర్లకు సోషల్ మీడియాను నిషేధించే విషయాన్ని దేశ ప్రధానమంత్రి కీవ్ స్టార్‌మర్ పరిశీలిస్తున్నారు. బహుశా ఈ ఏడాది చివరి నాటికి ఈ సోషల్ మీడియా ఆన్ లైన్ యాక్టివిటీపై నిషేధం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా టీనేజర్లకు సోషల్ మీడియాను నిషేధించిన విధంగానే రాబోయే రోజుల్లో ముమ్మర సంప్రదింపుల తర్వాత ప్రభుత్వం కేవలం నెలల వ్యవధిలోనే గట్టి నిర్ణయాన్ని అమలులోకి తెస్తుందని స్టార్‌మర్ అన్నారు.
గ్రోక్ అవినీతి బాగోతంతోపాటు ప్రస్తుతం ఎప్‌స్టీన్ ఫైల్స్ వల్ల అపప్రథకు గురైన స్టార్‌మర్ ప్రభుత్వం జనరంజక విధానాలను ముందుకు తెచ్చేందుకు ప్రత్యామ్నాయంగా ఎన్నుకుంది. ఇందులో భాగంగా లేబర్‌పార్టీ ఈ ప్రతిపాదన ముందుకు తెచ్చింది. ఇప్పటికే బ్రిటన్‌లో యువతీ యువకులు కృత్రిమ మేధ ఆన్‌లైన్ ఉపకరణాల ద్వారా ఆహార నియమాలను అనూహ్యంగా పాటిస్తున్నారు. రోజుకు శరీరాన్ని బట్టి 1400 నుండి 1800 క్యాలరీల ఆహారాన్ని తీసుకోవాల్సి ఉండగా వారంతా అత్యంత ప్రమాదకరమైన పద్ధతుల్లో రోజుకు కేవలం 600 క్యాలరీల ఆహారం మాత్రమే తీసుకునే పరిస్థితులు వచ్చాయని, ఈ ప్రమాదాన్ని నివారించేందుకు ప్రధానమంత్రి కొత్త ప్రతిపాదన తెచ్చారని వర్గాలు తెలిపాయి. కృత్రిమ మేధ, గ్రోక్, ఛాట్ జిపిటి వంటివన్నీ యువతీ యువకుల వయోభేదాలు, వారి ఎత్తు–బరువు కొలమానాలను ఎంత మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా, ఎలాంటి తనిఖీలు లేకుండా ఇష్టానుసారంగా రోజుకు 1000 క్యాలరీల నుండి కేవలం 600 క్యాలరీల వరకూ మాత్రమే ఆహారం తీసుకోవాలనే సలహాలు ఇవ్వడం ప్రమాదకరంగా మారిందన్నారు. విర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్కులను కూడా పిల్లలు ఆశ్రయించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్టార్‌మర్ ప్రభుత్వం ప్రతిపాదించింది. వారికి ఆన్‌లైన్‌లో పోర్నోగ్రఫీ, లైంగికపరమైన యాప్‌లను అందుబాటులోకి రానీయకుండా చేయాలని కూడా ఆలోచిస్తోంది.

# చర్చలు విఫలమైతే ఇజ్రాయెల్ దాడులకు మద్దతు

## నేడు జెనీవాలో కీలక సమావేశం



**జెనీవా:** అమెరికా బెదిరింపులు, ఇజ్రాయెల్ విమర్శలు, ఇరాన్ షరతులమధ్య జెనీవాలో మంగళవారం అణు సమస్య పరిష్కారంపై చర్చలు ప్రారంభం కానున్నాయి. అమెరికా గనుక తమ దేశంపై ఆంక్షలు ఎత్తివేస్తే చర్చల్లో కొన్ని మినహాయింపులు పాటించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఆంక్షలు ఎత్తివేస్తే పరస్పర ఆర్థిక ప్రయోజనాలతో కూడిన ఒక ఒప్పందం చేసుకోవడానికి పట్టువిడుపుల ధోరణితో ఉన్నట్లు ఇరాన్ విజ్ఞప్తి చేసింది. మరోవైపు ఇరాన్ తన అణుకార్యక్రమాన్ని పూర్తిగా విరమించాలని ఇజ్రాయెల్ డిమాండ్ చేస్తున్నది. ఇరాన్‌తో ఒప్పందం చేసుకోవడాన్ని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహూ తిరస్కరిస్తున్నారు. ఇదిలా ఉండగా, చర్చలతో సంబంధం లేకుండా ఇరాన్‌పై ఆపరేషన్‌కు అమెరికా సైన్యం సన్నాహాలు చేస్తూ సిద్ధం అవుతోంది. అమెరికా–ఇరాన్ గనుక ఒక ఒప్పందానికి రావడంలో విఫలమైతే ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేసే దాడులకు మద్దతు ఇస్తామని డోనాల్డ్ ట్రంప్ గడచిన డిసెంబరులోనే ప్రతిపాదించినట్లు సిబిఎస్ న్యూస్ ఇద్దరు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ సోమవారం ప్రకటించింది. అమెరికా విదేశీమంత్రి మార్కో రుబియో, నెతన్యాహూ కూడా ఈ చర్చలు విఫలమవుతాయంటూ ముందుగానే సంకేతాలు ఇస్తున్నారు. ఈ వాతావరణం చూస్తుంటే చర్చలు విఫలం కావాలని అమెరికా–ఇజ్రాయెల్ ఉద్దేశపూర్వకంగా కోరుకుంటున్నట్లు కనిపిస్తున్నది. చర్చలు విఫలమయ్యే అవకాశాలు ఉన్నాయని రుబియో అన్నారు. చర్చలను చాలా సన్నిహితంగా పరిశీలించేందుకు ట్రంప్ కట్టుబడి ఉన్నారని చెప్పారు.
ఎనిమిది నెలలక్రితం ఇరాన్‌పై ఇజ్రాయెల్–అమెరికా దాడులు చేసిన తర్వాత మళ్ళీ ఇప్పుడు ఇజ్రాయెల్ దాడులకు అమెరికా మద్దతు ఇచ్చే అంశంపై చర్చ తాజాగా వార్తల్లోకి వచ్చింది. ఇంతకుముందు ఇజ్రాయెల్ దాడుల తర్వాత అమెరికా కూడా నేరుగా ఈ దాడుల్లో భాగస్వామ్యం పంచుకుంది. ఈసారి చర్చలు విఫలమైతే ఇజ్రాయెల్ దాడులకు పరోక్ష సహాయం అందిస్తుందని సిబిఎస్ తెలిపింది. గగన మార్గంలో ఉండగానే యుద్ధ విమానాలు తిరిగి ఇంధనం నింపుకోవడానికి, పొరుగున సరిహద్దు దేశాల గగన ప్రాంతాలను స్వేచ్ఛగా ఉపయోగించుకోవడానికి తన పరపతిని అమెరికా ఉపయోగించి ఇజ్రాయెల్‌కు సహకారం అందజేస్తుంది. కానీ ఇప్పటికే ఇరాన్ చుట్టుపక్కల పశ్చిమ ఆసియాలో అనేక దేశాలు మాత్రం తమ తమ గగన తాలను యుద్ధ అవసరాలకు ఉపయోగించడానికి అనుమతించేదిలేదని ఇప్పటికే స్పష్టం చేశాయి. ఇదిలా ఉండగా జెనీవాలో మంగళవారం రెండో విడత చర్చల్లో పాల్గొనేందుకు ఇరాన్ తరపున అధికార ప్రతినిధి, ఆ దేశ విదేశీ మంత్రి అబ్బాస్ ఆరాఘ్చి జెనీవా చేరుకున్నారు. ఐఎఇఎ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. అమెరికా తరపున ట్రంప్ ప్రతినిధులు స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నెర్, ఇతర దౌత్య సహాయకులు పాల్గొంటారు.గత ఏడాది డిసెంబరు నెలాఖరులో ఇరాన్‌లో హింసాత్మక అల్లర్లు ప్రారంభమైన తర్వాత వేలాదిమంది హతులయ్యారు. దీంతో ఇరాన్‌ను అమెరికా బెదిరించింది. ఒమన్ రాజధాని మస్కట్‌లో ఇంతకుముందు మొదటి విడత చర్చలు మధ్యవర్తుల సాయంతో జరిగాయి. ఇప్పుడు మరోసారి చర్చలు జరుగుతాయి.

# హమాస్ నిరాయుధీకరణకు 60 రోజులు గడువు

## కాదంటే మళ్ళీ యుద్ధంలోకి ఇజ్రాయెల్



**జెరూసలెం :** అమెరికా ప్రతిపాదించిన గాజా శాంతి ప్రణాళిక ఒప్పందం ప్రకారం హమాస్ ఉగ్రవాద సంస్థ ఆయుధాలు వదిలిపెట్టడానికి 60 రోజులు మాత్రమే గడువు ఉంటుందని, ఈ లోపు వారు ఆయుధాలు వదిలివెళ్ళకపోతే తిరిగి గాజా యుద్ధంలోకి ప్రవేశిస్తామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహూ సీనియర్ సలహాదారుడు, క్యాబినెట్ కార్యదర్శి యోస్సీ ఫుచ్స్ హెచ్చరించారు.జెరూసలెంలో బెషెవా గ్రూపు సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ, హమాస్ నిరాయుధీకరణకు ట్రంప్ పాలనావ్యవస్థ 60 రోజులు గడువు అడిగిందని, ఈ గడువును తాము గౌరవిస్తున్నామని అన్నారు. ఈ నిరాయుధీకరణ సమయంలో హమాస్ తమ వద్ద ఉన్న రైఫిల్స్ సహా యావత్ ఆయుధాలను వదులుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. హమాస్ వద్ద ఉన్న ఎ.కె.–47 రైఫిల్స్ అన్నింటినీ వారు వదులుకోవాల్సి ఉందని, ఈ గడువు అమలు ప్రారంభ తేదీ ఎప్పుడు అనే విషయం వచ్చే గురువారం జరిగే గాజా శాంతి మండలి తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఈ ప్రతిపాదన అమలు జరిగితే ఎంతో బాగుంటుందని, లేకపోతే ఇజ్రాయెల్ సైనిక దళం (ఐడిఎఫ్) రంగంలోకి దిగి ఈ ప్రక్రియను పూర్తిచేయాల్సి వస్తుందని అన్నారు. జూన్‌లో జరిగే ఇజ్రాయెల్ ఎన్నికల కంటే ముందుగానే హమాస్ తన ఆయుధాలను వదులుకోవాల్సి ఉంటుందని, లేకపోతే ఐడిఎఫ్ రంగంలోకి దిగి ఉద్ధృతంగా తనదైన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వస్తుందని అన్నారు. తాము సైనికంగా రంగంలోకి దిగితే వ్యూహాత్మకంగా ఇంకా ధ్వంసం చేయాల్సిన గాజాలోని సొరంగాలు కూడా చాలా ఉన్నాయని అన్నారు.

# బ్రిటన్–కెనడా వ్యాపారులు, పర్యాటకులకు నేటి నుండి చైనాకు వీసాలేని ప్రయాణాలు

**బీజింగ్:** బ్రిటన్, కెనడా దేశీయులు నేటి నుండి చైనాకు వీసా లేకుండా ఉచిత ప్రయాణాలు ప్రారంభించారు. ఆ రెండు దేశాలతో చైనా చేసుకున్న ఒప్పందాలలో భాగంగా బ్రిటన్, కెనడా దేశాల వ్యాపారులు, యాత్రికులు స్వల్పకాల వ్యవధి పర్యటనల నిమిత్తం చైనాలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు మొదలయ్యాయి. ప్రపంచదేశాలతో తన మైత్రీ బంధాన్ని పటిష్టం చేసుకోవడంలో భాగంగా ఇప్పటికే చైనా పలు దేశాలకు ఇలాంటి ఆఫర్ ఇచ్చింది. కెనడా ప్రజలకు వీసా అవసరం లేకుండా ఉచితంగా చైనాలో స్వల్పకాలిక ప్రయాణ రాకపోకలు సాగించడానికి చైనా ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిన తర్వాత కెనడా విదేశీమంత్రిఅనితా ఆనంద్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, ఈ చర్యవల్ల ఇరుదేశాలమధ్యా వ్యాపార సంబంధాలవిస్తృతికి, ప్రజల మధ్య చాలా సులభంగా ఆదానప్రదానాలు కొనసాగడానికి వీలు కలుగుతుందని అన్నారు. బీజింగ్‌లో ఉన్న కెనడా దౌత్యకార్యాలయం ఈ సందేశాన్ని అధికారికంగా మళ్ళీ అందుబాటులోకి తెచ్చింది. చైనాలో కెనడా దౌత్యవేత్త జెన్నిఫర్ మే సోషల్ మీడియా ద్వారా చైనా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా వచ్చే బుధవారం నుండి సరిహద్దు రాకపోకలు కూడా ప్రారంభించాలని నిర్ణయించారు. ఆర్డనరీ వీసా ఉన్న కెనడా, బ్రిటన్ వ్యాపారులకు 30 రోజులపాటు ఆంక్షలు లేని పర్యటనలు ఉంటాయి. ఈ విధానం ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీ వరకూ అమలులో ఉంటుంది.

# ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో 300 మంది సెలబ్రిటీల పేర్లు విడుదల



**వాషింగ్టన్:** అమెరికా ఫైనాన్సియర్, లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్ రహస్యంగా దాచిపెట్టిన అన్నిఫైళ్ళనూ చట్టబద్ధంగా పూర్తిగా విడుదల చేసినట్లు అమెరికా అటార్నీ పామ్ బాండీ ప్రకటించారు. మొత్తంగా 300 మంది సెలబ్రిటీల పేర్లను డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డిఓజె) విడుదల చేసింది. లక్షలాదిపత్రాలు, వేలాది వీడియోలు, ఫోటోలను డిఓజె విడుదల చేసింది. అనేకమంది రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, హాలీవుడ్ ప్రముఖులు, మ్యూజీషియన్లు ఈ ఫైళ్ళల్లో, ఫోటోల్లో, వీడియోల్లో దొరికిపోయారు. డోనాల్డ్ ట్రంప్, బిల్‌క్లింటన్, హిల్లరీ క్లింటన్, ట్రంప్ మాజీ సలహాదారు స్టీవ్ బానన్, వైట్‌హౌస్ మాజీ కౌన్సెలర్ కౌథీ రూమ్లెర్, వ్యాపార దిగ్గజం లెస్ వెక్సనర్ లాంటివారంతా ఉన్నారు. వీరిలో చాలామంది జెఫ్రీతో లేదా అతడి సహచరుడు మాక్స్‌వెల్‌తో ప్రత్యక్ష సంబంధాలు,పరోక్ష సంబంధాలు కొనసాగించారు. ఐతే చాలామంది ఎప్‌స్టీన్, మాక్స్‌వెల్‌లతో సంబంధాలు కొనసాగించినప్పటికీ వారిలో చాలామంది నేరాలలో భాగంగా లేరని, కేవలం సంబంధాలు కలిగిఉన్నారని, ఈ కేసులో ఎప్‌స్టీన్, మాక్స్‌వెల్ ప్రధాన నేరస్థులుగా ఉన్నారని కాంగ్రెస్‌కు డిఓజె లేఖలో తెలిపింది. వారి జాబితాను డిఓజె కాంగ్రెస్‌కు వంపింది.

## ఫలితాలొచ్చాయ్ (మూడో పేజీ తరువాయి)

మహిత్ (ఎపి), శుభమ్ కుమార్ (బిహార్), కబీర్ చిల్లార్ (రాజస్థాన్), చిరంజీబ్ కర్ (రాజస్థాన్), భవేశ్ పాత్రా (ఒడిశా), అనయ్ జైన్ (హర్యానా), అర్నవ్ గౌతమ్ (రాజస్థాన్), పసల మోహిత్ (ఎపి), మాధవ్ వైరాదియా (మహారాష్ట్ర), పురోహిత్ నిమయ్ (గుజరాత్), వివాన్ శరద్ మహిశ్వరి (తెలంగాణ) ఉన్నారు. పసల మోహిత్, వివాన్ శరద్ మహిశ్వరి 100 పర్సంటైల్ స్కోరుతో జనరల్ కేటగిరీలో టాపర్లుగా నిలవగా.. నరేంద్రబాబు గారి మహిత్ ఒబిసి (ఎన్‌సిఎల్) కేటగిరీలో టాపర్‌గా నిలిచాడు. మరోవైపు, 68మంది స్కోరును ఎన్‌టిఎ ప్రకటించలేదు. గుర్తింపు ధ్రువీకరణ తదితర అంశాల్లో అక్రమ పద్ధతులకు పాల్పడినందున వీరి ఫలితాలను ప్రకటించలేదని ఎన్‌టిఎ తెలిపింది. అలాగే, జెఇఇ మెయిన్ పేపర్ 2 (బిఆర్క్, బి.ప్లానింగ్) ఫలితాలను తర్వాత వెల్లడించనున్నట్లు పేర్కొంది. దేశంలో ఎన్ఐటిలు, ట్రిపుల్ ఐటిల్లో బిఇ, బిటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు గత జనవరి 21, 22, 23, 24, 28 తేదీల్లో జేఈఈ మెయిన్ పేపర్1 పరీక్ష నిర్వహించిన ఎన్‌టిఎ ఇందుకు సంబంధించి ఫలితాలను విడుదల చేసింది. జెఇఇ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,55,293 మంది నమోదు చేసుకోగా 19,04,659 మంది (96.26శాతం ) మంది విద్యార్థులు పరీక్షలను రాశారు. జెఇఇ పేపర్ 2 ఫలితాలు విడుదల కావాల్సి ఉంది.

## సన్నోడ్లకు బోనస్ (మూడో పేజీ తరువాయి)

సరఫరాల శాఖ ద్వారా మొత్తం రూ.1939. 58 కోట్ల వరి బోనస్‌ను ప్రాసెస్ చేసి రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు అధికారులు వెల్లడించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, కనీస మద్దతు ధరకు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'ఏ' గ్రేడు ధాన్యం క్వింటాల్ కనీస మద్దతు ధర 2,389 రూపాయలు కంటే బోనస్ 500 రూపాయలు అదనం. ఈ పెండింగ్ బకాయిలు చెల్లించడం వల్ల రైతులకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## ద్రవ్యోల్బణం పైపైకి

(మూడో పేజీ తరువాయి)

పెరుగుదల కారణమని పరిశ్రమల మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో సోమవారం పేర్కొంది.
డబ్ల్యుపిఐ గణాంకాల ప్రకారం, ఆహార వస్తువుల్లో ద్రవ్యోల్బణం జనవరినెలలో 1.55 శాతంగా నమోదైంది. అంతకుముందు డిసెంబరునెలలో ద్రవ్యోల్బణ తిరోగమణం 0.43 శాతంగా నమోదైంది. కూరగాయల ద్రవ్యోల్బణం 6.78శాతం ఉండగా, దానికి విరుద్ధంగా అంతకు ముందు డిసెంబరునెలలో ఆహార వస్తువుల సాధారణ ధరలు తగ్గడంతో ద్రవ్యోల్బణ తిరోగమనం 3.50 శాతంగా నమోదైంది. తయారీ ఉత్పత్తులకు సంబంధించి డబ్ల్యుపిఐ డిసెంబరులో నమోదైన 1.82 శాతం కంటే జనవరినెలలో కొద్దిస్థాయిలో 2.86 శాతానికి పెరిగింది. ఆహారేతర విభాగంలో ద్రవ్యోల్బణం గత ఏడాది డిసెంబరులో 2.95 శాతంగా నమోదుకాగా, 2026 జనవరిలో ఒక్కసారిగా 7.58 శాతానికి పెరిగింది. చమురు, ఇంధన రంగాలలో ప్రతికూల ద్రవ్యోల్బణం లేదా సాధారణ ధరల తగ్గుదల డిసెంబరులో 2.31 శాతంగా ఉండగా, జనవరిలో 4.01 శాతంగా నమోదైంది. దేశంలో కుటుంబాలు రోజువారీ కొనుగోలు చేసే వస్తువులు, సేవల ధరల మార్పులను తెలియజేసే వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) జనవరినెలలో కొద్దిస్థాయిలో 2.75 శాతం మేరకు పెరిగిందని గత వారం విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. రిజర్వు బ్యాంకు విధానపరమైన వడ్డీరేట్లను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.25 పర్సంటేజీ పాయింట్లుగా తక్కువస్థాయికే తగ్గించింది. రిజర్వు బ్యాంకు ప్రధానంగా రోజువారీ వినియోగదారుల ధరల సూచీని ప్రధానంగా వడ్డీరేట్ల ప్రామాణికమైన స్థాయిలోనే ఉంచాలని రిజర్వుబ్యాంకు నిర్ణయించింది. అంతకుముందునెలలో రిజర్వుబ్యాంకు కీలక విధానపరమైన వడ్డీరేట్లను 5.25 శాతం వద్ద నిలకడగా ఉంచింది.

## 'హస్త'గతం

(మూడో పేజీ తరువాయి)

జనగామ, జమ్మికుంటలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.
**మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా**
పురపాలక ఎన్నికల ఫలితాల్లో మెజార్టీ వార్డుల్ని కైవసం చేసుకుని సత్తా చాటిన కాంగ్రెస్ ఛైర్‌పర్సన్, డిప్యూటీ ఛైర్ పర్సన్ ఎన్నికలోనూ హవా కొనసాగించింది. 116 మున్సిపాలిటీలకు గానూ 11 పురపాలికల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు వాయిదా పడగా మిగిలిన వాటిలో 84 పీఠాల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎంఐఎం, ఎక్స్అఫీషియో ఓటు సహా స్వతంత్రుల బలంతో పట్టణాలపై కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తిరుమలగిరి మినహా అన్ని పురపీఠాల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 పురపాలికల్ని హస్తగతం చేసుకుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 10 మున్సిపాలిటీల్ని దక్కించుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 5 మున్సిపాలిటీల్ని చేజిక్కుంది. 2చోట్ల కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడింటికి ఏడు మున్సిపాలిటీల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 9 పురపాలికల్ని దక్కించుకుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9 మున్సిపాలిటీలు దక్కించుకుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 10 పురపీఠాల్ని చేజిక్కించుకుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఏడింటికి ఏడు పురపాలికల్ని కైవసం చేసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆరింటిలో పాగా వేసింది.
**17 మున్సిపాలిటీలను దక్కించుకున్న బిఆర్‌ఎస్**
ఆర్‌ఎస్ 17 పుర పీఠాల్ని దక్కించుకుంది. గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, జిన్నారం, ఆలంపూర్, అయిజ, మూడు చింతలపల్లి, ఎల్లంపేట, దుబ్బాక, రాయికల్, ఆసిఫాబాద్, తిరుమలగిరి, గజ్వేల్, చేర్యాల, జమ్మికుంట, సిరిసిల్ల, తూఫ్రాన్ పురపాలికల్లో గులాబీ జెండా ఎగురవేసింది. బిజెపి నారాయణపేట మున్సిపాలిటీని దక్కించుకోగా ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ వడ్డేపల్లి మున్సిపాలిటీని చేజిక్కుంచుకుంది. పార్టీల మద్దతుతో భైంసా, ఆదిలాబాద్ పురపాలికను స్వతంత్రులు కైవసం చేసుకున్నారు. అంతకుముందు పాలకవర్గాలు కొలువుదీరడంతో కౌన్సిలర్లు, ఛైర్‌పర్సన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.
**మున్సిపాలిటీల్లో ఉద్రిక్తతలు**
**11 చోట్ల ఎన్నిక వాయిదా**
ఉద్రిక్తతలు, ఇతర కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా పడింది. తొర్రూరులో ఎక్స్ అఫీషియో ఓట్లపై వివాదం నెలకొనగా, ఇబ్రహీంపట్నంలో కౌన్సిలర్ల గైర్హాజరు ఉద్రిక్తతలకు దారితీసింది. క్యాతనపల్లిలో పార్టీ శ్రేణులు మున్సిపల్ కార్యాలయంలోకి దూసుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. తొర్రూర్, ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నాకల్, జనగాంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల ఎన్నికను అధికారులు వాయిదా వేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తొర్రూరులో 16 వార్డులు ఉండగా బిఆర్‌ఎస్9, కాంగ్రెస్ 7 గెలుచుకున్నాయి. దీంతో ఎక్స్ అఫీషియో ఓట్లు కీలకంగా మారాయి. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఎక్స్‌అఫీషియో ఓట్లతో బలాబలాలు సమానమయ్యాయి. ఈ నేపథ్యంలో కడియం కావ్య ఓటుపై అభ్యంతరం చేస్తూ బిఆర్‌ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. ఇబ్రహీంపట్నంలో కౌన్సిలర్‌ల కిడ్నాప్ వార్త కలకలం రేపింది. దీంతో ఆందోళనకారులు మున్సిపల్ కార్యాలయంపై రాళ్లు రువ్వడంతో గందరగోళం నెలకొంది.

## 'లింగాష్టకం'చిన్నారి భక్తికి ప్రభాస్ వాయిస్ ఓవర్

### షేక్ చేస్తున్న మంత్రి కొండా సురేఖ మనమడు






**ప్రజాపక్షం/హైదరాబాద్:** రెండున్నరేళ్ల చిన్నారి లింగాష్టకం పఠిస్తూ శివలింగానికి అభిషేకం చేస్తున్న వీడియోకు ప్రముఖ నటుడు ప్రభాస్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషంగా మారింది. చిన్నారి భక్తి, ప్రభాస్ గంభీర స్వరం కలిసి ఈ వీడియోను మరింత వైరల్‌గా మార్చాయి. చిన్న వయసులోనే స్పష్టంగా శ్లోకాలు పలుకుతున్న తీరు అందరినీ ఆకట్టుకుంటోంది.ఇంత చిన్న వయసులో భక్తి, శ్రద్ధలు, ఆధ్యాత్మికతలో ప్రతిభను ప్రదర్శించిన బుడతడిని ప్రభాస్ ప్రశంసించారు. ఆ బుడతడే దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మనుమడు కొండా మురళీకృష్ణ పటేల్. ఈ చిన్నారి రోజూ శివలింగానికి అభిషేకం చేస్తూ లింగాష్టకం పఠించడం సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతోంది. ఈ వీడియోకు ప్రభాస్ తన స్వరంతో శ్లోకాన్ని చెప్పినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆయన గంభీరమైన వాయిస్‌తో వీడియోకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది. ప్రభాస్ అభిమానులు ఈ వీడియోను పెద్ద ఎత్తున షేర్ చేస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు.చిన్నారి భక్తి, ప్రముఖ నటుడి స్వరం కలిసిన ఈ వీడియోను చూసిన నెటిజన్లు ఇది నిజంగా అద్భుతమైన కలయిక అంటూ స్పందిస్తున్నారు. కాగా చిన్నారి కొండా మురళీకృష్ణ పటేల్ తల్లిదండ్రులు సుష్మితాపటేల్, అభిలాషలు ప్రబాస్ ప్రశంసల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## నూతన ప్రభుత్వం

(మూడో పేజీ తరువాయి)

క్యాబినెట్ కార్యదర్శిగా నజీముల్ గని నియమితులయ్యారు. మరోవైపు హిందూ, బుద్ధిస్ట్, క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన నాయకులు సోమవారం బిఎన్‌పి నాయకుడు తారిఖ్ రెహమాన్‌కు అభినందనలు తెలియజేశారు. పార్లమెం టు ఎన్నికలను అంతర్జాతీయ ప్రామాణికతలతో నిరాటంకం గా నిర్వహించినందుకుగాను ఢాకాలోని జపాన్ దౌత్యకార్యాలయం కూడా సంబంధిత వ్యవస్థలకు, ప్ర జలకు అభినందనలు తెలియజేసింది. ప్రజాస్వామ్యబద్ధంగా బంగ్లాదేశ్ ప్రజలు చైతన్యవంతులవుతున్న చరిత్రాత్మకమైన కీలక దశలో భిన్నవర్గాల ప్రజల ఊహకందని అంచనాలమధ్య బిన్‌పి మంత్రివర్గం అడుగడుగునా సవాళ్ళు ఎదుర్కోనున్నది. బిఎన్‌పి ఆధిపత్యా న్ని సవాలు చేసేందుకు జమాత్–ఏ–ఇస్లామ్ నాయకత్వంలో ని 11 పార్టీల కూటమి సిద్ధంగా ఉంది. అవినీతిలో కూరుకుపోయిన ప్రభుత్వ వ్యవస్థలు కొత్తమార్గంలో ప్రయాణించేందుకు వృత్తిపరంగా తీర్చిదిద్దాల్సిన బృహత్తర కార్యక్రమం ప్రారంభం కావాలి. పాలనాయంత్రాంగం రాజకీయీకరణ, బడ్జెట్ ప్రక్రి య రాజకీయీకరణ వంటి సవాళ్ళు తారిఖ్ రెహ్మాన్ ఎదుర్కోవాలి. వ్యాపార, వాణిజ్య వ్యవస్థలను చక్కదిద్ది ఆర్థిక సవాళ్ళను అధిగమించాల్సి ఉంది. కొత్త బడ్జెట్ ప్రణాళిక ద్వారా ప్రాథమికంగా అన్ని వర్గాలను మొదట సంతృప్తి పరచాల్సి ఉంది. అవినీతి అతిపెద్ద సమస్యగా ఉంది. ఈ పరిస్థితులమధ్య దేశ ఐక్యత,రాజకీయ పార్టీల ఐక్యతను కోరుతూ తారిఖ్ రెహ్మాన్ ఆదివారం జమాతే నాయకుడు షఫికుర్ రెహ్మాన్, ఎన్‌సిపి కన్వీనర్ మహ్మద్ నహిద్ ఇస్లామ్‌లను విడివిడిగా వారి ఇళ్ళకు వెళ్ళి కలిశారు. వారితో గంటసేపు వంతున సమావేశమై సహకరించాలని కోరారు. జాతీయ ప్రయోజనాలున్న అంశాలపై సహకరిస్తామని వారు వాగ్దానం చేశారు. ఎన్నికల అనంతరం దేశంలో జరిగిన హింసపై కూడా వారు చర్చించారు.
బంగ్లాదేశ్ పార్లమెంటుకు ఫిబ్రవరి 12వ తేదీన 297 స్థానాలకు ఎన్నికలు జరగ్గా, నేషనలిస్టుపార్టీ (బిఎన్‌పి)209 స్థానాలు, ప్రధానప్రతిపక్షం జమాత్–ఏ–ఇస్లామ్ 68 స్థానాలు గెలుచుకోగా ఆ పార్టీ నాయకత్వంలో ఉన్న కూటమిలోని మిగిలిన 10 పార్టీలూ 9 స్థానాలు గెలుచుకున్నాయి. ఈ ఎన్నికలతోపాటు రాజ్యాంగాన్ని మార్పు చేసేందుకు, దేశాధ్యక్షుడికి మరిన్ని అధికారాలు సమకూర్చి, ప్రధానమంత్రి పెత్తనాన్ని తగ్గించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సంస్కరణలకు అవకాశమిస్తూ ప్రజలు ఓటువేసిన 'జులై ఛార్టర్'పై సోమవారం సాయంత్రం స్టేట్ గెస్ట్‌హౌస్ జమునాలో నేషనల్ సిటిజన్స్ పార్టీ నాయకుడు సంతకాలు చేశారు. గత ఏడాది అక్టోబరులో దేశ తాత్కాలిక నాయకుడు మహ్మద్ యూనుస్ ఈ ఛార్టర్‌పై సంతకం చేశారు. ఆనాడు ఎన్‌సిపితో పాటు అనేక రాజకీయపార్టీలు జులై ఛార్టర్‌పై సంతకాలు చేయకుండా బహిష్కరించాయి. ఇలా బహిష్కరించినపార్టీలలో కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ బంగ్లాదేశ్, బంగ్లాదేశ్ సమాజ్ తాంత్రిక్ దళ్ (బసాద్), బంగాంలదేశ్ సమాజ్‌తాంత్రిక్ దళ్ (మార్క్సిస్టు), బంగ్లాదేశ్ జతియా సమాజ్ తాంత్రిక్ దళ్(జసాద్)లు కూడా ఉన్నాయి. అధికార ఉత్తర్వు వెలువడిన తర్వాతే సంతకం చేస్తామని ఆనాడు ఎన్‌సిపి ప్రకటించింది.
**మైనారిటీలకు సీట్లిచ్చింది కమ్యూనిస్టుపార్టీయే**
**ప్రాతినిధ్యం లభించింది నలుగురికే**
బంగ్లాదేశ్ పార్లమెంటుకు కొత్తగా ఎన్నికైన ఎంపిలలో మైనారిటీ వర్గాలకు చెందినవారు కేవలం నలుగురు మాత్రమే ఉన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ బంగ్లాదేశ్ (సిపిబి) అందరికంటే అత్యధికంగా 17 మంది మైనారిటీలకు సీట్లు ఇచ్చి ఎంపిలుగా ఎన్నికల బరిలో నిలబెట్టింది. వామపక్ష అనుకూల బంగ్లాదేశ్ సంయాబది దళ్ పార్టీ ఎనిమిదిమంది మైనారిటీ అభ్యర్థులను ఎన్నికల్లో పోటీకి నిలబెట్టింది. హిందుమతానికి చెందిన ఎంపీలు ఉన్నారు. గోయేశ్వర్ చంద్ర రాయ్, నితాయ్ రాయ్ చౌధురి ఇద్దరూ బంగ్లాదేశ్ నేషనలిస్టుపార్టీ తరపున కొత్తగా గెలిచి మంగళవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. వీరిద్దరు వరుసగా ఢాకా, వెస్టర్న్ మగురా నియోజకవర్గాల నుండి గెలిచారు. గోయేశ్వర్ చంద్ర రాయ్ బిఎన్‌పిలో ఉన్నతస్థాయీ విధానపరమైన స్థాయీసంఘంలో సభ్యుడుగా ఉన్నారు. ఇక చౌధురి కూడా పార్టీ ఉపాధ్యక్షులలో ఒకరుగా ఉన్నారు. ఆయన సీనియర్ అడ్వైజర్ కూడా. ఇక మర్మా స్థానిక జాతికి చెందిన ఆగ్నేయ బంగ్లాదేశ్ బందర్బన్ పర్వత ప్రాంత జిల్లా నాయకుడు సచింగ్ ప్రూ బిఎన్‌పి తరపు గెలిచారు. మరో మైనారిటీ ఎంపీ దీపెన్ దేవన్ బౌద్ధమతానికి చెందినవారు. ఆయన రంగమతి పర్వతజిల్లాలోని చంక్మా తెగకు చెందిన నాయకుడు. బంగ్లాదేశ్‌ల మొత్తం 17 కోట్లమంది జనాభా ఉండగా వీరిలో మెజారిటీ ప్రజలు ముస్లింలే. ఎనిమిది శాతం మంది హిందువులు ఉన్నారు. ఎన్నికల సంఘం ఇచ్చిన సమాచారం ప్రకారం పదిమంది మహిళలతోసహా మైనార్టీ వర్గాలు, వివిధ స్థానిక జాతులకు చెందిన నాయకులు 79 మంది ఎంపీలుగా పోటీ చేశారు. వీరిలో 67 మంది అభ్యర్థులను 22 పార్టీలు అభ్యర్థులుగా నిలబెట్టాయి. మరో 12 మంది ఇండిపెండెంట్లుగా పోటీ చేశారు.

## తిరిగివ్వండి

(మూడో పేజీ తరువాయి)

గ్రామపంచాయతీలు భౌగోళికంగా తెలంగాణ ప్రాంతం మధ్యలో ఉండటంతో ప్రజలు పరిపాలనా పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ గ్రామాలు గోదావరి నది, అటవీ ప్రాంతాల మధ్య ఉండటంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎన్‌క్లేవ్‌గా మారిందని వివరించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి సంబంధించిన భూభాగాల్లో కొంత భాగం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉండటంతో దేవస్థానం పరిపాలనపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని, భక్తులకు మెరుగైన సేవలు అందించాలంటే ఈ గ్రామాల విలీనం అవసరమని అభిప్రాయపడ్డారు. ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు సాగునీటి ప్రాజెక్ట్ శాశ్వత మరమ్మత్తులు అత్యవసరమని, ఈ ప్రాజెక్ట్ ద్వారా మొత్తం 16,000 ఎకరాలకు సాగునీరు అందుతుండగా, ఇందులో సుమారు 13,640 ఎకరాలు (85.25 శాతం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, 2,360 ఎకరాలు (14.75 శాతం) తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ శాశ్వత పునరుద్ధరణకు సుమారు రూ.92.20 కోట్ల వ్యయం అంచనా వేశారని, రెండు రాష్ట్రాలకు లబ్ధి చేకూరుతున్న నేపథ్యంలోఈ ఖర్చులో 85:15 నిష్పత్తిని ఎపి ప్రభుత్వం భరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఎపి ప్రభుత్వాన్ని కోరారు. ఎపి పరిధిలో గోదావరి వరద రక్షణ కరకట్టలోని 3వ స్లూయిస్ వద్ద గోడ దెబ్బతిన్నదని, భద్రాచలం పట్టణాన్ని వరదల నుంచి రక్షించేందుకు నిర్మించిన ఈ రక్షణ గోడను తక్షణమే సాంకేతిక పరిశీలన చేసి, తాత్కాలికంగా రక్షణ చర్యలు తీసుకునేందుకు రెండు రాష్ట్రాల సమన్వయంతో శాశ్వత పునరుద్ధరణ చర్యలు ప్రారంభించాలని తుమ్మల కోరారు.
**టిటిడి ఆధ్వర్యంలో పనుల ప్రారంభానికి అనుమతి ఇవ్వండి:**
ఖమ్మం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి అవసరమైన భూమి గుర్తింపు పక్రియ పూర్తయిందని, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పనులు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కోరారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం పెంపొందిస్తే సాగునీరు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు, మౌలిక వసతుల విస్తరణలో వేగవంతమైన పురోగతి సాధ్యమవుతుందని అన్నారు. సత్తుపల్లి కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని, తమ ప్రతిపాదనలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటుందని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

### ట్రై కార్పొరేషన్‌లలో..

# కలవరపెడుతున్న ఖాళీలు

టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కొరత
ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ నగర విభజనకు అనుగుణంగా పాలనలో పెను మార్పులు సంభవిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత పాలనను కుదిపేస్తోంది. ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా చేపట్టిన జిహెచ్ఎంసి పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ అడుగులు వేస్తున్నప్పటికీ, కీలకమైన టౌన్‌ప్లానింగ్ విభాగం మాత్రం ఖాళీలతో వెలవెలబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం గత రెండు నెలలుగా ఎంతో ఆర్భాటంగా జిహెచ్‌ఎంసిని విలీన విభజన ప్రక్రియను అమలు చేసింది. మొదట పరిసర ప్రాంతాల మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లను జిహెచ్‌ఎంసిలో విలీనం చేసి, అనంతరం విస్తరించిన ప్రాంతాన్ని మూడు కార్పొరేషన్‌లుగా విభజించింది.

ఈ మూడు కార్పొరేషన్‌ల పనితీరును పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని కూడా నియమించింది. మొత్తం 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు జిహెచ్‌ఎంసిలో విలీనం కాగా, విభజన అనంతరం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్లను వేరు చేసి, ప్రతి కార్పొరేషన్‌ను మూడు జోన్లుగా ఏర్పాటు చేశారు. కంప్యూటర్ ఆపరేటర్ల నుంచి పై స్థాయి సిబ్బంది వరకు ముగ్గురు కార్పొరేషన్‌ల మధ్య బదిలీలు, సర్దుబాట్లు జరిగాయి.

**దయనీయంగా టౌన్‌ప్లానింగ్ - ఇబ్బడిమబ్బడిగా అక్రమ నిర్మాణాలు**

అయితే ఈ మూడు కార్పొరేషన్ వ్యవస్థ తీవ్ర సిబ్బంది కొరతను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా అనధికార నిర్మాణాలను నియంత్రించాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగంలో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. అధికారుల సమాచారం ప్రకారం, ప్రస్తుతం ఉన్న సిబ్బంది సంఖ్య అవసరానికి చాలా తక్కువగా ఉంది. 2007లో జరిగిన విలీనాల అనంతరం సిబ్బంది విధానాలను అధ్యయనం చేయడానికి 2013లో ఎం. ప్రసాదరావు అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల కమిటీ సిఫార్సుల ప్రకారం, మూడు కార్పొరేషన్‌ల టౌన్ ప్లానింగ్ విభాగాలకు కలిపి వెయ్యికి పైగా సిబ్బంది అవసరం. అయితే ప్రస్తుతం వంద మందికంటే తక్కువ మంది మాత్రమే పని చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి సర్కిల్కు డిప్యూటీ సిటీ ప్లానర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్, ఎనిమిది సెక్షన్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, ఒక టౌన్ సర్వేయర్, ఒక సూపరింటెండెంట్, ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక జూనియర్ అసిస్టెంట్ మొత్తం 14 మంది ఉండాలని కమిటీ సూచించింది. ప్రతి జోనల్ కార్యాలయానికి తొమ్మిది మంది, కేంద్ర కార్యాలయానికి 63 మంది సిబ్బంది అవసరమని నివేదికలో సిఫారసులో పేర్కొన్నారు. కానీ తాజా నియామకాలు లేకపోవడంతో విభాగం పనితీరు దెబ్బతింది.

**అక్రమ కట్టడాలకు 'అడ్డా'గా నగరం?**

టౌన్ ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత నేరుగా నగర అభివృద్ధిపై ప్రభావం చూపుతోంది. నిఘా పెట్టే అధికారులు లేకపోవడంతో నగరవ్యాప్తంగా అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నగరంలో అనధికార నిర్మాణాలు విస్తరిస్తున్నప్పటికీ, చర్యలు తీసుకునే సిబ్బంది లేకపోవడంతో ఇబ్బడిమబ్బడిగా నిర్మాణాలు సాగుతున్నాయి. ఏడాది క్రితం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టరేట్ కోసం 175 మందిని నియమించగా, అందులో 140 మంది మాత్రమే విధులలో చేరారు. వీరిలో జిహెచ్‌ఎంసికి కేవలం 10 మందే కేటాయించారు.

**అంతా డిప్యూటేషన్‌లపైనే విధులు..**

ప్రతి సర్కిల్‌కు కనీసం ఒక డిప్యూటీ డైరెక్టర్, ఒక ఎసిపి, ఎనిమిది సెక్షన్ ఆఫీసర్లు అవసరం. కానీ ప్రస్తుతం రెండు సర్కిళ్లను ఒకే సెక్షన్ ఆఫీసర్, ఒకే ఎసిపి విధులు నిర్వహిస్తున్నారు, అని ఒక అధికారి వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని మున్సిపాలిటీలు జిహెచ్‌ఎంసిలో విలీనం అయినప్పటికీ, వాటిలో శాశ్వత హోదా పోస్టులు లేవని, ఎక్కువగా డిప్యుటేషన్‌పై పని చేసే అధికారులే ఉన్నారని తెలిపారు. ఆ కార్పొరేషన్‌లలో కమిషనర్, మేనేజర్ పోస్టులు మాత్రమే ఉన్నాయి. సిబ్బంది కొరత సమస్యను వెంటనే పరిష్కరించకపోతే, నగర అభివృద్ధి, అనధికార నిర్మాణాల నియంత్రణలో తీవ్ర అస్తవ్యవస్థగా మారుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందిని భర్తీ చేయకపోతే ఈ ట్రిపుల్ కార్పొరేషన్ వ్యవస్థ గాడి తప్పుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# జనగణన -2027 విజయవంతంగా నిర్వహించాలి

అధికారులంతా సమన్వయంతో పని చేయాలి
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో నిర్వహించనున్న జనగణన–2027ను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులంతా సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు ఆదేశించారు. ఇందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం, వేగవంతమైన నిర్ణయాలు విజయానికి కీలకమని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. జనగణన–2027 సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం సచివాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సెన్సస్ సమన్వయ కమిటీ (ఎస్‌ఎల్‌సిసిసి) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా, సమయానికి పూర్తి చేయడానికి అవసరమైన పరిపాలనా, అవసరమైన కార్యాచరణ ఏర్పాట్లను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. అంతకు ముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు మాట్లాడుతూ జనగణన 2027ను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్న తొలి సర్వేగా నిలనుందని తెలిపారు. ఇందుకు సంబంధించి జిల్లా స్థాయి సన్నాహక చర్యల్లో భాగంగా త్వరలోనే జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించి టైమ్‌లైన్, బాధ్యతలు, కార్యాచరణ ప్రణాళికపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. అవసరమైన సిబ్బంది సంఖ్యపై ముందస్తు అంచనాలను సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. డిజిటల్ విధానంలో సర్వే నిర్వహించనున్న నేపథ్యంలో ఎ ఒక్క బస్తీ, నివాస సముదాయం, దూరప్రాంతం కూడా మిగలకుండా ఖచ్చితమైన నమోదు జరగాలని ఆయన స్పష్టం చేశారు. సిబ్బందికి నాణ్యమైన శిక్షణ ఇవ్వడం అత్యంత ముఖ్యమని కూడా పేర్కొన్నారు. సెన్సస్ డైరెక్టర్ భారతి హోలికేరి మాట్లాడుతూ, జనగణన–2027 దేశవ్యాప్తంగా ఒక మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. తొలి దశలో సుమారు 90 వేల ప్రభుత్వ ఉద్యోగులు, ప్రధానంగా ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది,ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లుగా నియమించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి నదీమ్ అహ్మద్, పిఆర్ అండ్ ఆర్‌డి ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీధర్, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు, రెవెన్యూ ప్రధాన కార్యదర్శి లోకేష్ కుమార్, జిఏడి కార్యదర్శి ఈ. శ్రీధర్, ఎంఎయూడి కార్యదర్శి టి.కె. శ్రీదేవి తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

300కి 300 మార్కులతో పర్ఫెక్ట్ స్కోర్‌తో 100 పర్సంటైల్ సాధించి..
దేశంలో ఒక్కడిగా నిలిచిన పసల మోహిత్ శ్రీచైతన్య విద్యార్థి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఎన్‌టిఎ సోమవారం విడుదల చేసిన జెఇఇ మెయిన్ 2026 సెషన్1 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థలు అద్భుత విజయాలను నమోదు చేశాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ ఏడాది జెఇఇ మెయిన్ (సెషన్1) ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు మునుపెన్నడూ లేనివిధంగా సంచలన రికార్డులు సృష్టించారు. శ్రీచైతన్య విద్యాసంస్థ విద్యార్థి పసల మోహిత్ జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచాడు. 300/300 మార్కులతో 100 పర్సంటైల్ సాధించి ఇండియాలోనే ఒకే ఒక్కడిగా నిలిచాడు. అలానే 290, 285, 280 మార్కులతో అత్యధిక సంఖ్యలో విద్యార్థులతో పాటు, సబ్జెక్టులవారీగా అత్యుత్తమ పర్సంటైల్స్ సాధించి అత్యధిక 100 పర్సంటైల్ స్కోర్లు సాధించి, ఈ సంవత్సరం గణనీయంగా పెరిగి శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని మరో సారి నిరూపించుకుంది. ఈ అద్భుత విజయంపై శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ హర్షం వ్యక్తం చేస్తూ 'ప్రస్తుత పర్సంటైల్‌లోనే కాకుండా, రాబోయే ర్యాంకుల్లో కూడా శ్రీచైతన్య విద్యార్థులు తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తారని మాకు నమ్మకం ఉంది. విద్యార్థుల కఠోర శ్రమ, మా సంస్థ రూపొందించిన సాటిలేని అకడమిక్ ప్రోగ్రామ్స్, పక్కాగా రూపొందించిన షెడ్యూల్స్, అంతర్గత పరీక్షలతో పాటు మా ప్రత్యేక ర్యాంకింగ్ వ్యవస్థే వరుసగా నాలుగేళ్లుగా జెఇఇ మెయిన్స్‌లో 300 కి 300 మార్కులతో హండ్రెడ్ పర్సంటైల్స్ సాధించడానికి ప్రధాన కారణం. మారుతున్న జనరేషన్‌ను, టెక్నాలజీని అనుసరిస్తూ మేము మా శిక్షణలో తెచ్చిన విప్లవాత్మక మార్పులకు ఈ అద్భుత ఫలితాలే సాక్ష్యం' అని అన్నారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులు, అధ్యాపక బృందాన్ని శ్రీచైతన్య యాజమాన్యం అభినందించింది.



# 20 ఏళ్ల కబ్జా సమస్యను పరిష్కరించిన హైడ్రా

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని చక్రపురి కాలనీలో గత 20 ఏళ్లుగా కొనసాగుతున్న భూ కబ్జా సమస్యను హైడ్రా పరిష్కరించింది. 1985నాటి లేఅవుట్‌ను పరిశీలించి, సుమారు 1253.8 గజాల పార్కు స్థలంతో పాటు, 30 ప్లాట్లు, రహదారులు కబ్జాకు గురైనట్లు అధికారులు నిర్ధారించారు. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ స్వయంగా కాలనీని సందర్శించి, పత్రాలను పరిశీలించారు. కబ్జాకు గురైన పార్కు స్థలానికి తక్షణమే ఫెన్సింగ్ వేయించి, బాచుపల్లి అమీన్పూర్ మధ్య ఉన్న 200 అడుగుల రహదారి అడ్డంకులను తొలగించారు. సమస్య పరిష్కారానికి సహకరించిన కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులను కమిషనర్ స్వయంగా సన్మానించారు. ఫిర్యాదు చేయడమే కాకుండా, ఆధారాలను సమర్పించి అధికారులకు సహకరించడంలో వీరు ఆదర్శంగా నిలిచారని రంగనాథ్ అభినందించారు. 200 అడుగుల రహదారి పనులను మున్సిపల్ అధికారులు త్వరిత గతిన చేపట్టాలని కాలనీవాసులు కోరారు.

# బిజెపికి ఓట్లు, సిట్లు పెరిగాయ్



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. హైదరాబాద్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసిన ప్రతి ఓటరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడం చారిత్రాత్మకమన్నారు. నారాయణపేట, భైంసా మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్ పదవులను బిజెపి సాధించిందన్నారు. నిజామాబాద్‌లో 28 స్థానాల్లో గెలిచి, రాష్ట్రవ్యాప్తంగా 15కిపైగా మున్సిపాలిటీల్లో బిజెపి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలిచిందని తెలిపారు. ఖమ్మం, వరంగల్, కొత్తగూడం, పరకాల వంటి ప్రాంతాల్లో పార్టీ సత్తా చాటిందన్నారు. గతంతో పోలిస్తే బిజెపి ఓట్ల శాతం పెరిగిందని, మరో వైపు బిఆర్ఎస్ పార్టీ ఓట్ల శాతం సుమారు 14 శాతం తగ్గిందన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ కేవలం 13 మున్సిపాలిటీలకే పరిమితమైందన్నారు. భైంసాలో గత కాంగ్రెస్ హయాం నుంచే బిజెపి కార్యకర్తలు, హిందూ ధార్మిక సంస్థల సభ్యులపై కేసులు నమోదు చేశారని ఆరోపించారు. తాను అడ్వకేట్‌గా పలువురికి బెయిల్ ఇప్పించానని చెప్పారు. నిర్మల్లో ఒక వార్డులో మైనార్టీ ఓట్లు 20 శాతం నుంచి 57 శాతానికి పెరగడంపై అనుమానాలు ఉన్నాయని, దీనిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.


నాగర్ కర్నూల్ జిల్లా గజిట్
ఎక్స్ట్రాఆర్డినరి
పబ్లిషడ్ ఆథరిటి

Gaz. No.16/2026
సంఖ్య. G2/934/2025 తేది: 17.01.2026.

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం. VII (Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని సాయినిపల్లి గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 మార్కేండేయ లిఫ్ట్ యొక్క సాయినిపల్లి కెనాల్ సబ్ మైనర్ 2ఆర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ.లు 0.14 గు.** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా మార్కేండేయ లిఫ్ట్ యొక్క సాయినిపల్లి కెనాల్ సబ్ మైనర్ 2 ఆర్ నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ.లు 0.14 గు.** భూమి మార్కేండేయ లిఫ్ట్ యొక్క సాయినిపల్లి కెనాల్ సబ్ మైనర్ 2 ఆర్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము: సాయినిపల్లి మండలం: బిజినపల్లి జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ఎస్.డి. నెం. | పట్టా/ఇనాం etc., | [illegible] | [illegible] | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు [illegible] | [illegible] | నిర్మాణములు [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 217 | పట్టా | మెట్ట | 0.05 | కుందెళ్ళ మణెమ్మ భర్త కృష్ణయ్య ((0.05) సి. తిరుపతయ్య తండ్రి ఎర్రన్న శీరిశ భర్త కృష్ణయ్య సి. బాలస్వామి తండ్రి ఎర్రన్న శాంతమ్మ భర్త కృష్ణయ్య యం. అనురాధ భర్త వెంకటయ్య నారాయణ తండ్రి ఎర్రన్న సి. లక్ష్మి భర్త జయరాములు సి. కృష్ణయ్య తండ్రి నాగన్న సి. శ్రీనివాసులు తండ్రి నాగన్న సి. శ్రీనివాసులు తండ్రి చిన్న రాములు సి. బాలరాజు తండ్రి నాగన్న సి. వెంకటరాములు తండ్రి చిన్న రాములు సి. లక్ష్మి నారాయణ తండ్రి చిన్న రాములు సి. మల్లేష్ తండ్రి సత్యం | 215 | 218 | 206 | X | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 219 | పట్టా | మెట్ట | 0.04 | జయ రాములు తండ్రి (0.04) శ్రీరిశ భర్త కృష్ణయ్య సి. వెంకటరాములు తండ్రి చిన్న రాములు సి. శ్రీనివాసులు తండ్రి చిన్న రాములు సి. మల్లేష్ తండ్రి సత్యం మన్నెం తండ్రి రాములు | 220 /3 | VB | 218 | 219 /3 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 220 | పట్టా | మెట్ట | 0.05 | జయ రాములు తండ్రి (0.05) మణెమ్మ భర్త కృష్ణయ్య సి. లక్ష్మి నారాయణ తండ్రి చిన్న రాములు సి. శ్రీనివాసులు తండ్రి చిన్న రాములు సి. మల్లేష్ తండ్రి సత్యం సి. వెంకటరాములు తండ్రి చిన్న రాములు | 217 | 219 | 218 | 227 /16 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 0.14 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తల పెట్టిన భూంలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూ లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్
DIPR RO NO. 1149/LA/PP/Advt/Pub/2025-26



తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
యూనిట్-I, నాగర్‌కర్నూల్ జిల్లా

Gaz. No.07/2026
సంఖ్య. G2/723/25 తేది: 17.01.2026

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం. VII (Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలములోని గోవిందాయిపల్లి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ. 2.14 గుంటలు** భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ -28 (MINOR-8) నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ.లు 2.14 గు.** భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ -28 (MINOR-8) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: గోవిందాయిపల్లి మండలం: తాడూర్ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ఎస్.డి. నెం. | పట్టా/ఇనాం etc., | [illegible] | [illegible] | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు [illegible] | [illegible] | నిర్మాణములు [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 241 | పట్టా | మెట్ట | 0.29 | పిచ్చకుంట్ల పార్వతమ్మ భర్త చెన్నయ్య (0.09) అనుగొండ రేణయ్య తండ్రి నారాయణ (0.20) విరగజ్జి బాలయ్య తండ్రి గాలయ్య బోంకూరు భాగ్యమ్మ భర్త బీరయ్య బండారు బీరయ్య తండ్రి పర్వతాలు సంకెండ్ల మహేష్ తండ్రి నిరంజన్ సంకెండ్ల యాదమ్మ భర్త నిరంజన్ బండారు రాములు తండ్రి పర్వతాలు | 241 /1 | 242 | 240 | 268 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 242 | పట్టా | మెట్ట | 1.10 | బంకూరు వరలక్ష్మి భర్త తాట బచ్చన్న(1.10) బోంకురి జంగయ్య తండ్రి బచ్చన్న బోంకూరి శంకరయ్య తండ్రి బచ్చన్న బొంకూరు నాగమణి భర్త బీరయ్య బొంకూరు లక్ష్మ మ్మ భర్త శంకర్ బొంకూరు నర్సమ్మ భర్త చిన్న బాలయ్య బోంకూరు బాల్ జంగయ్య తండ్రి బచ్చన్న బోంకూరు బీరయ్య తండ్రి మల్లయ్య | 241 /2 | 243 | 240 | 244 | లేవు | లేవు | బోర్ వెల్ | 1.10 |
| 3 | 243 | పట్టా | మెట్ట | 0.15 | బోంకూరు యాదయ్య తండ్రి మల్లయ్య(0.15) బంకూరు వరలక్ష్మి భర్త తాట బచ్చన్న సంకెల్ల లక్ష్మి భర్త శంకరయ్య బొంకూరు నర్సమ్మ భర్త చిన్న బాలయ్య బోంకూరు బాల్ జంగయ్య తండ్రి బచ్చన్న బోంకూరు బీరయ్య తండ్రి మల్లయ్య బోంకూరి శంకరయ్య తండ్రి బచ్చన్న బొంకూరు లక్ష్మ మ్మ భర్త శంకర్ | 242 /2 | VB | VB | 244 | లేవు | లేవు | లేవు | లేవు |
| మొత్తము : ఎ.2.14 గుం | | | | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్
DIPR RO NO.1157/LA/PP/Advt/Pub/2025-26



తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
ఫారం-7
(చట్టం-30/2013 లోని సెక్షన్ 19(1) లోని సబ్ రూల్ 1 రూల్ 25 ప్రకారం)
మరియు
(ఆక్ట్ నెం. 21 ఆఫ్ 2017 తెలంగాణ ప్రభుత్వం గెజిట్ పబ్లికేషన్ నెం. 22 తేది 17-05-2017 ప్రకారం)
రూఢీ ప్రకటన

G1/787/2015 తేది: 17.01.2026
ఫైల్ నెం. F/4238/2025, తేది: 09.01.2026

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్గొండ గారి ఆదేశానుసారం నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి మండలం, గుమ్మడవెల్లి గ్రామములోని విస్తీర్ణం **ఎ. 36.22 గుంటల** అస్సైండ్ భూమి ప్రజా ప్రయోజనార్ధ నిమిత్తం అనగా ఏఎంఆర్ ఎస్ఎల్బిసి ప్రాజెక్ట్ లోని పెండ్లిపాకల బాలెన్సింగ్ రిజర్వాయర్ క్రింద ముంపునకు గురైన కొండమల్లేపల్లి మండలములోని పత్య తండా, కారోబార్ తండా, హరియా తండా మరియు గుడి తండా గ్రామాల పునరావాస మరియు పునరుద్ధరణ కొరకు భూసేకరణ నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 లోని సెక్షన్ 19(1) అనుసరించి రూఢీ ప్రకటన జారీచేయనైనది.
తెలంగాణ ప్రభుత్వం వారు జి.ఓ.యం.యస్. నం.54 ఇరిగేషన్ & కాడ్ (ఎల్.ఎ, ఆర్టి&ఆర్/ఎ 2) డిపార్ట్మెంట్ తేది: 25.07.2017జారి చేసినారు. అట్టి జి.ఓ.నందు ఏఎంఆర్ ఎస్ఎల్బిసి ప్రాజెక్ట్ సెక్షన్ 10 ఎ చట్టం నెంబర్ 21/2017, భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని చాప్టర్-II మరియు చాప్టర్-III నుండి మినహాయించబడినది.
కావున పునరావాస మరియు పునర్నిర్మాణం కొరకు నల్లగొండ జిల్లా, కొండమల్లేపల్లి మండలం, గుమ్మడవెల్లి గ్రామము విస్తీర్ణం **ఎ. 36.22 గుంటల** భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం రూఢీ ప్రకటన జారిచేయనైనది.

గ్రామము : గుమ్మడవెల్లి మండలం: కొండమల్లేపల్లి

| క్రమ సంఖ్య | సర్వే నెం / భూమి స్వభావము హక్కు స్వభావము | విస్తీర్ణము (ఎ.గుం.లు) | భూమిని కోల్పోయే రైతు పేరు, తండ్రి / భర్త పేరు | భూమి పై చెట్లు / పైపు లైను / బావి / బోరు/ ఇతరములు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | 86 మెట్ట/ ప్రభుత్వ అస్సైండ్ భూమి ఎ.36.22 గుం.లు | 2.10 | ఆలంపల్లి మురళి తండ్రి నర్సింహా | |
| 2 | | 2.22 | ఆలంపల్లి రాములు తండ్రి పాపయ్య | |
| 3 | | 1.00 | ఆలంపల్లి దానయ్య తండ్రి పాపయ్య | |
| 4 | | 3.06 | ఆలంపల్లి నర్సింహా తండ్రి పాపయ్య | |
| 5 | | 5.23 | కున్ రెడ్డి రాములు తండ్రి ఈదయ్య | |
| 6 | | | కున్ రెడ్డి ముత్తయ్య తండ్రి ఈదయ్య | |
| 7 | | 1.37 | రామావత్ విజయ భర్త పాండు | |
| 8 | | 3.07 | చొల్లేటి యాదగిరమ్మ భర్త వెంకటాచారి | |
| 9 | | 1.24 | రామావత్ డాక్య తండ్రి నారియ | |
| 10 | | 1.37 | రామావత్ బాలు తండ్రి పుల్సింగ్ | |
| 11 | | | రామావత్ శంకర్ తండ్రి పుల్సింగ్ | |
| 12 | | 2.00 | రామావత్ రాజు తండ్రి మాన్య | |
| 13 | | 2.05 | ఇస్లావత్ చందు తండ్రి సోమ్లు | |
| 14 | | 2.05 | ఇస్లావత్ భాను భర్త గన్య | |
| 15 | | 3.02 | ఇస్లావత్ గోవిందు తండ్రి బాల్య | |
| 16 | | | ఇస్లావత్ రవీందర్ తండ్రి రామచంద్రం | |
| 17 | | 0.39 | ఇస్లావత్ జీజ భర్త చత్రియ | |
| 18 | | 1.03 | ఇస్లావత్ రవీందర్ తండ్రి శక్రియ | |
| 19 | | 1.06 | ఇస్లావత్ శంకర్ తండ్రి లక్ష్మ | |
| 20 | | 0.36 | ఇస్లావత్ సరోజ భర్త లక్పతి | |
| | మొత్తము | 36.22 | | |

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 లోని సెక్షన్ 15 ప్రకారం వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి రూఢీ ప్రకటన జారీచేయనైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునరావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.
పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా రాజస్వమండలాధికారి, దేవరకొండ నందు కార్యాలయపు పని వేళల నందు చూసుకోవచ్చును.

సం/- రాజస్వమండలాధికారి/ భూసేకరణ అధికారి, దేవరకొండ.
సం/- అదనపు కలెక్టరు, నల్లగొండ.
సం/- జిల్లా కలెక్టరు నల్లగొండ.
DIPR RO NO. 1175/LA/PP/Advt/Pub/2025-26


# నారాయణ ట్రెమెండస్ రికార్డ్

దేశవ్యాప్తంగా 5 రాష్ట్రాల్లో స్టేట్ టాపర్స్‌గా నిలిచిన ఏకైక విద్యాసంస్థ




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సోమవారం విడుదలైన జెఇఇ మెయిన్ 2026 తొలి విడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడించింది. యావత్ భారత దేశం నుండి మరి ఏ ఇతర విద్యాసంస్థ సాధించనటువంటి అరుదైన ఘనతను నారాయణ తన పేరున లిఖించుకుంది. ముగ్గురు నారాయణ విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించటంతో పాటు 5 రాష్ట్రాల్లో (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా) స్టేట్ టాపర్స్‌గా నిలిచారు. వివన్ శరత్ మహేశ్వరి (అప్లికేషన్ నెం.: 260310757063), మాధవ్ విరాడియా (అప్లికేషన్ నెం.: 260310434363), నరేంద్రబాబు గారి మహిత్ (అప్లికేషన్ నెం.: 260310088709) 100 పర్సంటైల్ సాధించి దేశంలోనే టాపర్లుగా నిలిచారు. వీరితో పాటు కర్ణాటకకు చెందిన విష్ణు సాయి తేజ 99.999, గోవాకు చెందిన తనయ్ అజిత్ ప్రభు 99.825 పర్సంటైల్‌తో ఆయా రాష్ట్రాల్లో అగ్రస్థానంలో నిలిచారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లుడా.పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ పి. సింధూర నారాయణ మాట్లాడుతూ జెఇఇ మెయిన్ పరీక్ష కొరకు నారాయణ అందిస్తున్న అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, పటిష్ట ప్రణాళిక, స్టడీమెటీరియల్‌తో పాటు నిబద్ధతతో కూడిన వారాంతపు పరీక్షల వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. డైరెక్టర్ పి. శరణి నారాయణ మాట్లాడుతూ నారాయణ ఇన్‌హౌస్ లెర్నింగ్ యాప్ ఎన్ లెర్న్ ద్వారా విద్యార్థులు తమ ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఈ అద్భుత విజయంపై నారాయణ విద్యాసంస్థల కోర్ మేనేజ్‌మెంట్ కమిటీ మెంబర్ పి.రమాదేవి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల కృషిని, తల్లిదండ్రుల సహకారాన్ని, నారాయణ అధ్యాపక బృందం అంకిత భావాన్ని వారు కొనియాడారు. ఈ విజయం జెఇఇ మెయిన్ సెషన్2తో పాటు అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో మరిన్ని రికార్డులు సృష్టించేందుకు ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు.

# విదేశాల్లోనూ విస్తరణపై అన్విత గ్రూపు దృష్టి

చైర్మన్ బొప్పన అచ్యుత రావు వెల్లడి
సంస్థ బ్రాండ్ అంబాసిడర్‌గా నందమూరి బాలకృష్ణ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ 'అన్విత గ్రూపు' భారీ విస్తరణపై దృష్టి పెట్టింది. దేశంలోని వివిధ ప్రాంతాలతోపాటు, అమెరికా, దుబాయ్‌లకూ తమ ప్రాజెక్టులను విస్తరించే ప్రణాళికల్లో ఉందని పేర్కొంది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో ఒక్కో ప్రాజెక్టును ప్రారంభించబోతున్నట్లు సోమవారం సంస్థ ప్రచారకర్త, సినీనటుడు నందమూరి బాలకృష్ణతో కలిసి అన్విత గ్రూపు చైర్మన్ బొప్పన అచ్యుత రావు తెలిపారు. 10/90 స్కీమ్ కింద ఫ్లాట్ ధరలో 10 శాతం చెల్లిస్తే, ఇల్లు చేతికి వచ్చాకే ఇఎమ్ఐ ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. కంపెనీ బ్రాండ్ అంబాసిడర్, పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఈ స్కీమ్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా బొప్పన మీడియాతో మాట్లాడుతూ అమెరికాలోని డాలస్‌లో 17 ఎకరాల్లో గృహ సముదాయ నిర్మాణాన్ని కంపెనీ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఏడాదిలో దుబాయ్‌లోనూ స్థిరాస్తి ప్రాజెక్టు రాబోతున్నట్లు వెల్లడించారు.

# 'హంగ్' మున్సిపాలిటీలకు ప్రత్యేక నజర్ : కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో 'హంగ్' మున్సిపాలిటీలకు ప్రత్యేక నజర్‌పెట్టాలని, 8 పట్టణాలకు సీనియర్ నాయకులను ఇన్‌చార్జులుగా బిఆర్ఎస్ నియమించింది. ఆయా మున్సిపాలిటీల స్థానిక నాయకత్వం, నియోజకవర్గ ఎంఎల్‌ఎలు, ఇన్‌చార్జిలతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు సోమవారం మాట్లాడారు. స్థానిక నాయకత్వానికి అన్ని విధాలా అండగా నిలబడేందుకు, ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు పార్టీ తరపున సీనియర్ నాయకులను ప్రత్యేక ఇన్‌చార్జిలుగా పంపుతున్నామని కెటిఆర్ తెలిపారు. 8 మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ స్పష్టంగా చైర్మన్ పీఠాలను గెలుచుకునే అవకాశం ఉన్నందున, ఈ ఎన్నికలను పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నదన్నారు.

**ఇన్‌చార్జిలు :**

**తొర్రూర్ :** ఎంఎల్‌సి మధుసూదనాచారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, పెద్ది సుదర్శన్ రెడ్డి. **జనగామ:** శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, **క్యాతనపల్లి:** ఎంఎల్ఎ కోవలక్ష్మి , **ఖానాపూర్ :** ఎంఎల్ఎ అనిల్ జాదవ్, **ఇంద్రేశం :** ఎంఎల్ఎ ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌సి యాదవ రెడ్డి. **కాగజ్‌నగర్:** మాజీ మంత్రి జోగు రామన్న, **జహీరాబాద్:** ఎంఎల్‌ఎలు చింతా ప్రభాకర్, సునితా లక్ష్మారెడ్డి, **ఇబ్రహీంపట్నం:** ఎంఎల్ఎ సబితా ఇంద్రారెడ్డి, ఎంఎల్‌సి శంభీపూర్ రాజు.

# శాంతి సామరస్యాల పరిరక్షణలో పీస్ కమిటీలదే కీలకపాత్ర

నేరరహిత సమాజ స్థాపనకు
పోలీసులకు వారధిగా నిలవండి
హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి.సజ్జనర్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** 'హైదరాబాద్ నగరం మత సామరస్యానికి నిలువెత్తు సాక్ష్యం. ఇక్కడి 'గంగాజమునా తెహజీబ్' సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. నేరరహిత సమాజ స్థాపనలో పీస్ కమిటీ సభ్యులు పోలీసులకు, ప్రజలకు మధ్య బలమైన వారధిలా నిలవాలి' అని నగర పోలీస్ కమిషనర్ విసి.సజ్జనర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని టిజిఐసిసిసి ఆడిటోరియంలో సోమవారం సెంట్రల్ పీస్, వెల్ఫేర్ కమిటీ సమన్వయ సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సిపి సజ్జనర్ సభ్యులకు దిశానిర్దేశం చేస్తూ నగరంలో 1984లో ఏర్పాటైన పీస్ కమిటీలు దశాబ్దాలుగా శాంతిభద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నాయని గుర్తుచేశారు. నేడు హైదరాబాద్ ప్రపంచ పటంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందంటే, అందులో పీస్ కమిటీలతో పాటు నగర పౌరుల కృషి ఎంతో ఉందన్నారు. రాబోయే పండుగలను అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా పీస్ కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా మతపరమైన ఉద్రిక్తతలు రేకెత్తించేలా, ప్రజలను భయాందోళనకు గురిచేసేలా వచ్చే అసత్య ప్రచారాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇలాంటి పుకార్లను నమ్మకుండా ప్రజలకు వాస్తవాలను వివరించడంలో సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజలకు, పోలీసులకు మధ్య స్నేహపూర్వక బంధాన్ని బలోపేతం చేస్తూ, హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత సురక్షితమైన నగరంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పోలీసు అధికారులతో పాటు సెంట్రల్ పీస్, వెల్ఫేర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలి

మల్కాజిగిరి నగరపాలక సంస్థ కమిషనర్ వినయ్‌కృష్ణా రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మల్కాజిగిరి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డి అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పౌరులు నేరుగా కమిషనర్‌ను కలిసి తమ సమస్యలను వినిపించారు. అందిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. జోనల్, సర్కిల్ కార్యాలయాల్లో కూడా ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యాలయంలో నమోదైన మొత్తం 15 ఫిర్యాదుల్లో ఇంజనీరింగ్ విభాగానికి 3, ఎలక్ట్రికల్ విభాగానికి 1, పారిశుధ్య విభాగానికి 1, టౌన్ ప్లానింగ్ విభాగానికి 10 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. పౌరులు తమ అర్జీలను సమర్పించి సమస్యల పరిష్కారించాలని వారు కోరారు.

## హరిత వ్యర్థాల తొలగింపుకు ప్రత్యేక డ్రైవ్

ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మల్కాజిగిరి నగరపాలక సంస్థ పరిధిలో హరిత వ్యర్థాల (గ్రీన్ వేస్ట్) తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ను చేపట్టారు. కమిషనర్ టి. వినయ్ క్రిష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అదనపు కమిషనర్ (పారిశుద్ధ్యం) సి.ఎన్. రఘు ప్రసాద్, డైరెక్టర్ (యు.బి.డి) ఎన్. సునంద, జోనల్ కమిషనర్లు, డిప్యూటి కమిషనర్లు పాల్గొన్నారు. హరిత వ్యర్థాల తొలగింపును వేగవంతం చేయడానికి రెండు రోజులపాటు అన్ని సర్కిళ్లలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. పర్యవేక్షణ కోసం ప్రధాన కార్యాలయం నుండి ప్రతి రెండు సర్కిళ్లకు ఒక ఇన్‌చార్జ్‌ను నియమించారు. విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని గ్రీన్ వేస్ట్ తొలగింపు చర్యలు చేపట్టాలని డైరెక్టర్ (యు.బి.డి)కు సూచించారు. ఇకపై ప్రతి సోమవారం హరిత వ్యర్థాల తొలగింపుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఇటీవల మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన టి.వినయ్ కృష్ణా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎంకు ఆయన పుష్పగుచ్చాలు అందచేశారు.
ప్రజాపక్షం/హైదరాబాద్ :



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఇటీవల సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సృజన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎంకు ఆయన పుష్పగుచ్చాలు అందచేశారు.
ప్రజాపక్షం/హైదరాబాద్ :



## డ్రగ్స్ రహిత నగరంగా మార్చాలి

టిటిడిపి డిమాండ్

**ప్రజాపక్షం/ముషీరాబాద్:** తెలంగాణాను డ్రగ్స్ రహిత నగరంగా మార్చాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ హైదరాబాద్ జిల్లా నేతలు డిమాండ్ చేశారు. విజృంభిస్తున్న డ్రగ్స్ మాఫియాపై టిటిడిపి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు టిటిడిపి సికింద్రాబాద్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లెల కిషోర్, నగు నగేష్, పి.బాలరాజ్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌లో డ్రగ్స్ మాఫియా కార్యకలాపాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియా సమావేశంలో తడక వినోద్, సుదర్శన్‌రెడ్డి, శ్యామ్ సుందర్, పి.వంశీకృష్ణ, భాను ప్రకాష్, కరణం కిరణ్, ఎస్.ప్రకాష్, జోగిందర్ సింగ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/కంటోన్మెంట్:** కల్యాణలక్ష్మి చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పంపిణీ చేయడం జరిగింది. మారేడ్‌పల్లి మండల పరిధిలోని 8 కుటుంబాలకు కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరు అయ్యాయి. సోమవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్ లోని క్యాంపు కార్యాలయంలో తహశీల్దార్ మొహమ్మద్ అసదుల్లా ఖాన్‌తో కలిసి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మురళి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తున్నాం

చార్మినార్ జెడ్‌సి సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/చార్మినార్ :** ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరిస్తున్నట్లు చార్మినార్ జెడ్‌సి సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించిన కార్యక్రమంలో ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్ తదితర సమస్యలపై అర్జీలు అందినట్లు వివరించారు. ప్రజావాణిలో జెడ్‌సి పిఎ సికె రాజారావు, సీనియర్ అసిస్టెంట్ వీ.రాజేష్, వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# రైలు పట్టాల వద్ద అతిక్రమణలపై కఠిన చర్యలు



ట్రాఫిక్ భద్రతకు ప్రత్యేక ప్రణాళిక
లెవల్ క్రాసింగ్‌లకు ఆర్ఒబిలతో ప్రత్యామ్నాయం
ఆదేశించిన జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రైలు, రోడ్డు ట్రాఫిక్ భద్రతను మరింత పటిష్టం చేయడానికి రైలు పట్టాల వద్ద జరుగుతున్న అతిక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. రైళ్ల సురక్షిత కార్యకలాపాలకు ఆటంకం కలిగించే ఘటనలను నివారించేందుకు అన్ని విభాగాలు అప్రమత్తంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ మేరకు సోమవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో నిర్వహించిన సమగ్ర భద్రతా సమీక్షా సమావేశంలో జోన్ పరిధిలో అమలు చేస్తున్న భద్రతా చర్యలను ఆయన పరిశీలించారు. సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ సహా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైళ్లు సజావుగా నడవడానికి లెవల్ క్రాసింగ్‌ల వద్ద భద్రత అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. నాన్‌ఇంటర్‌లాకింగ్ క్రాసింగ్‌లను దశలవారీగా రోడ్ ఓవర్ బ్రిడ్జులు (ఆర్ఒబిలు), రోడ్ అండర్ బ్రిడ్జులు (ఆర్‌యుబి)లతో భర్తీ చేసేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసి స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సరుకు రవాణా సమయంలో భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలనీ, లోడింగ్ ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు, పర్యవేక్షకులు కచ్చితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ సైడింగ్‌ల వద్ద కూడా భద్రతా మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు కావాలన్నారు. అదేవిధంగా కోచ్‌లు మరియు ప్లాట్‌ఫారమ్‌ల పరిశుభ్రత, అగ్నిమాపక భద్రత, కేబుల్ నష్టం నివారణ, సిగ్నల్ పరికరాల నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు. రైల్వే ఆస్తుల రక్షణతో పాటు సమయపాలన మెరుగుపడేలా షెడ్యూల్ ప్రకారం భద్రతా చర్యలు నిరంతరం కొనసాగించాలని జిఎం అధికారులను ఆదేశించారు.రైలు పట్టాలపై అనధికారిక దాటివేతలు ప్రమాదాలకు దారితీస్తాయని, ప్రజలు కూడా నియమాలు పాటిస్తూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# కబ్జాలతో పాటు 'ఫైర్' ఫిర్యాదుల వెల్లువ

హైడ్రా ప్రజావాణికి 59 వినతులు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** చెరువులు, నాలాల కబ్జాలపై పోరాడుతున్న హైడ్రాకు ఈసారి అగ్ని ప్రమాద ముప్పులపై కూడా భారీగా ఫిర్యాదులు అందాయి. హైడ్రా కార్యాలయంలో సోమవారం జరిగిన 'ప్రజావాణి'లో మొత్తం 59 వినతులను కమిషనర్ ఏ.వి. రంగనాథ్ స్వయంగా స్వీకరించి, విచారణకు ఆదేశించారు. జూబ్లీహిల్స్ నివాస ప్రాంతాల్లోని సెల్లార్లలో ఆక్సిజన్ సిలిండర్లు నిల్వ చేస్తున్నారని, వాణిజ్య కార్యకలాపాల వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో హోటళ్లు, పైన హాస్టళ్లు నిర్వహిస్తూ కనీస అగ్నిమాపక నిబంధనలు పాటించడం లేదని నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. కొండాపూర్‌లో రాజరాజేశ్వరి నగర్‌లో పాఠశాల, కాలేజీ, కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించిన వేల గజాల ప్రభుత్వ స్థలాలు, పార్కులు కబ్జాకు గురవుతున్నాయని ఫిర్యాదులు అందాయి. రామచంద్రాపురంలో శ్రీనివాస నగర్‌లో కుల సంఘాల పేరుతో ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్నారని స్థానికులు తెలిపారు. బాచుపల్లిలో రహదారి విస్తరణలో భాగంగా వరద కాలువను మురుగు కాలువకు కలపడం వల్ల భవిష్యత్తులో వరద ముప్పు పొంచి ఉందని బాచుపల్లి నివాసితులు హైడ్రా దృష్టికి తీసుకెళ్లారు. వచ్చిన ఫిర్యాదులన్నింటినీ పరిశీలించిన కమిషనర్ రంగనాథ్, తక్షణమే క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ప్రజల దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి




హైదరాబాద్ కలెక్టర్ హరిచందన

**ప్రజాపక్షం / హైదరాబాద్ సిటీ బ్యూరో :** ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన అధికారులను ఆదేశించారు. జిల్లా కలక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వారి నుంచి ఆమె దరఖాస్తులు స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి ప్రజల నుంచి అర్జీలను తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను శాఖల వారీగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. నేరుగా వచ్చి ఇచ్చిన వాటినే కాకుండా వాట్సాప్ ద్వారా వచ్చిన అర్జీలకు కూడా సమాన ప్రాదాన్యమివ్వాలన్నారు. సోమవారం నాటి ప్రజావాణిలో డబుల్ బెడ్‌రూం ఇండ్లకు సంబంధించి నాలుగు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 174 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం 46, ఇతర శాఖలకు చెందినవి 14 కలిపి మొత్తం 238 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ పిడి అశోక్ చక్రవర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారి రామక్రిష్ణ, జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకట్, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ జ్యోతి, జిల్లా సంక్షేమశాఖాధికారులు ఆశన్న, కోటాజి,ప్రవీణ్‌కుమార్,ఇలియాస్ అహ్మద్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పవన్‌కుమార్‌తో పాటు ఇతర శాఖల అధికారులు, అర్జీ దారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'గైడింగ్ లైట్' విగ్రహం మహిళా సాధికారతకు ప్రతీక



టిజిపిఎ డైరెక్టర్ అభిలాష బిస్త్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** 'గైడింగ్ లైట్' విగ్రహం మహిళా సాధజకారతకు ప్రతీక అని తెలంగాణ పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ పేర్కొన్నారు. నార్సింగిలోని పోలీసు అకాడమీలో ఏర్పాటు చేసిన 'గైడింగ్ లైట్' విగ్రహాన్ని సోమవారం ఆమె ఆవిష్కరించారు. అనంతరం పాటు నూతనంగా ఏర్పాటు చేసిన లాన్ టెన్నిస్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిలాషబిస్త్ మాట్లాడుతూ.. గైడింగ్ లైట్ విగ్రహం మహిళా గౌరవం, సాధికారత, ఆశ, న్యాయం పట్ల నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో అజ్ఞానం, అన్యాయంపై వెలుగు ఎల్లప్పుడూ విజయం సాధిస్తుందనే సందేశాన్ని ఇది అందిస్తుందని పేర్కొన్నారు. అకాడమీలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తి పెంపొందించడంలో లాన్ టెన్నిస్ కోర్టు ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లుగా ఉన్న రిజర్వ్ ఇన్స్పెక్టర్లకు స్పోర్ట్స్ కిట్‌లను కూడా పంపిణీ చేశారు.కార్యక్రమంలో అకాడమీ అభివృద్ధికి సహకరిస్తున్న అధికారులను డైరెక్టర్ అభినందించారు. డిప్యూటీ డైరెక్టర్లు డి.మురళీధర్, వెంకటేశ్వర్లు, జి.కవిత, కె.ఆర్.కె.ప్రసాద్, శ్రీరామమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్లు ఘంటా వెంకట్రావ్, నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, రమణ, భరత్, వి.శ్రీనివాసరావు, నరహరి, యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, ఏవో యాదమ్మతో పాటు ఇండోర్, ఔట్‌డోర్ డిఎస్‌పిలు, ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

సిఎంసి కమిషనర్ జి.సృజన

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) పరిధిలోని పౌరుల సమస్యలను అత్యంత వేగంగా, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కమిషనర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. మాదాపూర్ 'న్యాక్' భవనంలోని సీఎంసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన తొలి 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి ఆమె ప్రజల నుంచి నేరుగా వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పౌరుల నుండి మొత్తం 41 ఫిర్యాదులు, విన్నపాలు అందాయి. కమిషనర్ మాట్లాడుతూ అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కార మార్గాలను చూపాలంటూ సంబంధిత అధికారులకు కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యానికి తావులేకుండా పౌరులకు సేవలు అందించాలని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అదనపు కమిషనర్లు, అన్ని విభాగాల విభాగాధిపతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ స్వాతికి ఉమెన్ లీడర్‌షిప్ నేషనల్ అవార్డు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఉమెన్ లీడర్ షిప్ నేషనల్ అవార్డుకు ఇండియన్ రిపబ్లిక్ టీవీ తెలంగాణ బ్యూరో ఇన్‌చార్జి స్వాతి ఎంపికైంది. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో పలు రంగాల మహిళలకు ఈ అవార్డును అందించేందుకు కమిటీ పలువురిని ఎంపిక చేసింది. ఈ సందర్భంగా అవార్డు ఎంపిక లెటర్‌ను హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో స్వాతికి అందజేశారు. కాన్షిరాం జయంతిని పురస్కరించకుని మార్చి 15న తిరుపతిలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ఆమెకు అందజేయనున్నారు. సూర్యాపేట జిల్లాకు చెందిన స్వాతి జర్నలిస్టుగా పనిచేయడంతోపాటు మహిళ, సామాజిక ఉద్యమాల్లో తన వంతు కృషి చేస్తున్నారు. ఆమెను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డుకు ఎంపికైన స్వాతిని బీఎస్ఏ ప్రతినిధులు అభినందించారు. ఏపీ, తెలంగాణ, కేరళ, పుదుచ్చేరి, కర్ణాటక, తమిళనాడు నుంచి సుమారు 600 మంది ప్రతినిధులు అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధులు తెలిపారు.



## బాలికలకు నాప్‌కిన్స్ పంపిణీ

**ప్రజాపక్షం/ముషీరాబాద్ :** శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యానగర్, నల్లకుంట ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో రెండు రోజులుగా బాలికలకు సానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ చేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి తెలిపారు. విద్యార్థినులకు తినుబండారాలను కూడా అందించామన్నారు. కార్యక్రమాల్లో సంస్థ ప్రతినిదులు సుబ్బలక్ష్మి, మార్గరేట్, రాణి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.



## కవి కోకిల జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/త్యాగరాయగానసభ :** కవి కోకిల సరోజినీనాయుడు జయంతి వేడుకలు త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కవిసమ్మేళనంలో ఇరవై మంది కవులు కవితాగానం చేశారు. డా.ఉమాశశి, శశిబాల సాహితీవేత్తలు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. కమలాకర లలిత కళాభారతి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కవితాగానం చేసిన వారుఎన్వీ రఘువీర్ ప్రతాప్, మిద్దెసురేశ్, గుళ్ళపల్లి ఆంజనేయులు, డా.నాగేశ్వరరావు, అవుసలి ఆంజనేయులు, లలితాపరమేశ్వరి, డా.చీదెళ్ళ సీతాలక్ష్మి, పరిమె వెంకట సత్యమూర్తి తదితరులు ఉన్నారు.

# సూపర్–8లో భారత్

## పాక్‌పై ఎనిమిదో విజయం



**కొలంబో :** టి–20 ప్రపంచకప్‌లో భారత్ దుమ్మురేపింది! ప్రియమైన ప్రత్యర్థి పాకిస్థాన్‌పై బెబ్బులిలా విరుచుకుపడింది. సండే బ్లాక్‌బస్టర్‌గా టీమ్‌ఇండియా పాక్‌ను చిత్తుగా ఓడించింది. మెగాటోర్నీలో తమ అజేయ రికార్డును అప్రతిహతంగా కొనసాగిస్తూ ఏకంగా ఎనిమిదోసారి విజయఢంకా మోగించి..మరో మ్యాచ్ మిగిలుండగానే సూపర్–8 బెర్తు ఖరారు చేసుకుంది. కొలంబో గడ్డ మీద త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించింది. ప్యాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ ధనాధన్ అర్ధసెంచరీతో చెలరేగిన వేళ పోరాడే స్కోరు అందుకున్న టీమ్‌ఇండియా సమష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. పాక్ బౌలర్లను ఉతికి ఆరేస్తూ కిషన్ బౌండరీలతో శివతాండవం చేశాడు. బుమ్రా, హార్దిక్ పాక్‌ను ఆదిలోనే దెబ్బతీయగా, అక్షర్, వరుణ్ మిగతా లాంఛనాన్ని పూర్తి చేశారు. వీరి ధాటికి 114 పరుగులకే కుప్పకూలిన పాక్ 61 పరుగుల తేడాతో మట్టికరిచింది. హ్యాట్రిక్ విజయాలతో డిఫెండింగ్ చాంపియన్ భారత్ టాప్ గేర్‌లో దూసుకెళుతుండగా, పాక్ సూపర్–8 ఆశలు మిణుకుమిణుకుమంటున్నాయి.

ఫార్మాట్ ఏదైనా ప్రపంచకప్ టోర్నీల్లో దాయాది పాకిస్థాప్‌కు చుక్కలు చూపెట్టే టీమ్‌ఇండియా.. ఆ సంప్రదాయాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తూ మరోసారి విజయ దుందుభి మోగించింది. ఇరు జట్ల మధ్య కొలంబో ఆతిథ్యమిచ్చిన గ్రూప్–ఎ మ్యాచ్‌లో భారత్.. 61 పరుగుల తేడాతో చిరకాల ప్రత్యర్థిని మట్టికరిపించి సూపర్–8 బెర్తును ఖరారు చేసుకుంది. అదీగాక ఐసిసి టి–20 టోర్నీల్లో పాక్‌పై భారత ఆధిపత్యాన్ని 8 1కు పెంచుకుంది. మ్యాచ్‌లో పాక్ ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా.. ఇషాన్ కిషన్ (40 బంతుల్లో 77 (10 ఫోర్లు, 3 సిక్సు) మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌కు తోడు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (29 బంతుల్లో 32, 3 ఫోర్లు) నిలకడైన ఆటతో 20 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 175 రన్స్ చేసింది. చేదనలో భారత బౌలర్ల సమష్టి ప్రదర్శనతో పాక్ 18 ఓవర్లకు 114 రన్‌లకు తోకముడిచింది. ఉస్మాన్ ఖాన్ (34 బంతుల్లో 44, 6 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా షాహిన్ అఫ్రిది (19 బంతుల్లో 23 నాటౌట్, 2 ఫోర్లు, 1 సిక్స్) ఆడకుంటే ఆ జట్టు పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. హార్ధిక్ (2/16), బుమ్రా (2/17), వరుణ్ (2/17), అక్షర్ (2/29) తలా రెండు వికెట్లు పడగొట్టి పాక్ పనిపట్టారు. ఇషాన్కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' దక్కింది.

**పవర్ ప్లేలోనే ఖేల్ ఖతం..** ఇషాన్ మినహా మిగిలిన భారత బ్యాటర్లు ఆచితూచి ఆడిన పాక్ బ్యాటర్లు ఎలా స్పందిస్తారు? అన్న ఉత్కంఠకు తొలి మూడు ఓవర్లలోనే తెరపడింది. పవర్ ప్లేలోనే పాక్ ఓటమి దాదాపుగా ఖాయమైంది. హార్ధిక్, బుమ్రా, అక్షర్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ఆ జట్టు తొలి 6 ఓవర్లలో టాప్ ఆర్డర్‌ను కోల్పోయి ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేక పోయింది. హార్ధిక్ తొలి ఓవర్లోనే ప్రమాదకర సాహిబ్జాదా ఫర్హాన్‌ను డకౌట్ చేసి పాక్ పతనానికి శ్రీకారం చుట్టాడు. రెండో ఓవర్‌లో బంతినందుకున్న బుమ్రా.. ఐదు బంతుల వ్యవధిలో రెండు కీలక వికెట్లు పడగొట్టి దాయాదిని చావుదెబ్బ కొట్టాడు. రెండో బంతికి అయూబ్ (6)ను అద్భుతమైన ఇన్స్వింగర్తో వికెట్ల ముందు బలిగొన్న అతడు.. ఆఖరి బంతికి కెప్టెన్ సల్మాన్(4)ను బోల్తా కొట్టించాడు. ఐదో ఓవర్లో అక్షర్.. బాబర్ ఆజమ్ (5)ను క్లీన్‌బౌల్ చేయడంతో ఆ జట్టు పవర్ ప్లేలో 38/4తో నిలిచింది. ఈ క్రమంలో పాక్ను కీపర్ ఉస్మాన్ ఆదుకునే యత్నం చేశాడు. దూకుడుగా ఆడుతూ భారత స్పిన్నర్లను ఎదుర్కున్న అతడు.. షాదాబ్ ఖాన్ (14)తో కలిసి ఐదో వికెట్కు 39 రన్స్ జోడించాడు. కానీ అక్షర్ 11వ ఓవర్లో ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. అంతే..! ఆ తర్వాత పాక్ లోయరార్డర్ తోకముడవడానికి పెద్దగా టైమ్ పట్టలేదు.


**ఇ'షాన్దార్' ఇన్నింగ్స్...** టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా.. పాక్ పనిపడతాడనుకున్న అభిషేక్ శర్మ వికెట్‌ను ఫస్ట్ ఓవర్లోనే కోల్పోయింది. పాక్ సారథి వేసిన తొలి ఓవర్ ఆఖరి బంతిని పుల్ చేయబోయి మిడాన్లో అఫ్రిదికి చిక్కాడు. అభిషేక్ గండాన్ని తప్పించుకున్నామని సంబురపడ్డ పాక్ ఆశలపై ఇషాన్ నీళ్లు చల్లాడు. షాహిన్ బౌలింగ్లో సిక్స్తో వేట ఆరంభించిన అతడు.. అబ్రార్ ఐదో ఓవర్లో 6, 4 బాదాడు. అతడే వేసిన ఏడో ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో అతడి అర్ధశతకం కూడా పూర్తయింది. దూకుడుగా ఆడే క్రమంలో ఇషాన్‌ను 9వ ఓవర్లో అయూబ్ బౌల్ చేయడంతో 87 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఇషాన్ నిష్క్రమణ తర్వాత భారత స్కోరు వేగం తగ్గింది. పాక్ సారథి వరుసగా స్పిన్నర్లతో వేయించి టీమ్‌ఇండియా భారీ స్కోరుకు అడ్డుకట్ట వేయగలిగాడు. తిలక్, సూర్య క్రీజులో ఉన్నా సింగిల్స్, డబుల్స్కే పరిమితమయ్యారు. అయాబ్ ఒకే ఓవర్లో తిలక్, హార్ధిక్ను ఔట్ చేసి షాకిచ్చినా ఆఖర్లో శివమ్ దూబె (17 బంతుల్లో 27, 3 ఫోర్లు, 1 సిక్స్), రింకూ సింగ్ (11) మెరుపులతో భారత్ 170 పరుగుల మార్కును దాటేసింది.

# ఇటలీపై ఇంగ్లాండ్ గెలుపు




**కోలకత్తా :** టి–20 వరల్డ్ కప్‌తో సోమవారం ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 24 రన్స్ తేడాతో నెగ్గింది. దీంతో ఆ జట్టు గ్రూపు–సి నుంచి సూపర్–8లోకి వెళ్లింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత ఓవర్లలో 202 రన్స్ స్కోరు చేసింది. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇటలీ 178 రన్స్ చేసి ఆలౌటైంది. ఇటలీ ప్లేయర్ బెన్ మానెంటి 25 బంతుల్లో 60 రన్స్ చేసి కాసేపు దడ పుట్టించాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి. జస్టిస్ మోస్కా 34 బంతుల్లో 43 రన్స్, గ్రాంట్ స్టీవార్ట్ 23 బంతుల్లో 45 రన్స్ చేశారు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌లో విల్ జాక్స్ శరవేగంగా హాఫ్ సెంచరీ కొట్టాడు. కేవలం 22 బంతుల్లో అతను 53 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌తో 4 సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి. ఇంగ్లండ్ బ్యాటర్లలో ఫిల్ సాల్ట్ 28, జాకబ్ బేతల్ 23, టామ్ బాంటన్ 30 రన్స్ స్కోరు చేశారు.

యువతరంగం



## యువతపై సోషల్ మీడియా

# తీవ్ర ప్రభావం!

గాజియాబాద్‌లో ముగ్గురు సోదరీమణులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని, విషాదాన్ని కలిగించింది. ఇలాంటి విషాదకర సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు సమాజం ఒక స్పష్టమైన కారణాన్ని, వెంటనే తీసుకోవాల్సిన కఠిన చర్యను వెతుక్కుంటుంది. ఈ సందర్భంలో ప్రజా ఆగ్రహం ప్రధానంగా సోషల్ మీడియాపై కేంద్రీకృతమైంది. పిల్లల మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న ప్రధాన కారణం అదే అన్న భావన బలపడింది. అయితే సమాజంలో ఉన్న క్లిష్టమైన సమస్యలకు సులభమైన పరిష్కారాలు అరుదుగా ఫలిస్తాయి. సోషల్ మీడియా కౌమార వయస్సు పిల్లల్లో మానసిక ఒత్తిడిని పెంచే అంశం కావచ్చు గానీ, దాన్ని పూర్తిగా నిషేధించడం ఒక ఆలోచన లేని ప్రతిస్పందనగా మారే ప్రమాదం ఉంది. అసలు సవాలు పిల్లలను రక్షించడం మాత్రమే కాకుండా, వారి హక్కులు, స్వాతంత్ర్యం, ఆధునిక జీవితంలో భాగస్వామ్యాన్ని కూడా కాపాడటంలో ఉంది. పరిశోధనలు చూపిస్తున్నదేమిటంటే, అధికంగా సోషల్ మీడియా వినియోగించే కౌమార వయస్సు పిల్లల్లో ఆందోళన, నిరాశ, స్వీయహాని ఆలోచన లు, శరీర రూపంపై అసంతృప్తి వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా అమ్మాయిలపై దీని ప్రభా వం ఎక్కువగా ఉంటుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇతరులతో నిరంతర పోలికలు, సైబర్ వేధింపులు, ఎప్పుడూ ఒక నిర్దిష్ట రూపంలో కనిపించాలనే ఒత్తిడి వారి మానసిక సున్నితత్వాన్ని మరింత పెంచుతుంది. అయినప్పటికీ, ఈ ప్రభావాలను జాగ్రత్త గా విశ్లేషించాలి. సోషల్ మీడియా ఒక్కటే కారణంగా ఈ సమస్యలు వస్తాయని చెప్పడం సరైనది కాదు. ఒంటరితనం, చదువులో ఒత్తిడి, కుటుంబ సమస్యలు వంటి ఇతర అంశాలతో కలిసి ఇది పనిచేస్తుంది. సోషల్ మీడియా ప్రభావాన్ని అతిగా చూపించడం వల్ల అసలు మూలకారణాలను పట్టించుకోకపోయే ప్రమాదం ఉంది. సమస్య ఉన్నదన్నది నిజమే కానీ, దానికి ఎలా స్పందించాలి అన్నదే అసలు ప్రశ్న. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు ఈ విషయంలో కఠిన నియంత్రణ వైపు అడుగులు వేస్తున్నాయి. ఆస్ట్రేలియా పదహారేళ్లలోపు పిల్లలకు ప్రధాన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను నిషేధించింది. స్పెయిన్ వంటి దేశాలు కూడా ఇలాం టి ప్రతిపాదనలు తీసుకువచ్చాయి. భారతదేశ సందర్భంలో సోషల్ మీడియా నిషేధం అమలు పరంగా కూడా విఫలమయ్యే అవకాశమే ఎక్కువ. సాంకేతికంగా చూస్తే, ఇలాంటి నిషేధాలను దాటవేయడం చాలా సులభం. చాలా మంది కౌమార వయస్సు పిల్లలు నియంత్రణ సంస్థలకంటే డిజిటల్ పరిజ్ఞానం ఎక్కువగా కలిగి ఉంటారు. విపిఎన్‌లు, ప్రత్యామ్నాయ యాప్‌లు వంటివి ఉపయోగించి వారు నిషేధాలను సులభంగా తప్పించుకుంటారు. అంతేకాదు, ప్రధాన ప్లాట్‌ఫారమ్‌లపై నిషేధం వేటు పడితే, వారు నియంత్రణ లేని, ఎన్‌క్రిప్టెడ వేదికలవైపు వెళ్లే అవకాశం ఉంది. అక్కడ బాలల లైంగిక వేధింపులు, తీవ్రవాద భావజాలం, దో పిడీ వంటి ప్రమాదాలు మ రింత పెరుగుతాయి. వయస్సు నిర్ధారణ పేరుతో గుర్తింపు పత్రాల ద్వారా నిఘా పెట్టడం గోప్యతకు కూడా తీవ్రమైన ముప్పుగా మారుతుంది.



సోషల్ మీడియా సామాజిక విలువ. చాలా మంది యువతకు, ముఖ్యంగా అంచున ఉన్న వర్గాలకు చెందిన పిల్లలకు, ఆన్‌లైన్ వేదికలు ఒక సముదాయం, ఒక గుర్తింపు, ఒక మద్దతుగా ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల యువత, సామాజికంగా ఒంటరిగా ఉన్న పిల్లలు, ఎల్‌జిబిటిక్యు వర్గాలకు చెందిన వారు తమ భావాలను వ్యక్తపరచడానికి, సలహా పొందడానికి డిజిటల్ ప్రపంచాన్ని ఆధారంగా చేసుకుంటారు. ఈ వేదికలను పూర్తిగా తీసేయడం వల్ల వారి ఒంటరితనం మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఇది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కన్నా దెబ్బతీసే అవకాశం ఎక్కువ. పిల్లల జీవితాలను ప్రభావితం చేసే విధానాలు రూపొందించే సమయంలో వారి స్వరం చాలా అరుదుగా వినిపిస్తుంది. వారిని భాగస్వాములుగా కాకుండా, కేవలం రక్షణ అవసరమైన అంశాలుగా మాత్రమే చూస్తారు. ఒక ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యంలో, ప్రభావిత వర్గాల అనుభవాలను వినడం, అర్థం చేసుకోవడం అవసరం. యువతను సంప్రదించకుండా రూపొందించిన నియంత్రణలు సమస్యను తప్పుగా అర్థం చేసుకునే ప్రమాదం ఉంది. సోషల్ మీడియా నిషేధం భారత దేశంలో లింగ అసమానతను కూడా పెంచే అవకాశం ఉంది.

సోషల్ మీడియా వల్ల ప్రతికూల ప్రభావం పడకుండా ఉండాలంటే, పిల్లలను నియంత్రించడం కాకుండా టెక్నాలజీ కంపెనీలను నియంత్రించడంపై దృష్టి పెట్టడం అత్యవసరం. సోషల్ మీడియా అల్గోరిథమ్‌లు వినియోగదారులను ఎక్కువసేపు ఆకర్షించేందుకు, లాభాలను పెంచేందుకు రూపకల్పన జరుగుతుంది. ఇవి పిల్లల మానసిక ఆరోగ్యంపై చూపే ప్రభావానికి సంస్థలను బాధ్యత వహింపజేయాలి. అమలు చేయగల డ్యూటీ ఆఫ్ కేర్ బాధ్యతలు, పోటీ చట్టాలు, హానికరమైన డిజైన్ పద్ధతులపై కఠిన చర్యలు అవసరం.



సాధారణ పరిపాలనా సంస్థలకన్నా, సాంకేతిక నైపుణ్యం ఉన్న స్వతంత్ర నియంత్రణ సంస్థలు దీనికి అనుకూలం. అలాగే, సమగ్ర పరిశోధనకు ప్రాధాన్యం ఇవ్వాలి. సామాజిక మాధ్యమాల ప్రభావం వర్గం, కులం, ప్రాంతాన్ని బట్టి ఎలా మారుతుందో అర్థం చేసుకోవాలి. దీర్ఘకాలిక అధ్యయనాల ఆధారంగా విధానాలు రూపొందించాలి. యువతను నేరుగా సంప్రదించి, వారి అనుభవాలను విధాన రూపకల్పనలో భాగం చేయాలి. వారి రోజువారీ జీవితాలను ప్రభావితం చేసే నిర్ణయాల్లో వారి పాత్ర ఉండాలి. సోషల్ మీడియా మాత్రమే కాదు, కృత్రిమ మేధస్సు ఆధారిత చాట్‌బాట్లు కూడా పిల్లల భద్రతపై కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. భావోద్వేగ సహాయం కోసం వీటిపై అతిగా ఆధారపడటం విమర్శాత్మక ఆలోచనలను బలహీనపరచవచ్చు. అన్ని డిజిటల్ సాంకేతికాలపై సమగ్ర, సమాన ప్రమాణాలు అవసరం. ఎంపిక చేసిన వేదికలపై మాత్రమే నియంత్రణ సరిపోదు. ఆలోచనతో కూడిన నియంత్రణ ద్వారా మాత్రమే పిల్లల మానసిక ఆరోగ్యాన్ని కాపాడుతూ, వారి అవకాశాలను, గౌరవాన్ని కూడా రక్షించగలుగుతాము.

# అట్టడుగువర్గాల అభ్యున్నతికి ధర్మభిక్షం అవిశ్రాంత కృషి

సిపిఐ జాతీయ కార్యదర్శి
పల్లా వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** స్వాతంత్ర్య సమరయోధుడు, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, మాజీ ఎంపి ధర్మభిక్షం ఆదర్శ నాయకుడని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. భారత స్వాతంత్ర్య, తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకైన పాత్రను పోషించిన యోధుడు ధర్మభిక్షం అని కొనియాడారు. బొమ్మగాని ధర్మభిక్షం 104వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్, సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటి నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని ప్రభాకర్, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి దామోదర్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో గీత పనివారల సంఘం సమన్వయ కార్యదర్శి బి.నాగభూషణం, ఉపాధ్యక్షుడు కెవిఎల్, ప్రధానకార్యదర్శి సాయిలు గౌడ్, ఆర్‌టిసి సంస్థ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ దోర్నాల వేణు, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలివుల్లా ఖాద్రి, పోలగాని రవి కిషోర్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. అనంతరం పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ధర్మభిక్షం సమాజంలో అట్టడుగువర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన గొప్ప సంస్కర్త అన్నారు. గీత వృత్తిపై ఆధారపడిన కార్మికుల కోసం జాతీయ, రాష్ట్ర స్థాయిలో సంఘాలను ఏర్పాటు చేసి, వారి హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. విద్యార్థి దశ నుంచే అనేక మందిని నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ధర్మభిక్షంకే దక్కిందన్నారు. ఈ.టి.నరసింహ మాట్లాడుతూ ధర్మభిక్షం మాటలు, ఆయన స్ఫూర్తితో ఎంతోమంది విద్యార్థులు ఎఐఎస్ఎఫ్‌లో చేరారని గుర్తు చేశారు. తాను లా చదివే రోజుల్లో ఆయనను కలిశానన్నారు. ధర్మభిక్షం కేవలం ఒక భారత కమ్యూనిస్టు పార్టీకే కాదని, అన్ని పార్టీల వారికి ఆత్మీయుడన్నారు. బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ ధర్మభిక్షం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని, క్రీడాకారుడని గుర్తు చేశారు. దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, ఎంపిగా ధర్మభిక్షం అందించిన సేవలు మరువలేనివన్నారు.


హైదరాబాద్ మఖ్దూంభవన్‌లో...


అబ్దుల్లాపూర్‌మెట్టులో...


హైదరాబాద్..బిసి సంఘాల ఆధ్వర్యంలో


సూర్యాపేటలో...


సంస్థాన్ నారాయణపురంలో..

## విద్యార్థి వ్యతిరేక విధానాలపై

# సమరశీల పోరాటాలు




ఎఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా
మహాసభలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్




**ప్రజాపక్షం/హాలియా:** విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేపడుతామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. సోమవారం హాలియా పట్టణంలో ఎఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా 24వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం శ్వేతారణ పతాకాన్ని ముఖ్య అతిథిగా వచ్చిన సంఘం రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానంతో వల్ల పేదవాడికి నష్టం జరుగుతుందన్నారు. విద్యను కాషాయికరణ చేయడం సమంజసం కాదని తెలిపారు. బడ్జెట్లో విద్యకి కేంద్ర ప్రభుత్వం పది శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అతిథులుగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ నాయకులు పల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సమరశీల పోరాటాలు నిర్వహించాలని, పేద విద్యార్థులకు న్యాయం కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. మహాసభకు జిల్లా అధ్యక్షుడె వలమల్ల ఆంజనేయులు సభాధ్యక్షత వహించారు. మహాసభలో సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, మాజీ కార్యదర్శులు పొదిళ్ల శీనివాస్, పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా యాదయ్య, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ శోభన్‌బాబు, జిల్లా కమిటీ సభ్యులు శైలజ, శివ, వినయ్, విప్లవ్, ఉదయ్, పరమేష్, శ్రీకాంత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ఉద్యమిస్తే ప్రజలు ఆదరిస్తారు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు
చాడ వెంకట్‌రెడ్డి




**ప్రజాప్రక్షం/కరీంనగర్ :** ప్రజల సమస్యల పరిష్కారం కోసం అను నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండి ఉద్యమిస్తే ప్రజలు ఆదరిస్తారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి సిపిఐ నాయకులకు హితవు పలికారు. సోమవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో చిగురుమామిడి మండల పరిధిలోని సుందరగిరి, బొమ్మనపల్లి, కొండాపూర్, రేకొండ ఎంపిటిసి స్థానాలకు సంబంధించిన సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యుడు బోయిని అశోక్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సిపిఐ శ్రేణులు పనిచేయాలని, అందుకు గ్రామాల వారిగా కమిటీలు వేసుకొని ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకవెళ్లాలని, పరిష్కారం కాని యెడల ప్రజలను చైతన్య పరిచి ఉద్యమాలు నిర్వహించాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంపై ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో సిపిఐ బలంగా ఉన్నందున గతంలో ఏ విధంగానైతే ఎంపిపి, జడ్‌పిటిసి స్థానాలను కైవసం చేసుకుని ప్రజల కోసం పనిచేశామో దాన్ని స్ఫూర్తిగా తీసుకొని పని చేయాలని వివరించాలన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, హుస్నాబాద్ నియోజక వర్గ కన్వీనర్ జాగీరు సత్యనారాయణ, చిగురుమామిడి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,చాడ శ్రీధర్‌రెడ్డి, బోయిని వల్లభాయ్ పటేల్, మావురపు రాజు, తేరాల సత్యనారాయణ, గ్రామ శాఖ కార్యదర్శుల ఎనగందుల రాజు, అల్లేపు జంపయ్య, నీల వెంకన్న, చిగురుమామిడి వార్డు సభ్యురాలు రాకం అంజవ్వ పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు ప్రలోభాలకు లొంగరు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు
కలవేన శంకర్



**ప్రజాపక్షం/రామకృష్ణాపూర్ :** ప్రలోభాలకు కమ్యూనిస్టులు లొంగరని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ స్పష్టం చేశారు. సోమవారం క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్మన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలవేన శంకర్ మాట్లాడుతూ సింగరేణి నల్లనేలపై నెత్తురుతో పోరాడిన చరిత్ర తమ పార్టీకి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ అందరూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రమాణ స్వీకారానికి వస్తున్న అభ్యర్థులను అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. గెలుపొందిన 14 మంది అభ్యర్థులు తమతోనే ఉన్నారని, బిఆర్ఎస్, సిపిఐ కూటమి అభ్యర్థులను కాంగ్రెస్ నాయకులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రమాణ స్వీకార సమయానికి అభ్యర్థులు వస్తుండగా, వారిని మాత్రమే హాల్లోకి అనుమతిస్తామని పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం చోటుచేసుకుందని తెలిపారు. అభ్యర్థులను ఒంటరిగా వదిలేస్తే కిడ్నాప్ చేసే అవకాశం ఉందనే ఉద్దేశంతో తాము వెంట వస్తుంటే పోలీసులు అడ్డుకుని సమయాన్ని వృథా చేశారని, అధికార పార్టీ ఎత్తుగడలను, పోలీసుల తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, నాయకులు డాక్టర్ రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌లో ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర మహాసభలు : వినోద్




ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ : ఈ నెల 18, 19, 20 తేదీలలో నిజామబాద్‌లో నిర్వహించే ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎఐ ఎస్‌ఎఫ్ సరూర్ నగర్ మండల కార్యదర్శి పి.వినోద్ పిలుపునిచ్చారు. సోమ వారం హస్తినాపురం డివిజన్‌లోని నవీన కాలేజీలో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కిరంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు విద్యార్థుల పట్ల అవలంబిస్తున్న దోరణిపై విద్యార్థి లోకం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ హాస్టల్‌లో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక అవస్తలు పడుతున్న ప్రభుత్వాలకు చీమకుట్టినట్టు దని ఆరోపించారు. మహాసభల్లో కార్యచరణ రూపొందించి ప్రభుత్వాలపై పోరాటు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అఖిల్, మహేష్, వివేక్, విజయ్. బద్రి తదిదరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి



ప్రజాపక్షం/యాచారం : యాచార మండల పరిధిలోని నందివనపర్తిలోని నందిశ్వరాలయం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. మాజీ ఎంపిపి రాచర్ల వేంకటేశ్వర్లు అద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసంధర్భంగా మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లా డుతూ అన్నదానం చేయడంఎంతో సంతోషంగా ఉందన్నారు. భగవంతుని దయతో ఈ అన్నదాన కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మూడెడ్ల వెంకట్‌రెడ్డి, నర్రేబాష, నర్రే శ్రీశైలం,జంగయ్య, రవి,సుభాష్,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కల్యాణం


ప్రజాపక్షం/యాచారం : మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని పురాతన సిద్దేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభ వంగా కనుల పండుగగా జరిగింది. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరైనారు. శివపార్వతుల కల్యాణంలో బిఎ న్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ పెద్దలు జోగిరెడ్డి , వెంకట్‌రెడ్డి దంపతులు కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో అలయ నిర్వాకులు కాళ్ళ జంగయ్య, చంటి , రాంరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన మాజీ జడ్పిటిసి



ప్రజాపక్షం/కేశంపేట: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బండలాగుడు పోటీలను మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి ప్రారం భించారు. సోమవారం కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామంలో ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా విశాల శ్రావణ్‌రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకొని బండ లాగుడు పోటీలను నిర్వహించడం అనవాయితీగా వస్తుందని తెలిపారు. ఎంతో ఉత్సాహంతో ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్ రెడ్డి, ఉప సర్పంచ్ మల్లేష్, ఉత్సవ కమిటి సభ్యులు శ్రీనివాస్, మాదపురం మల్లేష్, తిరుమల రెడ్డి, వెంక టేష్, చేగురి శ్రీశైలం, పాండు, ఆర్.శంకరయ్య, ఎ.చంద్రశేఖర్, నరేష్‌కు మార్, కుమ్మరి రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రతకు సిసి కెమెరాల ఏర్పాటు



ప్రజాపక్షం/కేశంపేట: దేవాలయ భద్రతలకు సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. సోమవారం మండల పరిధిలోకి అల్వాల గ్రామంలో ఉన్న శివాల యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమీర్ పటేల్ సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని సమీర్ పటేల్ తన సొంత ఖర్చులతో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. దేవాలయానికి వచ్చే భక్తుల భద్రత కోసమే తాను సిసి కెమెరాలను ఏర్పాటు చేనని, ఆలయ పరిసరాలు నిరంతరం నిఘాలో ఉంటాయని సమీర్ పటేల్ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేష్, మద్దూరికృష్ణ, చాకలి శ్రీశైలం, మంగలి శివ, సూరిగౌడ్‌లు పాల్గొన్నారు.

## సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి

ప్రజాపక్షం/కొందుర్గు: రహదారిపై ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేశారు. కొందుర్గు మండల కేంద్రంలోని పరిగి రహదారిపై కల్వర్టు వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఈ కల్వర్టు వద్ద గతంలో సూచిక బోర్డులు లేకపోవడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రమాదాలు జరగకముందే బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుగుతున్నారు.

## నూతన పాలకవర్గానికి సన్మానం

ప్రజాపక్షం/కొత్తూరు: మున్సిపాలిటిలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ పాలకవర్గాన్ని కాంగ్రెస్ నేతలు ఘనంగా సత్కరించారు. సోమవారం పట్ట నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మెన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మెన్ అందె మోహన్ ముదిరాజ్‌లతోపాటు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను పూలమాలలు, శాలువాలతో కాంగ్రెస్ సీనియర్ నేత మహ్మద్ ఇబ్రహీం ఘనంగా సన్మానించారు. షాద్‌నగర్ పట్టణ అభివృ ద్ధిలో నూతన పాలకవర్గం చురుకైన పాత్ర పోషించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలని ఆకాంక్షించారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపల్‌లో హైడ్రామా!

- బిఆర్‌ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి మిస్సింగ్
- కౌన్సిల్ ఎదుట భార్య, కొడుకు ఆందోళన
- చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నేటికి వాయిదా
- ఆమనగల్లు మున్సిపాలిటీలో ఏకమైన కాంగ్రెస్, బిజెపి
- మున్సిపాలిటీ ముందు బిఆర్‌ఎస్ శ్రేణులు ఆందోళన.. తోపులాట

స్వతంత్రుల మద్ధతుతో మొయినాబాద్‌లో కాంగ్రెస్ హస్తగతం

షాద్‌నగర్, శంకర్‌పల్లి, చేవెళ్ల మున్సిపాలిటీల్లో కొలువుదీరిన నూతన పాలకవర్గం



ప్రజాపక్షం/రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ లలో కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో అనున్యమైన సంఘటనలు చోటు చేసుకు న్నాయి. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో హైడ్రామా కొనసాగింది. 19వ వార్డు బిఆర్‌ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఆకుల యాదగిరి కన్పించడం లేదంటూ ఆయన భార్య, కుమారుడు కౌన్సిల్ ముందు ఆందోళనకు దిగడంతో తీవ్రగందరగోళం నెలకొంది. ప్రమాణ స్వీకారం తర్వాత అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇదే సమయంలో కొంతమంది గుర్తు తెలి యని వ్యక్తులు మున్సిపల్ సమావేశ మందిరంపైకి రాళ్లు రువ్వడం, ఆఫీసు అద్దాలు ధ్వంసమవడం తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీసింది. దీంతో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేస్తు న్నట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి అనంతరెడ్డి ప్రకటించారు. ఇదిలా ఉండగా బిజెపి కౌన్సిలర్ల మద్దతు ఆమనగల్ మున్సిపాలిటీని, ఇండిపెండెంట్ కౌన్సిలర్ల సహకారంతో మొయినాబాద్ మున్సిపాలిటీలను అధికార కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవు లను హస్తగతం చేసుకుంది. కాగా చేవెళ్ల, శంకర్‌పల్లి, షాద్‌నగర్ మున్సిపాలిటీల్లోని చైర్మన్, వైస్ చైర్మన్ పదవు లను సైతం అధికార కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకుంది.

### 'ఇబ్రహీంపట్నం'లో టెన్షన్ టెన్షన్

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులు ఉండగా, ప్రతిపక్ష బిఆర్‌ఎస్ 13 స్థానాలను గెలుచు కుంది. కాంగ్రెస్ 8 స్థానాలు, బిజెపి రెండు, ఒక స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. ఇక్కడ ప్రతిపక్ష బిఆర్‌ఎస్‌కి స్పష్టమైన మెజార్టీ లభించింది. అయితే ఎలాగైనా ఈ పీఠాన్ని దక్కించుకోవాలనే ఆలోచనతో అధికార కాంగ్రెస్ పార్టీ హైడ్రామాకు తెర లేపింది. ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహా 23 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. కాగా బిఆర్‌ఎస్ 19వ వార్డు అభ్యర్థి ఆకుల యాదగిరి ఆఖరి నిమిషం వరకు రాకపోవడం వివాదానికి కారణమైంది. కన్పించకుండా పోయిన తన భర్తను చూపించాలని డిమాండ్ చేస్తూ ఆయన సతీమణి వసంతతోపాటు ఆయన కుమారుడు ఆందోళనకు దిగ డంతో కౌన్సిల్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసు బందోబస్తు మధ్య సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ముగిసినప్పటికీ మధ్యాహ్నం 12.30 గంటలకు చేపట్టిన చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక సమావేశం రసాబాస మారింది. ఇదే సమయంలో బయటి నుండి కొంతమంది కౌన్సిల్‌పై రాళ్ల వర్షం కురిపించడంతో పోలీసులు అప్ర మత్తమై వారిని అదుపులోకి తీసుకున్నారు. మున్సిపాలి టీని చుట్టుముట్టేందుకు వచ్చిన బిఆర్‌ఎస్ ఆందోళన కారులను చెదరగొట్టారు. తీవ్ర ఉద్రిక్తతల మధ్య చివరకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి అనంతరెడ్డి ప్రకటించారు. కౌన్సిల్‌లో చోటు చేసుకున్న గలాటలో ఆర్‌డిఒ అనంతరెడ్డి చేతికి స్వల్ప గాయమైంది.

### ఆమనగల్లులో ఏకమైన కాంగ్రెస్, బిజెపి

ఆమనగల్లు మున్సిపాలిటీలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిజెపిలు ఏకమ య్యాయి. బిఆర్‌ఎస్ నుంచి గెలుపొందిన 6వ వార్డు కౌన్సిలర్ పత్యానాయక్ ఆఖరు నిమిషంలో అధికార కాంగ్రెస్‌లో చేరి, చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు. చైర్మన్ ఎన్నిక తర్వాత ఆగ్రహించిన బిఆర్‌ఎస్ శ్రేణులు ఆయన క్లినిక్‌పై దాడీకి దిగాయి. మున్సిపాలిటీలో 15 వార్డులు ఉండగా, వీటిలో 8 బిఆర్‌ఎస్, ఆరు బిజెపి గెలు చుకుంది. కేవలం ఒక సీటును కాంగ్రెస్ గెలుచుకుంది. ఎలాగైనా ఈ పురపీఠాన్ని దక్కించుకోవాలని భావించిన అధికార కాంగ్రెస్ ఇక్కడ బిజెపితో పొత్తుకు పూనుకుంది. బిఆర్‌ఎస్ నుంచి గెలుపొందిన పత్యానాయక్‌కు చైర్మన్ పదవిని ఎరగావేసి,ఆయన్ను తమపార్టీలో కలిపేసుకున్న కాంగ్రెస్ ఇక్కడ మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. బి ఆర్‌ఎస్‌ను వీడి ఆఖరి నిమిషంలో కాంగ్రెస్‌లో చేరిన పత్యానాయక్ చైర్మన్‌గా ఎన్నిక కాగా, బిజెపి అభ్యర్థి తల్లోజు గీత వైస్‌చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. పత్యా నాయక్ పార్టీ ఫిరాయింపును బిఆర్‌ఎస్ శ్రేణులు జీర్ణించుకోలేదు. ఆయన క్లినిక్ సహా మెడికల్ షాపుపై దాడి చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీ లించారు. పత్యానాయక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

### స్వతంత్రుల మద్దతుతో మొయినాబాద్ హస్తగతం

రెండు రోజుల నుంచి తీవ్ర ఉత్కంఠను రెకెత్తించిన మొయినాబాద్ మున్సిపల్ పీఠం ఎట్టకేలకు అధికార పార్టీ హస్తగతమైంది. స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో ఈ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మున్సిపాలిటీలో 26 వార్డులు ఉండగా, వీటిలో 10 కాంగ్రెస్, ఏడు బిఆర్‌ఎస్, నాలుగు బిజెపి, ఐదు స్వతంత్రులు గెలుచు కున్న విషయం తెలిసిందే. పోటీలో ఉన్న అభ్యర్థులు ఓట్ల కోసం రూ.కోట్లు ఖర్చు చేసినా ఇక్కడి ఓటర్లు ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదు. హంగ్ అనివార్య మైంది. ఎలాగైనా ఈ పీఠాన్ని చేజిక్కించుకోవాలని భావించిన అధికార కాంగ్రెస్ పార్టీ చివరకు స్వతంత్రుల మద్దతుతో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. చైర్మ న్‌గా దుబ్బ సోనియ దర్శన్, వైస్ చైర్మన్‌గా గరుగు రాజు ఎన్నికయ్యారు.





## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/షాద్‌నగర్: ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందు కు కృషి చేయాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి సూచించారు. సోమవారం షాద్‌నగర్ మున్సిపాలిటిలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు నందారం అశోక్ యాదవ్, చల్లా వాణి పాండురంగారెడ్డి, అరిఫాభేగం, ఎస్పీ శివతోపాటు బిఆర్‌ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులను శాలువాలతో ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన కౌన్సిలర్లు అంతే నమ్మకంతో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిల బెట్టుకొని ముందుకు వెళ్తేనే మున్ముందు భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు తాండ్ర వెంకట్‌రెడ్డి, పోమాల్ పల్లి సర్పంచ్ భూపాల్‌రెడ్డి, అడ్డు, భానుశర్మ, దినేష్ సాగర్, రాంనగర్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.



## షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా అగ్గనూరు బసవేశ్వర్ అప్ప






### వైస్‌చైర్మన్‌గా అందె మోహన్ ముదిరాజ్

ప్రజాపక్షం/షాద్‌నగర్: షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా అగ్గనూరు బసవేశ్వర్ అప్ప (బస్వం), వైస్ చైర్మన్‌గా అందె మోహన్ ముదిరాజ్‌లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం షాద్‌నగర్ మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులతో ఎన్నికల అధికారి, కమిషనర్ సునీతా రెడ్డి, ఆర్‌డిఒ సరిత ప్రమాణ స్వీకారం చేయిం చారు. ప్రమాణ స్వీకారం ముగిసిన తరువాత చైర్మన్, వై చైర్మన్‌ల ఎన్నిక కార్యక్రమాన్ని చేప ట్టారు. అధికార కాంగ్రెస్ పార్టీకి 15మంది కౌన్సి లర్లు ఉండగా ఎక్స్ అఫిషియోగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ఓటును కలుపుకొని మొత్తం అధికార కాంగ్రెస్‌కు 16ఓట్లు ఉన్నాయి. 23వ వార్డుకు చెందిన కౌన్సిలర్ అగ్గనూరి బసవేశ్వర్‌ను చైర్మన్ పదవీకి పోటీపడగాచ 25వ వార్డు కాంగ్రెస్ కౌన్సి లర్ సి.పెంటయ్య ప్రతిపాదించగా 10వ వార్డు కౌన్సిలర్ నడికూడ శ్రావణి బలపరచడంతో చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. ప్రతిపక్ష బిఆర్‌ఎస్ పార్టీ నుండి మొత్తం 11మంది కౌన్సిలర్లు ఉండగా స్వతంత్ర అభ్యర్థి బిఎస్ సుధీర్‌ను కలుపుకొని మొత్తం 12మందికి చేరారు. అందులో చైర్మన్ పదవి కోసం 28వ వార్డుకు చెందిన లక్ష్మీ ప్రసన్న వేణు పోటీ చేయగా 26వ వార్డుకు చెందిన ఎస్‌పి శివ ప్రతిపాధించగా 20వ వార్డుకు చెందిన పిన మోని గోపాల్ బలపరిచారు. దాంతో మెజార్టీ సభ్యులు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్గనూరు బసవేశ్వర్‌ను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ కోసం 14వ వార్డు కౌన్సిలర్ అందె మోహన్ ముదిరాజ్ పోటీ చేయగా ప్రతిపక్ష పార్టీ నుండి ఎవరు లేకపోవడం తో వైస్ చైర్మన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులు అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లతోపాటు కౌన్సిలర్లకు పూల బోకే ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఆర్‌డిఒ సరిత, తహసీ ల్దార్ నాగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్




ప్రజాపక్షం/షాద్‌నగర్: ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యంగా పని చేసున్నామని తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. సోమవారం స్థానిక మున్సిపాలిటీలో కొత్తగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లను అభినంధిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కల్పించాలన్నదే లక్ష్యమని, ఆ దిశగా ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. వెనుకబడిన వర్గాలను ప్రొత్సహిం చేందుకు ఎంతో కృషి చేస్తుందని, ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్దంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

### నమ్మకాన్ని వమ్ము చేయను

### మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ అప్ప

కాంగ్రెస్ అధిష్టానం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ అప్ప తెలిపారు. షాద్‌నగర్ మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు తీసుకువెళ్ళిందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన కౌన్సిలర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని వైస్‌చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్ అన్నారు. తనపై నమ్మకం పెట్టి వైస్ చైర్మన్ బాధ్యతలు ఇచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

### అంబరానంటిన కాంగ్రెస్ నేతల సంబరాలు

షాద్‌నగర్ మున్సిపాలిటీలో కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేసి చైర్మెన్, వైస్ చైర్మెన్‌గా బాధ్యతలు తీసుకున్న తరువాత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి మున్సిపల్ కార్యాలయం నుండి చౌరస్తా మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకొకుండా షాద్‌నగర్ ఏసిపి లక్ష్మీ నారాయణ, సిఐ విజయ్‌కు మార్ నేతృత్వంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, భీష్వ కిష్టయ్య, మాజీ జడ్పిటిసి సభ్యులు విశాల శ్రావణ్‌రెడ్డి, పి.వెంకట్‌రాంరెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్‌లతోపాటు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడలు అవసరం

నారాయణ హైస్కూల్

హస్తినాపురం బ్రాంచ్ ప్రిన్సిపాల్ జివిఎల్ శారద




ప్రజాపక్షం/రంగారెడ్డి: ప్రతి విద్యార్థికి విద్యతోపాటు క్రీడలు అవసరమని నారాయణ హైస్కూల్ హస్తినాపురం బ్రాంచ్ ప్రిన్సిపాల్ జివిఎల్ శారద అన్నారు. ఇటీవాలా కుంచెట్టి ఖేల్ క్షేత్ర ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సరూ ర్‌నగర్,గచ్చిబౌలి స్టేడియాల్లో ప్రతిష్టాత్మక ఆల్ ఇండియా ఇంటర్‌స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ నిర్వహించబడింది. అండర్14,17 విభాగాలలో అథ్లెటిక్స్,ఖో ఖో, స్విమ్మింగ్, ఇతర క్రీడల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ జాతీయ స్థాయి ఈవెంట్‌లో హైదరాబాద్ నారాయణ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. నారాయణ హైస్కూల్ హస్తినాపురం బ్రాంచ్‌కు చెందిన అక్షర మచునూరి జిమ్నాస్టిక్ విభాగంలో అసాధారణ ప్రతిభ కనబర్చి బంగారు పత కాన్ని సాధించింది. మరో విద్యార్థిని లాస్యశ్రీ వుట్ల రజత పతకాన్ని గెలుచుకు న్నారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపా ధ్యాయులతో కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు తల్లి దండ్రులతోపాటు స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాది ఖదీర్ హత్యపై సమగ్ర విచారణ

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రావు



ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్: న్యాయవది ఖదీర్ హత్యపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని షాద్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగో పాల్‌రావు, ప్రధానకార్యదర్శి గుండుబావి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం షాద్‌నగర్ కోర్టు సముదాయంలో న్యాయవాదు విధులు బహి స్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాది ఖదీర్ హత్యలో పాల్గొన్న నింధితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం పోరాటడే న్యాయవాదులను రక్షించేందుకు పోలీసులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ద్వారా న్యాయవాద హక్కులను పరిరక్షించేందుకు కృషి చేయాల్సిన అవ సరం ఎంతైనా ఉందని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళ నలకు దిగాల్సి వస్తుందని న్యాయవాదులు హెచ్చరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చీపిరి చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ నరసింహా, న్యాయవాదులు గంతల శివయ్య, విజయ దేశికాచారి, డి.నర్సింహులు, రాజక్ హుస్సేన్, అబ్దుల్ కరీం, బెన్నూరు చంద్రయ్య, చెంది మహేందర్‌రెడ్డి, సబియా సుల్తానా, ఎల్లమోని శ్రీనివాస్, ఇంజ మూరి నర్సింలు, దానక్క సంగమేశ్వర్, ఎం.రమేష్‌బాబు, మాత శ్రీ జాన కమ్మ, ఆంజనేయులు గౌడ్, రేపలింల రామచందర్, పాతపల్లి సురేందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, టి.శ్రీనివాస్, వడ్ల రామచందర్, విజయ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





అబ్దుల్లాపూర్ మెట్టులో ధర్మభిక్షం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారీ తదితరులు

## చైర్మన్‌లుగా ప్రమాణస్వీకారం



ప్రజాపక్షం/వికారాబాద్: జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణస్వీకరణ, చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎన్నికల కోసం ప్రత్యేక అధికారులు హాజరై, వికారాబాద్ మున్సిపల్ అదనపు కలెక్టర్ సుధీర్ మున్సిపల్ చైర్మన్‌గా అనన్యతో పాటు, వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డితో ప్రామాణస్వీకారం చేయిం చారు. కొడంగల్‌లో అదన పు కలెక్టర్ రాజేశ్వరి, మున్సిపల్ చైర్మన్‌గా ఎన్.ఎం ప్రశాంత్‌కుమార్, వైస్ చైర్మన్‌గా మూడవత్ శంకర్, పరిగిలో ఆర్‌డిఒ వాసుచంద్ర, మున్సిపల్ చైర్మన్‌గా కుడుముల రజిత, వైస్ చైర్మన్‌గా హనుమంతు, తాండూర్‌లో డిఆర్‌ఒ మంగ్లీలాల్, మున్సిపల్ చైర్ పర్సన్‌గా పట్లోళ్ల నీరజ, వైస్ చైర్మన్‌గా అబ్దుల్ రాజాక్ ని నియమించారు. ముందుగా నూతనంగా ఎన్నికైన అభ్యర్థుల చేత ప్రమాణం చేయించారు. చైర్మన్ ఎన్నిక కోసం చేతులెత్తే విధానం ద్వారా ఎన్నిక జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు స్పీకర్ ప్రసాద్ కుమార్, రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



## వికారాబాద్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లకు సన్మానం

ప్రజాపక్షం/వికారాబాద్: నూతనంగా వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన స్పీకర్ ప్రసాద్‌కుమార్ కూతురు అనన్యను, వైస్‌చైర్మన్ సుధాకర్‌రెడ్డి, వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. స్పీకర్ సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి మున్సిపల్‌ను రాష్టంలోనే అదర్శ మున్సిపల్‌గా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పావనం నరసింహ ఆకస్మిక మృతి

ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి : సిపిఐ నేత కామ్రేడ్ పావనం నరసింహ సోమవారం ఆకస్మికంగా తుదిశ్వాస విడిచారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నర్సింలు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి. జంగయ్య, రైతు సంఘం నాయకులు పి.నర్సిం లు, కురుమయ్య, వి. రవినాయక్, పి.లక్ష్మ ణ్, తోటపల్లి సాయికిరణ్‌లులు ఆయన నివాసానికి వెళ్లి మృతదేహానికి పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ సేవలో, భూపోరాటాల్లో ఆయన సేవలు కొనియాడదగినవని అన్నారు.





## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాపక్షం/దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లో మహా శివరాత్రి జాగరణ సందర్భంగా గ్రామ యువకులు ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఈ రోజు భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీ యాదవ్ ట్రోఫీ ప్రదానం చేసారు. ఈ టోర్నమెంట్ లో 18 జట్లు పాల్గొనగా విజేతలుగా నిలిచిన సురారం టీమ్ సభ్యులకు ట్రోఫీతో పాటు శ్రీనివాస్ రెడ్డి 25,000 రూపాయలు బహుమతిగా అందించారు. రన్నర్‌గా నిలిచిన భౌరంపేట్ టీమ్ సభ్యులకు మురళీ యాదవ్ 12,500 రూపాయలు బహుమతిగా అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ ను గత 15 సం.గా శివరాత్రి జాగరణ సందర్భంగా యువకులు భౌరంపేట్‌లో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని తెలియజేసారు. అలాగే ఎంతో ఉత్సాహంతో ప్రతీ సంవత్సరం నిర్వహించాలని కోరుతూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు సాయిరాం, శ్రీకాంత్, అక్రమ్, కార్తిక్, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం ప్రారంభం



ప్రజాపక్షం/దుండిగల్ : కుత్బుల్లాపూర్ సూరారం 293 డివిజన్ పరిధిలోని శివాలయం నగర్‌లో ఉన్న పరమశివుడి దేవాలయంలో శివరాత్రి సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని పరుష శ్రీశైలం యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వస్తుల్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసులో పూజారికి యావజ్జీవ కారాగారం



ప్రజాపక్షం/మల్కాజిగిరి : మూడేళ్ల క్రితం ఆలయంలో జరిగిన మహిళ హత్య కేసులో ప్రధాన నిందితుడైన ఆలయ పూజారిని దోషిగా గుర్తించిన న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. మల్కాజిగిరి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2022 సంవత్సరం ఏప్రిల్ 18న ఆలయానికి దర్శనానికి వచ్చిన 56 ఏళ్ల ఉమాదేవి ఆలయంలోనే హత్యకు గురైంది. ఆమె కనిపించటం లేదన్న ఫిర్యాదు మేరకు పోలీసుల దర్యాప్తులో ఆలయ పూజారి అనుముల మురళీకృష్ణ అలియాస్ కిట్టును అదుపులోకి తీసుకొని కొనసాగించిన దర్యాప్తులో తాను ఆమెను నగలకోసం హతమార్చి డ్రమ్ములో దాచి పెట్టినట్లు ఒప్పుకొన్నాడు. ఏసిపిలు నరేష్‌రెడ్డి, శ్యామ్‌ప్రసాద్ రావు, ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్‌రావు నిందితుడిని కోర్టులో హాజరుపరచి చార్జ్‌షీటు దాఖలు చేసారు. సోమవారం నాలుగవ అదనపు మెజిస్ట్రేట్ సుదీర్ఘంగా విచారించి నిందితుడిని దోషిగా నిర్ధారించి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు ప్రకటించారు.

# అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్‌లకు బిజెపి మద్దతు

* ఎల్లపేంట, ఆలియాబాద్‌లలో వైస్ చైర్మన్‌లుగా బిజెపి సభ్యులు
* ఎల్లంపేట, మూడుచింతలపల్లి పురపాలికల్లో బిఆర్ఎస్, ఆలియాబాద్ పురపాలికలో చైర్మన్‌లుగా కాంగ్రెస్

ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి/శామీర్‌పేట: రాష్ట్ర పురపాలిక ఎన్నికల్లో భాగంగా మేడ్చల్ జిల్లాలోని మూడు పురపాలికల సంఘాల్లో చివరి అంకంగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికల కార్యక్రమం సోమవారం ముగిసింది. మూడుచింతలపల్లి పురపాలికలో స్పష్టమైన మెజారిటీ రావటంతో బిఆర్ఎస్ పార్టీ అక్కడ గులాబి జెండా ఎగురవేసింది. ఎల్లంపేట, ఆలియాబాద్ పురపాలికల్లో ఏ ఒక్క పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాకపోవటంతో ఆ రెండింటిని దక్కించుకొనేందుకు అధికారిక కాంగ్రెస్ పార్టీ ఓ పక్క బిఆర్ఎస్ పార్టీ మరో పక్క గత రెండు రోజులుగా పై ఎత్తులు వేసి చివరికి బిజెపి అభ్యర్థుల మద్దతుతో చెరో పురపాలికలో తమ జెండాలెగుర వేసి చైర్మన్ పీఠాన్ని చేపట్టాయి. ఎల్లంపేట, ఆలియాబాద్ మున్సిపాలిటీల్లో పలు నాటకీయ పరిణామాల నడుమ కొనసాగిన ఉత్కంఠభరితంగా ఈ తంతు వివరాల్లోకి వస్తే...

**ఎల్లంపేట పురపాలికలో...**

ఎల్లంపేట మున్సిపాలిటీలో ఉన్న 24 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ 12, కాంగ్రెస్ 8, బిజెపి 4 సీట్లు దక్కగా అధిక సీట్లు వచ్చిన బిఆర్ఎస్ పార్టీకి మ్యాజిక్ ఫిగర్‌కు ఓ సీటు అవసరమైంది. చైర్మన్ ఎన్నికల్లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ ఎక్స్ అఫీషియో సభ్యులుగా నమోదు చేసుకొన్నప్పటికి ఎమ్మెల్యే మినహా ఎంపి



సమావేశానికి హాజరుకాలేదు. ఈ క్రమంలో బిఆర్ఎస్‌కు చెందిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బిజెపి అధినేతలతో చేసిన సంప్రదింపుల ఫలితంగా ఈ పురపాలికలో గెలిచిన బిజెపికి చెందిన నలుగురు సభ్యులు బిఆర్ఎస్ పార్టీకి మద్దతిచ్చేందుకు ముందుకు రావటంతో బిఆర్ఎస్ పార్టీకి అవసరమైన పూర్తి మెజారిటీ లభించటంతో మార్గం సుగమమైంది. ఈ క్రమంలో చైర్మన్‌గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన 8వ వార్డు సభ్యురాలు లావుడియా శ్రీదేవి చైర్మన్ పీఠాన్ని దక్కించుకోగా పరస్పర అంగీకారం మేరకు వైస్ చైర్మన్‌గా బిజెపి పార్టీకి చెందిన 12వ వార్డు సభ్యురాలు మేకల రజిత దేవేందర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. చైర్మన్ స్థానానికి బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీదేవి పేరును చిన్నోల భాస్కర్ ప్రతిపాదించగా సద్ది నిశిత మద్దతు తెలిపారు. మరో పక్క కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా శాంతిని ముత్యాలు గౌడ్ ప్రతిపాదించగా వేణు మద్దతిచ్చారు. ఈ క్రమంలో చైర్మన్ స్థానానికి బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలో ఉండటంతో ఓటింగ్ నిర్వహించటంతో బిఆర్ఎస్ అభ్యర్థికి 17 మంది, కాంగ్రెస్ అభ్యర్థికి 8 మంది మద్దతు లభించింది. దీంతో అధిక ఓట్లు దక్కించుకొన్న బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీదేవి చైర్మన్‌గా ఎంపికైనట్లు ప్రకటించారు. వైస్ చైర్మన్‌గా బిజెపికి చెందిన 12వ వార్డు సభ్యురాలు మేకల రజిత దేవేందర్‌రెడ్డి పేరు ను నరసింహ ప్రతిపాదించగా బిందెల కుమార్ మద్దతు తెలిపారు. ఈ సమయంలో కాంగ్రెస్ సభ్యులు వాకౌ ట్ చేసి సభ నుండి వెళ్లి పోవటంతో రజిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

**ఆలియాబాద్ పురపాలికలో...**

ఆలియాబాద్ పురపాలికలోని 20 వార్డుల్లో కాంగ్రెస్ 8, బిఆర్ఎస్ 7, బిజెపి 3, బిఎస్పీ నుండి ఒకరు, సంతంత్ర అభ్యర్థిగా మరొకరు ఎన్నికవటంతో ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవటంతో హంగ్ అవసరమైంది. చివరి వరకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తమ జెండాను ఎగురవేసేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేసినప్పటికి చివరికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు బిజెపి పార్టీతో చేసిన సంప్రదింపుల ఫలితంగా చైర్మన్ స్థానాన్ని కాంగ్రెస్ దక్కించుకొని వైస్ చైర్మన్ స్థానం బిజెపి అభ్యర్థులు దక్కించుకొన్నారు. చైర్మన్ అభ్యర్థిగా కాంగ్రెస్‌కు చెందిన శిరీష కృష్ణారెడ్డి పేరును వనజ ప్రతిపాదించగా సుధాకర్ రెడ్డి బలపరచగా ఓటింగ్‌లో ఆమెకు 13 ఓట్లు లభించటంతో చైర్మన్‌గా ఎంపికైనట్లు ప్రకటించారు. మరో పక్క వైస్ చైర్మన్‌గా బిజెపి అభ్యర్థి మాలతి మాధవరెడ్డి పేరును గణేష్ ప్రతిపాదించగా స్వప్న బలపరచటం, ప్రత్యర్థులు లేక పోవటంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.



**మూడుచింతలపల్లి పురపాలికలో...**

మూడుచింతలపల్లి పురపాలికలోని 24 వార్డుల్లో బిఆర్ఎస్‌కు 14, కాంగ్రెస్ 9, బిజెపి ఒక స్థానాన్ని దక్కించుకోగా బిఆర్ఎస్ పార్టీ స్పష్టమైన మెజార్టి సాధించుకోవటంతో చైర్మన్, వైస్ చైర్మన్ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ సునాయాసంగా ఎంపికవటానికి సుగమమైంది. చైర్మన్‌గా జాము రవి పేరును విష్ణువర్ధన్‌రెడ్డి ప్రతిపాదించగా నీరజ్ గౌడ బలపరచి ఎన్నికల్లో రవికి 15 ఓట్లు సాధించటంతో రవిని చైర్మన్‌గా ఎంపికైనట్లు ప్రకటించారు. వైస్ చైర్మన్‌గా శశిరేఖరెడ్డిని మౌనిక ప్రతిపాదించగా నవీన్ నాయక్ బలపరచటంతో జరిగిన ఎన్నికల్లో 15 ఓట్లు రావటంతో ఆమెను వైస్ చైర్మన్‌గా ప్రకటించారు.




## గుట్టలో ఎర్రజెండా ఎగురవేయడం ఖాయం



### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ : కొత్తగూడెం స్ఫూర్తితో గుట్టలో ఎర్రజెండాను ఎగురవేయడం ఖాయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. సోమవారం జగద్గిరి గుట్ట కార్యాలయం వద్ద స్వీట్లు పంచుకొని విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను బట్టి ప్రజలు సిపిఐని కోరుకుంటున్నారని, దానికి నిదర్శనం కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఏ పార్టీలతో పొత్తు లేకుండా సిపిఐ ఒంటరిగా పోరాటం చేసి 60సీట్లగాను 23సీట్లు గెలుచుకొని అతిపెద్ద పార్టీగా ఏర్పడిందన్నారు. అటు కాంగ్రెస్ పార్టీ, ఇటు బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెంలో మేయర్ ఎన్నికలకు సిపిఐకి సంపూర్ణ మద్దతును తెలియజేసిందని, ఈ గెలుపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కమ్యూనిస్టులకు స్ఫూర్తిదాయకమైనదని అన్నారు. ప్రత్యర్థి పార్టీలు ఓటర్లకు లక్షలాది రూపాయలను పంచినప్పటికీ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలతోనే సిపిఐ ఉన్నందువల్ల ప్రజలు డబ్బుకు, కులానికి, మతానికి లొంగకుండా సిపిఐకి ఓటు వేసి గెలిపించారని అన్నారు. జగద్గిరిగుట్టలో కూడా సిపిఐ ప్రజల నాలుకలో నిత్యం ఉంటూ అనేక సమస్యల పరిష్కారంలో భాగంగా ఇవాళ జగద్గిరిగుట్టలో బస్తీ దావఖానా, రోడ్డు వెడల్పు, ప్రభుత్వ వైద్యశాల లాంటివి ఏర్పాటు కోసం పోరాటం చేసి విజయం సాధించామన్నారు. అదే విధంగా పరికి చెరువు పరిరక్షణ కొరకు, లక్ష్మీ వెంకటేశ్వరస్వామి భూముల పరిరక్షణ కొరకు, బస్ డిపో ఏర్పాటు కొరకు సిపిఐ పోరాటాలను నిర్వహిస్తున్నదని అన్నారు. రానున్న ఎన్నికల్లో జగద్గిరిగుట్ట ప్రజలు కూడా సిపిఐని గెలిపిస్తారని అన్నారు. సిపిఐని గెలిపించడానికి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ఎఐవైఎఫ్ కార్యదర్శి వెంకటేష్, ప్రజా నాట్య మండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు సదానంద్, కె.వెంకటేష్, ఎం.సహదేవరెడ్డి, ఏ.కృష్ణ, నాగేష్‌చారి, శ్రీనివాస్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ బహుమతులు అందజేత

ప్రజాపక్షం/దుండిగల్ :మహాశివరాత్రి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజవర్గం సూరారంకు చెందిన న్యూ శివాలయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. న్యూ శివాలయ నగర్ అధ్యక్షులు ఎదుగని శంకర్ నారాయణ, జనరల్ సెక్రెటరీ బి.లింగం ముదిరాజ్ కాలనీవాసులతో కలిసి విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.10,000/–, రన్నర్ కు 5000/–రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు , యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## జాం రవిని అభినందించిన మల్లారెడ్డి

ప్రజాపక్షం/శామీర్‌పేట : మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్‌గా జాం రవి ఎన్నిక కావడంతో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నూతన చైర్మన్ జాం రవి, వైస్ చైర్మన్ శశిరేఖ, కౌన్సిలర్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ జాం రవి మున్సిపల్ కార్యాలయం నుంచి నేరుగా పోతారం చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి తరలివెళ్లారు. చైర్మన్, కౌన్సిలర్‌లను ఎంఎల్‌ఎ చామకూర మల్లారెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అహర్నిశలు కష్టపడి గెలిపించిన ఇంచార్జ్‌లకు, బిఆర్ఎస్ నాయకులను అభినందించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేసి చూపించాలని సూచించారు. ఈ విజయం బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు అంకితం ఇస్తున్నానని మల్లారెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి, ఇంచార్జ్ భద్రారెడ్డి, గజ్జల నాగేష్, శ్రీకాంత్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ప్రజాపక్షం/కూకట్‌పల్లి: క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు సమిష్టిగా బాలానగర్ డివిజన్‌లో నిర్వహిస్తున్న ఎంకెఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు మొదటి బాల్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని డివిజన్ల నుండి 10 టీంలతో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించడం వలన కార్యకర్తలలో స్నేహపూరిత వాతావరణ నెలకొంటుందని అన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకుడు బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ టోర్నమెంట్ కోసం 10 టీమ్‌లు వచ్చాయని, లీగ్ మ్యాచ్‌లు జరుగుతున్నాయని, నేడు సెమీ ఫైనల్, ఫైనల్ జరుగుతాయని తెలిపారు. 10టీమ్‌లకు బోయినపల్లి బ్లాస్టర్స్, బాలానగర్ వారియర్స్, ఫతేనగర్ ఫైటర్స్, మూసాపేట టైటాన్స్, అల్లాపూర్ అవెంజర్స్, బాలాజీనగర్ చాలెంజర్స్, కెపిహెచ్‌బి సూపర్ 11, బేగంపేట స్ట్రైకర్, కూకట్‌పల్లి కింగ్స్, కో ఆర్డినేటర్, సతీష్ అరోరా నేతృత్వంలో బిఆర్ఎస్ యూత్ విక్టరీ 11 అని పేర్లతో పోటీకి సిద్ధపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు, ముద్దం నరసింహ యాదవ్, మాధవరం రంగారావు, జూపల్లి సత్యనారాయణ, మహేశ్వరి శ్రీహరి, సబిహాగౌసిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే**

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ నందు శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి ఉత్సవాలు సందర్భంగా సేవాలాల్ నగర్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ సేవలను కొనియాడుతూ ఆయన మార్గంలో అందరం కూడా పయనించి వారి యొక్క ఆశయాలను పాటించాలని, అందరూ సన్మార్గంలో నడవాలని తెలిపారు.

## కొలువుదీరిన నూతన పాలకవర్గం

* చైర్‌పర్సన్‌గా పట్లోళ నీరాజబాల్‌లెడ్డి ఏకగ్రీవం
* వైస్ చైర్మన్‌గా అబ్దుల్ రజాక్
* చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను బహిష్కరించిన బిఆర్ఎస్




ప్రజాపక్షం/తాండూరు: తాండూరు మున్సిపల్‌లో నూతన పాలకవర్గం కొలువుదీరింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పట్లోళ నీరాజబాల్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా అబ్దుల్ రజాక్‌లను పాలవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దీంతో చైర్‌పర్సన్ ,వైస్ చైర్మన్ పీఠాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. తాండూరు మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారి డిఆర్ఒ మంగిలాల్, మున్సిపల్ కమీషనర్ మధుసుధన్‌రెడ్డిల సమక్షంలో సోమవారం జరిగిన చైర్‌పర్సన్, వైస్ చైపర్సన్ ఎన్నికకు స్థానిక ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి ఎక్స్ అఫిసియా సభ్యుడిగా హజరైనారు. ముందుగా నూతన పాలవర్గంలోని కౌన్సిలర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను బైకాట్ చేసి వెళ్ళి పోయ్యారు. కాగా బిజెపి కౌన్సిలర్‌లు మాత్రం బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తామని కౌన్సిల్ హాల్ నుండి వెళ్ళి పోయ్యారు. మిగిత సభ్యులు కౌన్సిలర్‌గా ప్రమాణం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు పూర్తి స్థాయి మేజార్టీ ఉండడంతో అధికారులలు చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికలను ఏకగ్రీవం చేశారు. తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పట్లోళ నీరాజబాల్‌రెడ్డిని, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 12వ వార్డు నుండి పట్లోళ నీరాజబాల్ లెడ్డి, 29వ వార్డు నుండి అబ్దుల్ రజాక్‌లు కౌన్సిలర్‌లుగా ఎన్నికైన విషయం తెలిసిందే. చైర్‌పర్సన్‌గా నీరాజబాల్‌రెడ్డిని కౌన్సిలర్ అబ్దుల్ రజాక్ ప్రతిపాదించగా 22వ వార్డు కౌన్సిలర్ మనపురం రామకృష్ణ బలపర్చారు. వైస్ చైర్మన్‌గా అబ్దుల్ రజాక్‌ను వేణుగోపాల్ ప్రతిపాధించగా 19వ వార్డు కౌన్సిలర్ జుంటుపల్లి వెంకట్ బలపర్చారు.

**పట్టణ అభివృద్ధికి కృషి చేయండి : ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి**

తాండూరు మున్సిపల్ నూతన పాలకవర్గంను కాంగ్రెస్‌పార్టీ అధిరోహించడం పట్ల ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి హర్షం వ్యక్తపర్చారు. పట్టణాభివృద్ధికి చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లు కౌన్సిలర్ల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టణాభివృద్ధికి ఎంఎల్‌ఎగా తనవంతు సహకారం ఉంటుందన్నరు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

ప్రజాపక్షం/దుండిగల్ : దుండిగల్ సర్కిల్ పరిధిలోనీ తాండ 1,2 లలో దుండిగల్ గాగిల్లాపూర్ తాండలలో ఘనంగా భోగ్ బందర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారులు శ్రీ శంకర్ భావాలాల్ మహారాజ్ వెంకటేష్, మహారాజ్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఆధ్వర్యం లో ఘనంగా పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ, దుందిగల్ సీఐ సతీష్, ఎస్సై రంజిత్ రెడ్డి, రామ్ మోహన్ రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రవీందర్ నాయక్, ప్రవీణ్‌నాయ క్, హనుమంతు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో పొలిటికల్ హీట్... మాజీ ఎమ్మెల్యే ఇంటికి పోలీసులు



ప్రజాపక్షం/తాండూరు: తాండూరులో పోలిటికల్ హీట్ నెలకొంది. నేతల పరస్పర ఫిర్యాదులతో ఒక్కసారిగా తాండూరు రాజకీయాలు వెడెక్కాయి. తాండూరు మాజీ ఎంఎల్‌ఎ పైలెట్ రోహిత్‌రెడ్డిపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఎంఎల్‌ఎను అరెస్టు చేసెందుకు గాను తాండూరు, వికారాబాద్‌కు చెందిన పోలీసులు ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని మణికొండలో ఉన్న మాజీ ఎంఎల్‌ఎ పైలెట్ రోహిత్‌రెడ్డి నివాసానికి వెళ్ళారు. రాత్రి వేళ పైలెట్ అక్కడ లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులతో మాట్లాడిటి వెనుదిరిగి వచ్చారు. ఈ నెల 13న తాండూరు పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల కౌటింగ్ సమయంలో ఎంఎల్‌ఎ మనోహర్‌రెడ్డిని కౌటింగ్ హల్‌లోకి ఏలా పంపించారంటూ పోలీసుల తీరును నిరసిస్తూ మాజీ ఎంఎల్‌ఎ పైలెట్ రోహిత్‌రెడ్డి తన అనుచరులతో కలసిన కౌంటింగ్ కేంద్రం వద్ద నిరసనకు దిగడంతో పాటు తీవ్ర అలజడి సృష్టించిన విషయం తెలిసిందే. అంతేకాక కౌటింగ్ కేంద్రంలోకి చోచ్చుక పోయేందుకు ప్రయత్నిస్తున సమయంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులు వారిని అడ్డుకునెందుకు వెళ్ళగా పోలీసులపై మాజీ ఎంఎల్‌ఎ దురుసుగా ప్రర్తించాడంటూ మాజీ ఎంఎల్‌ఎ పైలెట్ రోహిత్‌రెడ్డితో పాటు ఆయన అనుచరులపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో మాజీ ఎంఎల్‌ఎను అరెస్టు చేసెందుకు మణికొండాలోని ఆయన నివాసానికి పోలీసులు చేరుకోవడం తాండూరు చర్చనీయాంశంగా మారింది. ఇందుకు విరుగుడుగా బిఆర్ఎస్ నేతలు సైతం ఎంఎల్‌ఎ మనోహర్‌రెడ్డితో పాటు మరి కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులపైకేసులు చేయాలని తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో తాండూరులో ఒక్కసారిగా రాజకీయ పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం నెలకొంది.

## వేడుకగా పార్వతీ పరమేశ్వర కల్యాణం

ప్రజాపక్షం/వికారాబాద్ రూరల్: వికారాబాద్ మండల పరిధిలోని పులసుమామిడి గ్రామ పరిధిలోని పరమేశ్వర గుట్టపై ఉన్నా శివపార్వతుల కళ్యాణం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ముందుగా శివపార్వతులను రథంపై గ్రామం నుండి డబ్బు వాయిద్యలతో ఊరేగించి, సర్పంచ్ పట్టు వస్త్రాలు సమర్పించారు. శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. కళ్యాణానికి వచ్చిన భక్తులు అన్నదానం ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం లోని మరో పాటను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమా కోసం చంద్రబోస్ రాసిన ఔరా అనే పాటను ఈనెల 22వతేదీన విడుదల చేయనున్నారు. దేఖ్లేంగే సాలా అంటూ సాగే ఈపాట ఫ్యాన్సను అలరిస్తోంది.

రీల్

# 'హే భగవాన్' కాస్తా 'హే బలవంత్'



హీరోయిన్ శివానీ నగరం


నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే బలవంత్' ( హే భగవాన్ చిత్రం టైటిల్ మార్పు) అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ చిత్రంలో సుహాస్, శివానీ నగరం హీరో హీరోయిన్స్లుగా గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హీరో శివానీ నగరం సోమవారం పాత్రికేయులతో చిట్ చాట్ నిర్వహించారు.హేభగవాన్ సినిమా ఉన్న పేరు 'హే బలవంత్' గా మారింది. నాది సుహాస్‌తో రెండో సినిమా.. నా కెరీర్‌లో మూడోసినిమా.. సుహాస్‌తో ఇంతకు ముందు చేసిన సినిమాలో చాలా ఇంటెన్స్ క్యారెక్టర్. ఇంటెన్స్ స్టోరీ.. ఈ సినిమాలో చాలా లైటర్ వెయిన్.. ఎంటర్‌టైన్‌మెంట్ పాత్ర. చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన పాత్ర నాది. సినిమా మొత్తం ఆడియన్స్ ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అవుతారు. చివర్లో ఫాదర్ అండ్ సన్ ఎమోషన్ కూడా అందర్ని అలరిస్తుంది. సినిమాను అందరూ ఎంజాయ్ చేస్తారు. నాపాత్రలో ఇన్నోసెన్స్‌తో పాటు కామెడీ కూడా ఉంటుంది. సినిమా చాలా బాగుంటుంది. తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది.ఇక నరేష్, వెన్నెల కిషోర్ క్యారెక్టర్స్ హిలేరియస్‌గా ఉంటాయి. వినగానే కథతో పాటు నా పాత్ర కూడా బాగా నచ్చింది. కూచిపూడి, సంగీతం నేర్చుకున్నాను సింగర్ టర్నింగ్ యాక్టర్‌ని. లిటిల్ హార్ట్స్‌లో చిన్న హమ్మింగ్ ఉంటుంది. ఆరంభం సినిమాలో ఓ పాట పాడాను. సింగింగ్ కూడా ఓపెన్‌గా ఉన్నాను. అవకాశాలు వస్తే పాడతాను. లిటిల్ హార్ట్స్ సక్సెస్‌ను అడ్వాంటేజీగా తీసుకుని తదుపరి సినిమా కమిట్ అవుతాను. కానీ కథ నచ్చితేనే కాంబినేషన్‌తో సంబంధం లేకుండా సినిమా ఒప్పుకుంటాను. విన్నప్పుడు నేను కథతో కనెక్ట్ అవుతున్నానా? నా పాత్రకు ఉన్న ప్రాధాన్యం ఏమిటి అనేది చూసుకుంటాను.అది నాకు ముఖ్యం లిటిల్ హాహార్ట్స్ లో నేను చివరిలో సెలెక్ట్ అయ్యాను. నాకు లక్కీగా మంచి సినిమాలు పడ్డాయి. మంచి టీమ్ దొరికింది. ఆడియన్స్ ఇచ్చిన వాల్యూను నిలుపుకోవటమే ముఖ్యం. వెరీ హ్యాపీ. ప్రస్తుతం నటులతో పాటు రైటర్స్, దర్శకులు ఎక్కువయ్యారు. తెలుగు అమ్మాయిలకు ఎక్కువ అవకాశాలు వస్తున్నాయి. చిన్న పెద్దా సిపిమా అనే తేడా ఉండదు. చిన్న సినిమాలు కూడా ఆడియన్స్ పెద్ద సినిమాలు చేస్తున్నారు. చాలా మంది వెంట వెంటనే సినిమాలు చేయాకపోతే కనిపించకుండ పోతావు అన్నారు. కానీ నాకు మాత్రం సెలక్టివ్‌గా సినిమాలు చేస్తూ ఈ అమ్మాయి ఎప్పుడూ మంచి సినిమాలే చేస్తుంది అనే మాట అందరినోట వినాలని ఉంది. చాలా మంది హీరోయిన్‌లు చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తారు. వారి బాటలోనే నేను కూడా పయనిస్తాను. అన్ని రకాల సినిమాలు చేయాలని రొమాంటిక్ కామెడీ సినిమాలంటే చాలా ఇష్టం. మూడ్ అప్‌సెట్‌లో ఉన్న ఇలాంటి ఎంటర్‌టైన్ సినిమాలు చూస్తే మూడ్ సెట్ అవుతుంది. అన్నీ తరహా సినిమాలు చేస్తాను.



## 'తు యా మైన్'కు మణిరత్నం ప్రశంస

దర్శకుడు బిజోయ్ నంబియార్ తెరకెక్కించిన సర్వైవల్ థ్రిల్లర్ చిత్రం 'తు యా మైన్' శనయ కపూర్, ఆదర్శ్ గౌరవ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం, ఇటీవల విడుదలై తనదైన ఉత్కంఠభరితమైన కథనంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.తాజాగా దక్షిణాదిలో నిర్వహించిన ఓ ప్రత్యేక స్క్రీనింగ్ లో దర్శకుడు మణిరత్నం ఈ చిత్రాన్ని వీక్షించి, చిత్రబృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా సినిమా గురించి ఆయన మాట్లాడుతూ.. 'బిజోయ్ నంబియార్ ఈ చిత్రంలో ఒక కైనెటిక్ ఎనర్జీని తీసుకువచ్చారు. కలర్ ఎల్లో ప్రొడక్షన్స్ పతాకంపై ఆనంద్ ఎల్. రాయ్, హిమాన్షు శర్మ భానుశాలి స్టూడియోస్ లిమిటెడ్‌పక్షాన వినోద్ భానుశాలి, కమలేష్ భానుశాలి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. యువతను లక్ష్యంగా చేసుకుని, మునుపెన్నడూ చూడని ఎమోషన్స్ సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అంశాలతో రూపొందిన 'తు యా మైన్' ప్రస్తుతం మీ దగ్గర్లోని సినిమా థియేటర్లలోవిజయవంతంగాప్రదర్శితమవుతోంది.

# 'మజాకో మల్లికా' అంటున్న సునీల్



క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ ముహమ్మద్ నిర్మించిన యాక్షన్ థ్రిల్లర్ కాటాలన్ నుంచి ఫస్ట్ సింగిల్ విడుదలైంది. పుష్ప, జైలర్ వంటి చిత్రాల ద్వారా ఇప్పటికే మలయాళీ ప్రేక్షకులకు సుపరిచితుడైన తెలుగు స్టార్ సునీల్ ఈ ట్రాక్‌లో అదరగొట్టారు. ఐటెం నంబర్‌గా వచ్చిన ఈ పాటలో సునీల్ హైఎనర్జీ డ్యాన్స్ మూమెంట్స్ హైలైట్ గా నిలిచాయి. బి. అజనీష్ లోక్‌నాథ్ స్వరపరిచిన మజాకో మల్లికా అనే ట్రాక్‌ను వినాయక్ శశికుమార్ రాశారు. ఆనంద్ శ్రీరాజ్, భద్ర పాడారు. ఇది మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషలలో విడుదలైంది.కాటాలన్ మే 14న భారీ పాన్‌ఇండియా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి కొత్త దర్శకుడు పాల్ జార్జ్ దర్శకత్వం వహించారు. ఆంటోనీ వర్గీస్ ప్రధాన పాత్రను పోషిస్తున్నారు, దుషార విజయన్, కబీర్ దుహాన్ సింగ్, పుష్ప ఫేమ్ రాజ్ తరందాసు, బాలీవుడ్ నటుడు పార్థ్ తివారీ, మలయాళ నటులు జగదీష్, సిద్ధిక్, వ్లాగర్‌గాయకుడు హనన్ షా, రాపర్ బేబీ జీన్, హిప్జర్ వంటి భారీ తారాగణం ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంగీత దర్శకుడు బి. అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.కాటాలన్ ను పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌గా భారీ స్థాయిలో నిర్మించారు. స్క్రిప్ట్‌ను జాబీ వర్గీస్, పాల్ జార్జ్ , జెరో జాకబ్ రాశారు, సంభాషణలు ఉన్ని ఆర్. ఈ చిత్రం మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషలలో విడుదల కానుంది.

# ఐటం సాంగ్‌తో కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ ఎంట్రీ



మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై సుమన్, సాయికుమార్, నటరాజ్, వరుణ్ సందేశ్, వితికా షేరు ప్రధాన పాత్రలలో నటిస్తున్న చిత్రంతో ప్రముఖ డ్యాన్సర్ , కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ ఓ ఐటెం సాంగ్ తో ఎంట్రీ ఇస్తున్నారు. జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వంలో మేరుం భాస్కర్ నిర్మిస్తోన్న పొలిటికల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'ధర్మస్థల నియోజకవర్గం'. ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రానికి సంబంధించి మ్యూజికల్ ప్రమోషన్స్‌ను మేకర్స్ ప్రారంభించారు. 'న్యాయం చేయరా దేవుడా..' అంటూ వర్మ డ్యాన్స్‌మె ంబర్తోప్రే క్షకులను పలకరించనున్నారు. ఈ వారంలోనే ఈ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు జై జ్ఞాన ప్రభ తోట మాట్లాడుతూ.. ఒక డిఫరెంట్ పొలిటికల్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా 'ధర్మస్థల నియోజకవర్గం' చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ఈ చిత్రంలో సీనియర్ నటులైన సాయికుమార్, సుమన్‌లతో పాటు యంగ్ హీరోస్ కూడా నటిస్తున్నారు. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటి వరకు లేని విధంగా.. డ్యాన్సర్ ,కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ ఈ చిత్రంలో ఓ ఐటెం సాంగ్ తో ఎంట్రీ ఇస్తున్నారు. ఆమె ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ కానున్నారు. 'న్యాయం చేయరా దేవుడా..' లిరికల్ సాంగ్‌తో మ్యూజిక్ ప్రమోషన్స్‌ని మొదలు పెట్టబోతున్నాం. ఈ సాంగ్‌లో శ్రష్టి వర్మ స్టెప్స్ అందరినీ కనువిందు చేయనున్నాయి. ఈ వారంలోనే సాంగ్‌ని రిలీజ్ చేయనున్నాం. ప్రేక్షకులకు థ్రిల్ ఇచ్చేలా ఉత్కంఠ భరితమైన సన్నివేశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కించడం జరిగింది. ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ అందించిన లిరిక్స్, స్టార్ సింగర్ సునీత ఆలపించిన పాటలు ఈ చిత్రానికి మరో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనున్నాయి. అన్ని హంగులతో ఈ చిత్రాన్ని త్వరలోనే రిలీజ్ చేయనున్నాం.


# 'హౌస్ ఫుల్' బోర్డ్సవెరీ హ్యాపీ



హీరో సంతోష్ శోభన్

సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా రీసెంట్ గా థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చి సూపర్ హిట్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణతో ఈ సినిమా ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా డే 1 వరల్డ్ వైడ్1.89 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లు దక్కించుకుంది. ఈ సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోహీరోయిన్ మానస వారణాసి మాట్లాడుతూ ప్రీమియర్స్ నుంచే మా మూవీకి మీరు ఇస్తున్న రెస్పాన్స్ మాకు ఎంతో హ్యాపీనెస్ ఇచ్చింది.సంతోష్ లాగే నేనూ ఓ మంచి ఛాన్స్ కోసం వెయిట్ చేస్తూ వచ్చా. మేము కోరుకున్న సినిమా, మేము చేయాలనుకున్న కథ ఈ సినిమాతో మాకు దక్కిందని అన్నారు. హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ థియేటర్స్ ముందు హౌస్ ఫుల్ బోర్డ్స్ కనిపించాలి అనేది మా కల. ఇన్ని హౌస్ ఫుల్ బోర్డ్స్ చూస్తుంటే చాలా హ్యాపీగా ఉంది. మానస ఇంకా మరెన్నో మంచి మూవీస్ చేస్తుంది. ఆమె మా సినిమాకు ప్రాణంలా నిలిచింది. ఒక మంచి దర్శకుడు అశ్విన్ ను తెలుగు ఇండస్ట్రీకి పరిచయం చేశామనే అప్రిషియేషన్స్ వస్తున్నాయి. కపుల్ ఫ్రెండ్లీ విజయం ఒక బాధ్యతను ఇచ్చింది. ఈ బాధ్యతను గుర్తుపెట్టుకుంటూ మీకు నచ్చే మంచి మూవీస్ చేయాలనుకుంటున్నారు.

# 'సూడు సూడు సిత్తరాలు'



హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్ తో కలిసి తనకెఎ ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న సినిమా 'తిమ్మరాజుపల్లి టీవీ'. తేజ వేల్పుచర్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంతో సాయి తేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్స్‌గా పరిచయమవుతున్నారు. 'తిమ్మరాజుపల్లి టీవీ' చిత్రంతో వి.మునిరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్ లో సాగే పీరియాడిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా ఇది . 'తిమ్మరాజుపల్లి టీవీ' సినిమా నుంచి సెకండ సింగిల్ 'టీవీ వీడియో సాంగ్' రిలీజ్ చేశా రు. 'టీవీ వీడియో సాంగ్' ఎలా ఉందో చూస్తే 'సూడు సూడు సిత్తరాలు, నట్టింట్లోకొచ్చె సినిమా హా లు, సూడు సూడు సీరియళ్లు, మరి చాలవంట రెండు కళ్లూ, ఎవడంటా మొట్టమొదట టీవీ తెచ్చిం ది, ఊరంతా మోత మోగాలా, తెరమీద చిందులకు మతిపోయిందంటూ, పడనోళ్ల గుండె పగిలి గుక్కె పట్టి ఏడ్చేయాల....' అంటూ ఆకట్టుకునేలా సాగుతుంది పాట. సాయి తేజ్, వేద జలంధ ర్, ప్రదీప్ కొట్టె, స్వాతి కరిమిరెడ్డి, అమ్మ రమేష్, సత్యనారాయణ, లతీష్, తదితరులు నటించారు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ సుధీర్ మాచర్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్ రితికేష్ గోరక్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కేవిఎల్ మదన్,డీవోపీ అక్షయ్ రామ్ పొదిశెట్టి, కో ప్రొడ్యూసర్ తేజ వేల్పుచర్ల , ప్రొడ్యూసర్ కిరణ్ అబ్బవరం, రచన, ఎడిటింగ్, దర్శకత్వం వి. మునిరాజు.

# కేరళదే సారథ్యం

(మూడో పేజీ తరువాయి)

దేశాన్ని సందర్శించారని చెప్పారు. స్థానికంగా మ హిళల పాత్ర విలువైనదన్నారు. అక్కడ వారి సామాజిక పాత్ర, హక్కులు ఉన్నాయని తెలుసుకుని తాను ఆశ్చర్యపోయానని తెలియజేశారు. తన విస్తృతమైన ర్యాలీల సమయంలో మాతృస్వామ్య వారసత్వం సహ ఇలాంటి హక్కులు మరొక దేశంలో మాత్రమే కనిపించాయని, ఆ ప్రదేశం 'భారతదేశంలోని కేరళ' అని అమర్త్యసేన్ చెప్పారు. ఆధునిక కాలంలో కేరళలో ఆశ్చర్యకరమైన ఆర్థిక, సామాజిక పురోగతిలో మహిళల పాత్ర గురించి రాయబడిన వాటికి కూడా చారిత్రక నేపథ్యం ఉన్నదని సేన్ వివరించారు. 'కేరళ సాధించిన మరొక చారిత్రక విజయం ఏమిటంటే, ప్రపంచానికి దాని బహిరంగత' అని అన్నారు. ఆయన ప్రకారం.. ఈ రోజుల్లో భారతీయ మేధోపరమైన ఔన్నత్యం సనాతన వారసత్వం గురించి చాలా ప్రచారం జరుగుతోందన్నారు. ప్రాచీన భారతదేశంలో మేధోపరమైన విజయాలు నిజంగా ఉండేవి అన్నారు. కానీ ఇవి సాధారణంగా బయటినుండి వచ్చే ఆలోచనలను తోసిపుచ్చని విశాల దృక్పథంతో కూడిన సృష్టి అని అమర్త్యసేన్ తెలిపారు. 'ఇవ్వడం', 'తీసుకోవడం' అనే ఆలోచన పురాతన భారతీయ గణిత చరిత్ర ద్వారా బాగా వివరించబడిందని సేన్ చెప్పారు. భారతీయ గణితం దాదాపు 2,000 సంవత్సరాల క్రితం ముఖ్యంగా గ్రీకు, బాబిలోనియన్ గణిత శాస్త్ర ప్రభావంతో ప్రారంభమైందని ఆయన చెప్పారు. అనంతరం భారతీయ గణితం ప్రపంచ గణితంపై చాలా ప్రభావం చూపించిందన్నారు. ఈ అసాధారణ లావాదేవీల్లో బాగా పరివర్తన చెందిన వ్యక్తి 5వ శతాబ్దానికి చెందిన ఆర్యభట్ట అని, ఆయన ఎక్కువగా పాటలీపుత్రలో నివసిస్తున్నాడని, దానిని ఇప్పుడు పాట్నాగా పిలుస్తున్నారన్నారు. ఆర్యభట్ట కేరళ నుంచి వచ్చాడని చెప్పడానికి గణనీయమైన ఆధారాలు ఉన్నాయని, అక్కడ చాలా మంది గణితశాస్త్రవేత్తలు, ఖగోళ శాస్త్రవేత్తలు విదేశాలలో పనిచేస్తున్నారని అమర్త్యసేన్ చెప్పారు. భారతదేశానికి ప్రవేశద్వారంగా కేరళ పాత్ర ఎంతో విలువైనదని, రాష్ట్రం విశాల దృక్పథంతో ప్రయోగాత్మకంగా ఉండటానికి వీలుకల్పించడంలో కూడా కేరళ రాష్ట్రం ఎంతో ముఖ్యమైనదన్నారు.

1956లో కేరళ రాష్ట్రంగా ఏర్పడినప్పుడు, 1957లో ఎన్నికల సమయంలో తాను ఎక్కువగా కోల్‌కతాలోనే ఉన్నానని అమర్త్యసేన్ చెప్పారు. కేరళలో వామపక్ష రాజకీయాలు విద్య, వైద్య సంరక్షణ, సామాజిక సహకారం ద్వారా మానవాభివృద్ధికి, మానవాళిని సుసంపన్నం చేయడానికి ప్రజలను వినూత్నమైన ప్రయోగాత్మక విధానాలవైపు నిజంగా ఎలా నడిపించగలవో అనే దానిపై కాఫీ హౌస్‌లో జరిగిన సుదీర్ఘమైన వాదనలను అమర్త్యసేన్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. భారతదేశంలోని అత్యంత పేద రాష్ట్రాలలోనే కేరళ ఒకటి అని, మానవ అభివృద్ధికి పెద్దగా నిధులు లేకపోవడంతో కాఫీ హౌస్‌లో చర్చించే వారిలో కొంతమందికి కేరళ పట్ల సందేహం ఉండేదని ఆయన చెప్పారు. కానీ ఇప్పుడు కేరళ రాష్ట్రం ఆదాయంలో పేదరికాన్ని పూర్తిగా తొలగించడంలో ఆయుర్దాయం, ప్రాథమిక విద్య, వైద్యంపై శ్రద్ధ, తక్కువ మరణాల రేటు గురించి దేశంలోనే అత్యంత సంపన్న రాష్ట్రాలలో ఒకటిగా ఉన్నత స్థానానికి ఎగబాకిందన్నారు. అ ంతేకాదు ఆయుర్దాయం, ప్రాథమిక విద్య, వైద్యంపై శ్రద్ధ, తక్కువ మరణాల రేటు గురించి కూడా మాటల్లో చెప్పలేని రీతిలో కేరళ రాష్ట్రం ప్రశంసలు అందుకుంటోదన్నారు. తాను కేరళ గురించి ఆశినంత వరకు బాగానే ఉందని అమర్త్యసేన్ సంతోషం వ్యక్తంచేశారు. కేరళ లౌకికవాదాన్ని కాపాడి మరింత ముందుకు తీసుకెళ్లగలిగితే తాను ఇంకా సంతోషంగా ఉండేవాడినని అమర్త్యసేన్ చెప్పారు.

# దేశానికి నష్టదాయకం

(మూడో పేజీ తరువాయి)

దేశానికి నష్టదాయకమని విమర్శించారు. అమెరికాతో మోదీ ప్రభుత్వం చేసుకున్న స్వేచ్ఛా ఒప్పందం దేశ సమగ్రతకే ప్రమాదకరమని, దీని ప్రభా వం వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాలపైనా, జిడిపిపైన పడే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం ఏ దేశం నుంచి చమురును దిగుమతి చేసుకోవాలనే అంశాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించడంఏమిటని ప్రశ్నించారు. దేశ పాలనను మార్కెట్ వ్యవస్థ నడిపిస్తుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.నరేగా చట్టాన్ని విబిజిఆర్‌ఎ ఎంసిగా పేరు మార్చడంతో పాటు ఆ లక్ష్యాలను కూడా మార్చారని విమర్శించారు. వంద రోజుల పనిని 125 రోజులకు పెంచుతామని మోదీ ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం ఒక పెద్ద చీటింగ్ అనిచెప్పారు. వామపక్షాల పోరాటాలు, 60 మంది వామపక్ష ఎంపిల ఒత్తిడితో నాటి యుపిఎ 1 ప్రభుత్వం నరేగా చట్టాన్ని ప్రవేశపెట్టిందని బేబీ గుర్తు చేశారు. విద్యుత్ సవరణ చట్టంతో వ్యవసాయ రంగానికి, పేద వినియోగదారులకు, ఆస్పత్రులకు, విద్యాలయాలకు సబ్సిడీ విద్యుత్ సౌకర్యం ఉండబోదని తెలిపారు. లేబర్ కోడ్లను అమలు చేయబోమని కేరళలోని వామపక్ష ప్రభుత్వం ప్రకటించిందని, కానీ కర్నాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం లేబర్ కోడ్ ల అమలు దిశగా చర్యలు చేపట్టిందని, తెలంగాణలోని ప్రభుత్వం కూడా లేబర్ కోడ్ల నోటిఫికేషన్లు జారీ చేసిందని, తక్షణమే లేబర్ కోడ్‌లను అమలు చేయకుండా కర్నాటక, తెలంగాణ ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో ఎల్‌డిఎఫ్ కూటమికి సీట్లు తగ్గినప్పటికీ ఓటింగ్ శాతం పెరిగిందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ ఎల్‌డిఎఫ్ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ కూడా ఒక సదస్సులో కేరళ కమ్యూనిస్టుల పాలనను కొనియాడారన్నారు. జాతీయ గీతం జనగనమనతో పాటు వందేమాతరానికి సమప్రాధాన్యత ఇచ్చేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని, వందేమాతరం, కాళీమాతను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నదని విమర్శించారు.

## సిపిఐకి మంచి ఫలితాలు : జాన్ వెస్లీ

జాన్ వెస్లీ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగూడెంతో పాటు ఇతర మున్సిపాలిటీల్లో సిపిఐకి మంచి ఫలితాలు వచ్చాయన్నారు. సిపిఐ(ఎం)కు గతంలో 12 వార్డులు ఉంటే, ప్రస్తుతం 13 వార్డులను సాధించుకున్నామని, తమ బలాన్ని తాము నిల బెట్టుకున్నామని, రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాల ద్వారా మరింత బలపడుతామన్నారు. బిజెపికి ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని చెప్పారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే పార్లమెంట్‌లో తమకు సీట్లు ఉండాల్సిన అవసరం లేదని, ప్రజా ఉద్యమాల ద్వారా గద్దె దించుతామని హెచ్చరించారు.

# నవశకం

(మూడో పేజీ తరువాయి)

సాంబశివరావు హాజరయ్యారు.

**చెరో రెండున్నరేళ్లు పాటు :** అభ్యర్థుల నామినేషన్ల నాటి నుండి ఎన్నికల ఫలితాలు వెలువడి, పదవులు చేపట్టేంత వరకు తీవ్ర ఉత్కంఠ వాతావరణం కార్పొరేషన్ వ్యాప్తంగా నెలకొంది. ప్రధానంగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీలకు సీట్లు సమానంగా రాగా మేయర్ పీఠం ఎవరిని వరిస్తుందో అనే టెన్షన్ నెలకొంది. కాగా సిపిఐ, కాంగ్రెస్‌ల అగ్ర నాయకత్వం చర్చోపచర్చల అనంతరం ఐదేళ్ల పాలనను చెరో రెండున్నరేళ్ల పాటు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఒప్పందంలో భాగంగా తొలి రెండున్నరేళ్లు సిపిఐకు చెందిన మూడ్ గణేష్ మేయర్‌గా, కాంగ్రెస్‌కు చెందిన సిరిపురపు లలిత కుమారి డిప్యూటీ మేయర్‌గా పదవులు చేపట్టారు. మరో రెండున్నరేళ్లు మేయర్‌గా కాంగ్రెస్, డిప్యూటీ మేయర్ పదవిని సిపిఐ చేపట్టనుంది. దీంతో కొత్తగూడెం తొలి కార్పొరేషన్ పాలక మండలి కొలువుతీరింది. ఇందిలా ఉండగా బిఆర్‌ఎస్ నుండి గెలిచిన ఎనిమిది మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు.

**సమష్టిగా :** ఇరు పార్టీల అగ్రనాకత్వం ఒ ప్పందం ప్రకారం సమష్టిగా కలిసి ముందుకు సాగేందుకు నిర్ణయించుకున్నారు. ఇందు కోసం ప్రమాణస్వీకారానికి ముందుగా ఓ హోటల్లో ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పల్లా వెంకటరెడ్డి, భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషాలు కార్పొరేటర్లతో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. జరిగిన ఒప్పందాన్ని వారికి వివరించి అదినాయకత్వం మాటే శిరోధార్యమని చెప్పి మేయర్, డిప్యూటీ మేయర్ పేర్లను ప్రకటించారు. అనంతరం ర్యాలీగా కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో దారి పొడవునా సందడి వాతావరణం నెలకొంది. ర్యాలీలో అగ్రభాగాన కూనంనేని నిలవడంతో పెద్ద ఎత్తున అభివాదాలు, నినాదాలు మిన్నంటాయి.

**సందడి సందడి :** ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం ఆవరణ సందడిగా మారింది. ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో పాటు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల బంధువులు, స్నేహితులు, అభిమానులు, సన్నిహితులతో ఆ ప్రాంగణం జనసంద్రమైంది.

## కలిసి కట్టుగా ముందుకు సాగుతాం

కూనంనేని సాంబశివరావు







కార్పొరేషన్ అభివృద్ధే ధ్యేయంగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు కలిసికట్టుగా ముందుకు సాగుతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు తెలిపారు. కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎకగ్రీవ ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడారు. కొత్తగూడెం, పాల్వంచ, సుజాత నగర్‌లోని కొంత ప్రాంతం కలుపుకుని కార్పొరేషన్‌గా ఏర్పడిందని, ఆ కార్పొరేషన్‌కు ఈనెల 11న ఎన్నికలు జరగగా, 13న ఫలితాలు వెలువడ్డాయని చెప్పారు. చిన్నచిన్న బేధాభిప్రాయాల కారణంగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు విడివిడిగా స్నేహపూర్వక పోటీలో భాగంగా ఎన్నికల్లోకి వెళ్లినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో సిపిఐ 22 డివిజన్ల వ్యాప్తంగా విజయం సాధిచడంతో పాటు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించిన స్వతంత్ర కార్పొరేటర్‌తో కలిసి మొత్తం 23 సీట్లు సాధించామన్నారు. సిపిఐకి చెందిన మూడ్ గణేష్ మేయర్‌గా, కాంగ్రెస్‌కు చెందిన సిరిపురపు లలిత కుమారి డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. నూతనంగా ఏర్పడిన కార్పొరేషన్ ఎంతో అభివృద్ధి చెందనుందని హైదరాబాద్ తర్వాత అంతటి విశిష్టక ఇక్కడ ఉందని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి మరింతగా జరుగుతుందని, పెద్దపెద్ద కంపెనీలు ఇక్కడికి రావడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటాయని , త్వరలో విమానాశ్రయంతో పాటు, పెద్ద పెద్ద పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. రాగద్వేషాలకు, పార్టీలు, వ్యక్తులు, శక్తులకు అతీతంగా అభివృద్ధే ధ్యేయంగా పాటుపడతామని, సానుకూల దృక్పదంతో ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలపడంతో పాటు ప్రమాణ స్వీకారం చేసిన పాలక మండలికి, మేయర్, డిప్యూటీ మేయర్లకు అభినందనలు తెలిపారు. సుపరిపాలన దిశగా ముందుకు సాగాలని, కార్పొరేషన్ అభివృద్ధి కోసం పాటుపడుతూ చక్కటి పాలనను ప్రజలకు అందించాలని కూనంనేని సూచించారు.

## మేయర్ ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్‌కు ధన్యవాదాలు: పల్లా వెంకట్‌రెడ్డి



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాన్ రెడ్డిలకు సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం ఎంఎల్‌ఎ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కృషి వల్ల కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో అత్యధిక స్థానాల్లో గెలుపొంది, మేయర్ పీఠాన్ని సాధించామని అన్నారు. సిపిఐ అభ్యర్థుల గెలుపుకు సహకరించిన ప్రతిఒక్కరికి పల్లా వెంకట్‌రెడ్డి ధన్యవాదులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ నుండి గెలుపొందిన మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు ప్రత్యేకించి కొత్తగూడెం కార్పొరేషన్ కార్పొరేటర్లకు అభినందనలు తెలిపారు. మిత్ర పక్షంగా వున్న కాంగ్రెస్ కొత్తగూడెంలో విడివిడిగా పోటీ చేసినా మిత్రధర్మంతో మేయర్ ఎన్నికకు తోడ్పాటును అందించారని పల్లా వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

# కోమటిపల్లి నుంచి నగర మేయర్‌గా



**ప్రజాపక్షం/ఖమ్మం :** సుజాతనగర్ మండలంలోని అతిచిన్న పల్లెటూరు కోమటిపల్లి. కేవలం 420ఓట్లు మాత్రమే కలిగిన చిన్న పల్లెటూరు. గిరిజన జనాభా ఎక్కువగా ఉండే ఈ పల్లె నుంచి ఓ యువకుడు రెండు లక్షల జనాభా కలిగిన ఓ నగరాన్ని ఏలేందుకు సిద్ధమయ్యాడు. ఈ ఘట్టం సోమవారం నాడు ఆవిష్కృతమైంది. ఇటీవల కార్పొరేషన్‌గా ఏర్పడిన కొత్తగూడెంలో కోమటిపల్లి అంతర్భాగమైంది. 20వ డివిజన్‌గా కోమటిపల్లితో పాటు సమీపంలోని ప్రాంతాలను కలిపి ఏర్పాటు చేశారు. గిరిజన వ్యవసాయ కుటుంబంలో జన్మించిన 34 ఏళ్ల మూడ్ గణేష్ కుటుంబం ఆది నుంచి కమ్యూనిస్టు పార్టీలో ఉండేది. ఆటో డ్రైవర్‌గా గణేష్ పనిచేస్తున్నప్పుడు సుజాతనగర్ మండల ఎఐటియుసి నాయకునిగా పనిచేశారు. 2019లో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో ఎంపిటిసిగా ఎన్నికయ్యారు. ఇటీవల 20వ డివిజన్ నుంచి సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. కాంగ్రెస్, సిపిఐ ఒప్పందంలో భాగంగా గిరిజనులకు రిజర్వు చేయబడిన కొత్తగూడెం మేయర్ స్థానాన్ని గణేష్ చేజిక్కించుకున్నాడు. కాంగ్రెస్ కమ్యూనిస్టుల మద్దతుతో ఆయన మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక చిన్న పల్లెటూరు నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన గణేష్ కొత్తగూడెం మేయర్‌గా ఎన్నికై నూతన చరిత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు సహకారంతో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఈ విజయంలో పాలు పంచుకున్న కమ్యూనిస్టు పార్టీ శ్రేణులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన ఈ అవకాశాన్ని కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధికి వినియోగిస్తానని ఆయన తెలిపారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com